శ్రీరస్తు.

సర్వమధురము.

(అచ్చ తెలుఁగు కబ్బము.)

945

గ్రంథకర్త.

మహాకవి ములుగు, పాపయారాధ్యులు.

సంశోధకులు

తాఁడేపల్లి, వెంకటప్పయ్యశాస్త్రి గారు.

ప్రకాశకుఁడు

ములుగు, వీరభద్ర శాస్త్రి.

జగ్గయ్యపేట.

శైవప్రచారిణీ ముద్రాక్షరశాల

వరంగల్. (నైజాం)

రిజిష్టర్ కాపీరైట్. వెల. రు ౧-౦-౦

శా॥౧౮౪౬ · వైశాఖ శు ౨ లు.

ఉపోద్ఘాతము.

సర్వజ్ఞులగు పండితవర్యులారా !

ఈ సర్వమధుర మనునచ్చ తెలుఁగు పొత్తము రచించిన యుత్తమ కవిములగు "పాప యారాధ్యుండను" శ్రీగురు పట్టభద్ర వేము నారాధ్యవంశ మౌక్తికము. ఈ యనకే సంగమేశ్వరశాస్త్రి యనియుఁ బ్రథమ నామధేయము. ఈ పండితకవి అక్కమాంబా సంగమేశ్వరారాధ్యులకుఁ బౌత్రుఁడు, భ్రమరాంబా వీరనారాధ్యులకుం బుత్రుఁడు, సంస్కృతాంధ్ర భాషల యందు సమాన సాహితీ కలన గలవాఁడు. మఱియు నుభయవ్యాకరణ శాస్త్రవేత్త, రెండుబాసల కైతయందును గండఁ మీఱినవాఁడు. "కల్యాణచంపు" మున్నగు గీర్వాణభాషాప్రబంధములున్న, "సరసహృదయానురంజనము మొదలగు మిశ్రకావ్యములును' సర్వమధురము "మున్నగాఁ గొన్ని యచ్చ తెలుంగు పొత్తములును రచించెను. మొత్తముమీఁద శతసంఖ్యకు మీఱిన గ్రంథములీ మహాకవిచే రచియింపఁ బడినవి. అని తెలియ వచ్చు చున్నది. మఱియు "శ్రీదేవీ భాగవతము" అను మహాపురాణము నీయనఘుం డాంధ్రీకరించెను. సహృదయుల హృదయముల కెక్కువిశేషరునిచే రచింపఁ బడిన "కల్యాణచంపూ" ప్రబంధములోని కల్పనలు సంస్కృతకవిత్వ వైశారద్యమునకును, "సర్వమధురమున" రచనామాధురి యాంధ్రకవితా సాముఖ్యమునకును నిదర్శకములు గాకపోవు. ఇమ్మహాకవి యాశుకవితయందలి ధారణాధోరణు లసాధారణములనినం దుల కీయన యనల్ప కల్పనాశైలియే సాక్ష్యమిచ్చు చున్నయది. ఈ ద్విత్వాక్షరి రేఫద్వయమునకు "రమో"స నునేకశేషమును బట్టి పోతనామాత్యాదుల వలెనె యతి ప్రాసల యందు భేదమును బాటింపని వాఁడే" ఈతని మృదు మధుర ఫణితిని, ధారాశుద్ధినిఁ బోల్చి చూపుటకుఁ బ్రాచీనకవులలోఁ దక్క నవీనకవులలో నెవ్వారి శైలియేనియుఁ గనుపట్టును నుట సంశయాస్పదమే. కందుకూరి వీరేశలింగము పంతులు గారు స్వసంపాదిత కవిజీవితములలో నన్నికవితా విమర్శనముతోఁ బాటుగ నిమ్మహాకవి కవిత్వమును విమర్శించుచుఁ దమ కులభించిన యొక్క "మహల్యాసంక్రందనీయము" అను నేతత్ప్రణీత మగు గ్రంథమున నొకపద్యమును లేఖకప్రస్తశేషము నుదాహరించి యిక్కవి కవితకు వ్యాకరణమెఱుఁగని దోసము గల దని వ్రాసి నఁటు. దానికిఁ గవిభావరసజ్ఞులగు విద్వత్కల్లజులే సమాధానము నూహింతురుగాత "పరమపతివ్రతలైనమునిభామిని తో నెక సక్కెమేమి" యని శ్రీ పంతులు వారికిం జిక్కెనఁట మాకు లభించిన ప్రాఁతపుస్తకములో నాపద్యమే

చ. సరిసరి నీవ్వువంటి నెఱజాణలు పుట్టిరె వారలెల్ల నీ
కరణి వచించిరే చిఱుత, కార్యము లిచ్చటఁ జెల్లునే యహో
పరమపవిత్ర లైనమునిభామలతో నెకసక్కె మేమి ; నీ
గరిమము గానవచ్చె సది, గాదనరో వినరో బుధాగ్రణుల్,

బంగారుజరిపల్వ పొంగారుదువ్వల్వ
గట్టుగా బిగియించు దట్టిగాఁగ
వెల్లమోరపులుంగు తెల్లవార్చువెలుంగు
జక్కఁగాఁగొలువుండు చక్కఁగాఁగ

గీ. చేరుసంద్రంబు వెలిదమ్మిఁజేరుతపసి
తలపులోనఁగూర్ప దెసలెల్ల వలపుఁగూర్ప
వెలయునేవేల్పుదొసఁగుల వేరువిత్తు
దలఁతుడెందమ్ము నెత్తమ్మిఁ దమ్మికంటి.

ఉ. తల్లులుకంటగాని పజఁ దన్పుటకెవ్వరు పాలు వంటకం
బొల్లెలు సొమ్ము లిండ్లు ముదు లుగ్మలు బెల్లవితానయానటయే
తెల్లముగానఁ దల్లియని తెల్పఁగనౌననియంచునెంచి నేఁ
దల్లికిఁదల్లియైన మరు తల్లిఁ దలంచెద [illegible]

మ. నుదుటన్ వ్రాసినవ్రాఁతకన్నఁగలదే నాత్రెండ్లలో నుండెడం
బదిగానెంచిన నిందుకింకనొరుఁ డే మ్మెకల్గునే యెల్లరున్
మదిఁగొల్వంగ నతండుసూ దెసయెటుల్ మన్నింపమిం బెట్టరా
గద కొల్వండగువేల్పునల్వయని య క్కర్ణంబె నేనెంచితిన్.

సీ. నడనీటురానెంపు నకు వేతపొగడేల
నంచలందడియాడు టదియుమేలుక
మమువొంటివీదల్ర మన్నించుటనేల
తలవాకిటననిల్చి మెలఁగుటెఱుఁక
మొదటిచొక్కఁపు గొవ సొమ్ముటెంకిత నేల
వెలివెలుంగులమేని తళుకుటెఱుక
కరఁగినీరగుడెంద మిరవువేల్పననేల
నిచ్చపేరియసొక్కు నెఱపుటెఱుక

గీ. ఎందఱెందఱిఁగనిన నం దెందుమేలుఁ
జెందఁగలదేమి తెల్వఁగ నెఱయుకట్టి
యమ్మనెమ్మదినమ్మట సొమ్ముసుమ్మ
టంచుఁబల్కఁలపోడకా సించువాఁడ

మ. సతసంద్రంబులఁ బీల్చి మీఁదికి వెలార్చన్ నిక్కి చేముక్కుచే
పితి వజ్జల్లెగదా కొయుల్ గుఱియుటల్ పెక్కేండ్లుగా దేపాగన్
నతమే వాషయటంచుమించ జగమెంచం బెంచునీలావుగా
వృతమమ్మున్ వెనకయ్యనీ నెనరుత ప్పాల్ పాచి కాపాడదే. 7
చ. పెనఁకువ చిండిపై నెనరు పెంపదియెట్టిదొ కూడు గూరలున్
నినిచెదుపొట్టయుబ్బ నన నిచ్చలు రక్కసిమూక, నెల్ల ద
క్కినయెకిమీని యిల్లడుగుఁ గ్రిక్కిరియించితియాపిశైనఁ బె
ల్చననిడలేద దోహానుమ చాలునుమాపగలన్ గుదింపఁగన్. 8
సీ. ఇల్లాలినుదుటితో నెనయాట నేకదా
క్షలువ తేసికపూవుఁ గట్టినాఁడు
పోరుమాలిలేఁగౌను, బోలుట నేకదా
మిను పెద్దతలగాఁగ నునుచినాఁడు
జవరాలిచూడ్కితో సరియాట నేకదా
బళిజింకపిల్లఁ జేఁ బట్టినాఁడు
మంచాలికీల్జడ మూడ్కి యాటనేకదా
చిలువపెండేరముఁ జేర్చినాఁడు
గీ. ఇంతసింగారమునవిచ్చ నెలయువేల్పు
కలఁడె వేఱొకఁడనినాదు కబ్బమునకు
నెల్లసింగారమొనగూర్ప నుల్లమునను
వేడుకొనియెదజన్నంపు వేటకాని. 9
గీ. పుట్టపైఁ బెట్టువానినిఁ బుట్టలోనఁ
బుట్టువానినిఁ బుట్టియుఁ బుట్టనట్టి
పట్టివానిని నడుఁగుఁగ న్బుట్టువాని
నెఱిగి కేలెత్తి చేమోడ్చి యొంచికొలుతు. 10
ఉ. గట్టులచట్టువర్ణనలకు కొక్కసఁపుందొర దొంగబిడ్డ పెం
దిట్టపుటేడ్తెరల్ నెఱయఁ దెల్పనఁగబ్బము సేయుముప్పురన్
గట్టబిగించిసంద్రమున గట్టడినేర్చిన వెన్ను వేల్పులన్
గట్టునవెన్నునకకటతల కబ్బపుటేర్పుర నెంతునెమ్మదిన్. 11

చ. మినుసిగవేల్పుజక్కిఁబుడ మిందగుపుట్టువునంది యొక్కము
మ్మొనయడిదంపుసామి జగ ముల్ గనఁ బెంచ నడంపనంచుసా
టినకతఁగూర్చుకబ్బఁపుగ డిందిమగండగుపాల్కుఱయ్యని
మ్మనిమదితమ్మినిల్పియన యమ్ముదలంతుఁగలంతుబన్నముల్. 12

చ. కననిదియంటకల్లయెఱు కంగనరానిదియొక్కఁడెల్లయున్
గొనుమిదిలోనవెల్పలఁద గుంగలదిద్దియనంగనైననే
ననునెడఁగల్గుదీనినగు నట్టులయుండుమటంచుఁదెల్పిగొ
ల్పినయయవారియంజలకు లేఁకులయంజలలేఁకినయ్యెదన్. 13

వ. అని యిత్తెఱంగున మఱియుం గోరికలొసంగు తెఱగంటి మేలుబంతు
లవేడుకొని నిబ్బరంబగు తల్లిబిడ్డలకబ్బంబుమానిసి బెబ్బులులనుబ్బ
సంగొనియాడి యిమ్మెన్నిబ్రతుకు తెరవునిరవునకు నమ్మినికుదిర
కలకు నెమ్మదిగలుగంజేయు తెల్వియొనగూర్చు నయవారియడుగుఁ
దమ్ముల తేనెవాఁకలమునింగి చెదేనేమొకకుండపుట్టువుమునిమను
మనిసేయుపదునెనిమిది పొత్తమ్ములలో నడిసన్నవేల్పుమిన్నకతఁ
దెలుంగుసేయంగోరి డెందంబునంజిగిర్చినసంతసంపుఁ దీవెపొదరింటి
చలువలం దేలుచున్నయెడ నొక్కనాఁడు గలలోన. 14

సీ. మించుతోమొయిలునా మేలిమియొల్లియ
యొఱపుటొయ్యారంపు యొడలుదనర
పొడుపుగ్రుంకెడుగట్లఁ బొద్దుజాబిల్లులో
నాఁజుట్టువాలుచిం దంబులలర
వెలిదమ్మిమిన్నేటి యలయంచ వెలదినా
తొమ్మమానికముపైఁ గొమ్మనిలువ
కెంపుపైమగఱాల గుంపునింపులఁబోలి
కెమ్మోవిఁజిఱునవ్వు క్రేళ్ళువాఱ

గీ. నన్నెగనుఁగొనుచూడ్కితో నాదునుడుతె
వినెడిపీనులతో బయల్ వెడలి పొరలు
నెనరుమదితోడ నెవ్వానిఁగనరొ యెవ్వ
రట్టిసిరిమగఁడెదురఁగ నప్పటెనంత. 15

సర్వమధుర పత్రికపై

(చల్లా, పిచ్చయ్య శాస్త్రి గారు. ఇంటూరు.)

చ. లలి నును(బూవుదేనియకొ, లంకు కెలంకుల మేలి చల్వదు
వ్వలువ చెఱంగు(గేల(గొని, పయ్యెదపైకె మొగిసాగు కైతయు
గ్మలి మన ముద్దుపాపయ జ, గాజిగి యల్లికకాని క్రపుం
బలుకులు వీనదోయి నెగు, బాటుగొనన్ మరలెం గదా తమిన్.౧

సీ. తీరుగా సీసప, ద్యెమ్ము సాగించుచో, శ్రీనాధకవిరాజు సిరులుగురియు
జిలుగుబూబొదలమచ్చికలనల్లించుచో, నలసాని పెద్దనయనువు నెనయు
ఎడ(దలోతులనెల్ల, యెడలను(బాఱుచో, జక్క(గా(దిక్కనచక్కిజొన్ను
క్రొందేనెయూటపల్కులవాకదోగుచో, ముకుతిమ్మనార్యునిముద్దు నెఱపు

గీ. అరరెయభినవకాళిదాసా(కితునిమ,హాకవినిముద్దుపాపయప్రాజ్ఞవరుని
మధురమాధవవేళలమర(గినట్టి,ప్రౌఢకవితాలతాంగికే,ప్రౌఢియేమొ.

ఉ. ఉచ్చసమస్తశాస్త్రముల, నొక్కట(జూఱలుగొన్న గీష్పతిన్
మెచ్చనివా(డు పాపయమ, హీషి మహాకవి యట్టిపెద్ద యి
ట్లచ్చతెలుంగుసేత యుడి, యాసలపో(కల వారిమెచ్చుకం
చొచ్చెములేక తో(చె నొక, యూహ యెమైన(దెచుంగులెస్సకే.3

శా. నిట్టూర్పుల్ నిగుడింప(జేసిన పదా, నీకంబు లేదెక్కడన్
దట్టుం గుత్తను తోడు గన్న నడయే, దారిం గనన్ రాదు మే
ల్పట్టా గాంచిన పాపయార్యకవితా, ప్రౌఢప్రపంచమ్మునం
దిట్టం ట్టించన నేల తెల్గునుడి మొ, ట్టెక్కించె బల్పట్టుగన్

చ. ప్రభువులు బాడిఖుల్ కవులు వక్త్రవధానులు నెల్లవారు స
త్ప్రభ యిది క్రొత్తక్రొత్తయను, పాటకు మీటు యశఃపురంధ్రిదుం

దుభి పచరింప హాయి దలఁ, దోఁచినదో యన నొప్పె నప్ప యా
యభినవకాళిదాసకవి, యంతటివానిఁ జూడఁ బోకుఁడీ. ౫

సీ. ఒకసారి సునుదావు లోలయు పూబోదరిండ్ల, నలవోక దీవెయు
యూ్యాలలూఁగు, నొకమాటు సోలుపా, టోదవించి నెఱిమించి, గోన
బు ముద్దుల పీనెఁ, గుల్కమీటు,నొకతూటి కఁప్రంపు, టోప్పు తిప్ప
లనెక్కి, పంగువెన్నెల, కల్కి, బల్కరించు, నొకపటి యేమేమి,
యూ క్రొత్తలెనఋంధి, బాగాయునకుఁ దావి, బయలుపఱుచు,
గీ. ఘనునిసంతటి యభినవ,కాళిదాసుఁ జెట్టఁబట్టినమైత్రి.త, చెలియమిన్న
చాగుకేరాచబిడ్డయోజాణపాటకత్తె యొకలట్టిదో కల్కిగల్కి యొక్కో.

చ. పరువున లోతెఱుఁగక యు, పాథులనమ్మిన వారలెవ్వరో
యరిగెను ముల్గుపాపయ గు, హాకవి యాదురుగాని యెల్లసం
బరములు దామయై మధుర, భావమునం దగువారు నిన్నిరం
తరమును జూచు చుందురు గ, దా నవతా కవిరాజశేఖరా. ౭

చ. సమరసభావ మొంతయును, జాల్కొన వైష్ణవగాధయుంది స
క్రమముగ వ్రాసె సర్వమధు, రంబ ననామము సార్థకంబుగా
గొమరునఁ దావు కల్పనలు, కుత్తకబోటి రసమ్ము వాక భా
వము తెలిదీని కూరుపు నె, బాసున దండిగదన్న చెల్లరే. ౮

సీ. విక్రమాదిత్యభూవిభుని సత్సభయందు దగి మహాకవి కాళిదాసుఁడయ్యె
బుధజనామర భూజ,భోజరాజాస్థాన మండలిభ వభూతి దండియయ్యె
రాజరాజనరేంద్ర రాజత్ సభాపీఠినాంధ్రభూమిక నన్నపార్యుఁడయ్యె
శ్రీకృష్ణదేవ భూ భృత్పరిషత్తునన్ ఘనతమై యష్టదిగ్గజములయ్యె.
గీ. వాసిఁదగు వెంకటాద్రి భూ, వరునిగోష్ఠి
ములుగు పాపయ కవిరాజ, తిలకమయ్యె
భగవతి సరస్వతి జగానఁ, బ్రబిత్రిఁగన్న
యత్త యవతారముల పక్కి నందె నొక్కా.

ఓమ్.

శ్రీమేధాదక్షిణామూర్తయేనమః.

సర్వమధురము.

మొదటివిన్నపము.

గౌరీ మధురాధరాధర సరస్సీమామృతాహార వే
ళాగర్జద్ద్విజ నిస్వనజ్జరఠర గోళ స్థాస్ను వేధోండ సో
ద్వేగాన్యోన్య విమర్దశాబ్దిక సమావేశానుసంధానకృ
ద్రాగోద్యత్పరిరంభసంభ్రమపర బ్రహ్మమ్ము మేలీవుతన్.

ఉ. సింగఁపుజక్కిఁ దోల్పులుకు చెంగులపల్లము పైబిగించి గో
ట్టంగొనయక్కఱంపుమొగడఁ జళిపించుచు మ్రొగ్గొనంపు లే
నుంగులు నుగ్గునూచమగు నోయన మీఁదఁటియాకసంబుపైఁ
జంగులువాఱుతల్లి మము సాఁకెడు గట్టులతేనిపట్టియై. 2

సీ. కలువ రేసయిదోడు చిలువచాలెకిమీఁడు
చెలువగాఁ బవళింపుఁ జలువగాఁగ
మున్నీటినడినాఁడు మిన్నేటితలవాఁడు
వీడుగా సయ్యాట జోడుగాఁగ

బంగారుజరివల్వ పొంగారుదువ్వల్వ
గట్టుగా బిగియించు దట్టిగాఁగ
వెల్ల మోరపులుంగు తెల్ల వార్పు వెలుంగు
జక్కఁగాఁగొలువుండు చక్కఁగాఁగ

గీ. చేరుసంద్రంబు వెలిదమ్మిఁ జేరుతపసి
తలపులోనఁగూర్ప దెసలెల్ల వలపుఁగూర్ప
వెలయునే వేల్పుదొసఁగుల వేరువిత్తు
దలఁతు డెందమ్ము నెత్తమ్మిఁ దమ్మికంటి. 3

ఉ. తల్లులకంటగాని పజఁ దన్పుటకెవ్వరు పాలు వంటకం
బొల్లెలు సొమ్ము లిండ్లు ముదు లుగ్మలు లెల్లవితానయాటయే
తెల్లముగానఁ దల్లియని తెల్పఁగనొననియంచు నెంచి నేఁ
దల్లికిఁ దల్లియైన మరు తల్లిఁ దలంచెదనుల్లమియ్యగన్. 4

మ. నుదుటన్ వ్రాసినవ్రాఁతకన్నఁగలదే మాత్రేండ్లలోనంబడిం
బడిగానెంచిన నిందుకింకనొరుఁ డీ మైమ్మకల్గునే యెల్లరున్
మదిఁగొల్వంగ నతండుసూ దెసయెటుల్ మన్నింపమింకెట్టయాఁ
గద కొల్వందగువేల్పునల్వయని య క్కర్జంబె నేనెంచితిన్. 5

సీ. నడనీటురాణింపు నకు వేఱపోగడేల
నంచలందడియాడు టడియయొఱుక
మముబొట్టిబిడ్డల మన్నించుటెన నేల
తలవాకిటననిల్చి మెలఁగు టెఱుఁక
మొదటిచొక్కఁపు గొన మ్మునెలంత యున నేల
వెలివెలుంగులమేని తళుకుటెఱుక
కరఁగినీరగుడెంద మిరవు వేల్పన నేల
నిచ్చపిణెయసొక్కు నెఱపు టెఱుక

గీ. ఎందఱెందఱఁగనిన నం దాదుమేలుఁ
జెందఁగలదేమి తెల్వొగ లందుకట్టి
యమ్మనెమ్మదినమ్ముట సొమ్ముసుమ్మ
టంచుఁబల్కుఁలపోడకా సించువాఁడ 6

మ. సతసంద్రంబులఁ బిల్చి మీఁదికి వెలార్చన్ నిక్కి చేముక్కుజో
పితి వజ్జల్లెగడా సొమయుల్ గురియుటల్ పెక్కండ్లుగాఁ దేపాఁగన్
సతమే వానయుటంచుమించ జగమెం చం బెంచునీలావృగా
వృతమమ్మున్ వెనకయ్యనీనెనకుత ప్పాల్ పాచి కాపాడవే. 7

చ. పెనఁకువ దిండిపై నెసరు పెంపదియెట్టిదొ కూడు గూరలున్
నినిచెదుపొట్టయుబ్బ నన నిచ్చలు రక్కసిమూక, నెల్ల ద
క్కినయెకిమీని యిల్లడుగుఁ గ్రిక్కిరియించితియాపిరైనఁ జె
ల్చననిడలేద యోహనుమ చాలునుమాపగలున్ గుడింపఁగన్. 8

సీ. ఇల్లాలినుదుటితో నెనయాటనేకదా
కలువతేసికి కొప్పుఁ గట్టినాఁడు
బొత్తిమాలిలేఁగొను, బోలుటనేకదా
మిసు పెద్దతలగాఁగ నునుచినాఁడు
జవరాలిమాడ్కితో సరియాటనేకదా
బల్లెంకపిల్లఁజేఁ బట్టినాఁడు
మంచాలికీల్జడ మాడ్కి యాటనెకదా
చిలువపెంజేరమ్ముఁ జేర్చినాఁడు
గీ. ఇంతసింగారమునవిచ్చ నెలయువేల్పు
కలఁడెవేఱొక్కఁడనినాడు కబ్బమునకు
నెల్లసింగారమొనగూర్ప నుల్లమునను
వేడుకొనియెదజన్నంపు వేటకాని. 9

గీ. పుట్టపైఁ బెట్టువానినిఁ బుట్టలోనఁ
బుట్టువానినిఁ బుట్టియుఁ బుట్టనట్టి
పట్టివానిని నడుఁగుఁగ న్బుట్టువాని
నెఱిఁగి కేలెత్తిచేమోడ్చి యొంటికొలుతు. 10

ఉ. గట్టులచట్టువల్లనఱకు కక్కసఁపుందొర దొంగబిడ్డ పెం
దిట్టపుటేడ్తెరల్ నెఱయఁ దెల్గునఁగబ్బము సేయుమువ్వురన్
గట్టబిగించిసంద్రమున గట్టడినేర్చినవెన్ను వేతలన్
గట్టునవెన్నునకటతల కబ్బపుఁటెర్వ్వర నెంతునెమ్మదిన్. 11

చ. మినుసిగవేల్పుజక్కఁబుడ మిందగుపుట్టువునంది యొక్కము
మ్మొనయడిదంపుసామి జగ ముల్ గనఁబెంచ నడంపనంచుసా
టినకతఁగూర్చుకబ్బఁపుగ డిండిమగండగుపాల్కురయ్యని
మ్మనిమదితమ్మినిల్పియన యమ్ముదలంతుఁగలంతుబన్నముల్. 12

చ. కననిదియంటకల్లయెఱు కంగనరానిదియొక్కఁడెల్లయున్
గొనుమిదిలోనవెల్వలఁద గుంగలదిద్దియనంగనైననే
ననునెడఁగల్గుదీనినగు నట్టులయుండుమటంచుఁదెల్విగొ
ల్పినయయవారియంజలకు లేఁకులయంజలలేఁకినయ్యెదన్. 13

వ. అని యిత్తెఱంగున మఱియుం గోరికలొసంగు తెఱగంటి మేలుబంతు
లవేడుకొని నిబ్బరంబగు తల్లిబిడ్డలకబ్బంబుమానిసి బెబ్బులులనుబ్బ
నంగొనియాడి యిమ్మెనిబ్రతుకు తెరవునిరవునకు నమ్మినికుదిర
కలకు నెమ్మదిగలుగంజేయు తెల్వియొనగూర్చు నయవారియడుగుఁ
దమ్ముల తేనెవాఁకలమునింగి యేదేనేమొకకుండఁబుట్టువుమునిమను
మనిసేయుపదునెనిమిది పొత్తమ్ములలో నడిసన్నవేల్పుమిన్నకతఁ
దెలుంగుసేయంగోరి డెందంబునంజిగిర్చినసంతసంపుఁ దీవెపొదరింటి
చలువలం దేలుచున్నయెడ నొక్కనాఁడు కలలోన. 14

సీ. మించుతో మొయిలునా మేలిమియొల్లియ
యొఱపుటొయ్యారంపు యొడలుదనర
పొడుపుగ్రుంకెడుగట్లఁ బొద్దుజాబిల్లులో
నాఁజుట్టువాలుచిం దంబులలర
వెలిదమ్మిమిన్నేటి యలయంచ వెలదినా
తొమ్ముమానికముపైఁ గొమ్మనిలువ
కెంపుపైమగఱాల గుంపునింపులఁబోలి
కెమ్మోవిఁజిఱునవ్వుక్రేళ్ళువాఱ

గీ. నన్నెగనుఁగొనుచూడ్కితో నాదునుడుతె
వినెడివీనులతో బయల్ వెడలి పొరలు
నెనరుమదితోడ నెవ్వానిఁగనరొయెవ్వ
రట్టిసిరిమగఁడెదురఁగ నప్పటైనంత. 15

సీ. మేలుకొనినంతఁదెలివితో మేలువాలు
గంటిమగనినిగంటి నే మంటి మేలు
గొంటినని మేను గరుపాటు గొలఁగేలు
దోయి జోడించి మ్రొక్కి యద్దొరకు నెదుర. 16

చ. నిలుచుట నన్నుఁగన్గొని గ నింగను పేదయువోలెయున్న నా
తలఁపుమదిందలంచి కయి దండకుఁ జేరఁగఁదీసిపల్కె నీ
వలనఁ బనింగొనంగనిట వచ్చితి నీదగుకోర్కులిచ్చితిన్
వెలయఁగఁ జేయఁగావలయు విన్మదితెల్పెదవిన్నవిందగున్. 17

క. మేమొకతఱిఁ దమిఁ బెనఁగొన
శ్రీమతినారాచపట్టిఁ జేకొంటిమి యా
చామకు మాకగు పెండిలి
సేమమ్మగు కబ్బముగను జేయఁగవలయున్. 18

ఉ. నీనుడిపంచదారపాడి నీపలుకుంజవి వెన్నకన్నమి
న్నా నినుఁగోరినారమని నాపయి కేలిడి దువ్వి యేగెనం
దో నటమేలుగాంచితిని దొడ్డెసయుందెలవాఱె చీఁకటుల్
కానలకోనలందొదిగెఁ గన్బడెఁజ నిగమ్మతెమ్మెరన్. 19

క. తఱియగుసేతలఁదీర్చుచు
మరువంగారానితలఁపు మఱఁగినవేల్పున్
దొరయానఁదలకుసామ్మి
యొరియంగబ్బంబుసేయ నోజఁదలఁచితిన్. 20

—* మధ్యంతములు. *—

క. గట్టులఱేపట్టికిఁ దమిఁ
దొట్టి యొడల్ సగమొసంగి తొడవుగ నెలపైఁ
బెట్టి జడల్ జుట్టి బిగం
గట్టిన జగజెట్టియైన కఱకంఠునకున్. 21

క. ఘడలంజిఱువలసొమ్ములు
నడలంబాఁబల్కుటందె నాదులకులుకుల్

జడలం గెంపుతళ త్తళ
మెడలందనుపాఱునల్ల మెఱుఁగులదొరకకున్. 22

క. వెలుపలలోపలవెలుఁగుచు
వెలుఁగులనన్నింటిఁదాన వెలయించుచుపై
వెలుఁగులదొరవేవేలన
వెలయుచుండఁడా లేకయెల్ల వినువెరవరికిన్. 23

క. మ్రొక్కిన నీవేదిక్కని
దక్కినతనపేరుదేశ డాగ్రిపుచుమదిలోఁ
జొక్కినఁబుట్టువుగెడ పెడు
కక్కసపుంజలముదిరము గాగఁలగనికిన్. 24

క. తెరవెఱుఁగక తనుగనినను
కరమరుదగు తనదునిజము నెఱపుచుఁబుట్టల్
సెఱపి పజఁదన్నుఁదెలి పెడు
సిరిమలమల్లునకు మ్రొంచు సెలయత్తునకొన్. 25

వ. అప్పనంబొనరిచి నాపూర్వఁబూనిన యుక్కతనడచు తెరవెట్టిదనినం దేటపఱుపంబూని యుకఁబ్బంబచ్చ తెలుంగునఁ బొసఁగించువాఁడనై " అయోధ్య, శ్రీమతి, అంబరీష, నారద, పర్వత" సర్వమధురంబు లను పలుకులకుందక్క మొదటిబాసనుడులరం బలుకందు లేక చెల్లునది. 26

కథాప్రారంభము.

ఉ. రేఁగులగడ్డపైఁ దపసి తేదొరలందఱు గుంపుగూడి లో
మూఁగిన సంతసంపుఁ బెను మూఁకలుగట్టఁగఁ బాఱుటింతితో
రాఁగలయుంగఁగల్గిన తి రంపుఁగొలంబు వలంతియంతక
నోఁగులవిందొనర్ప నుడి సోయగముల్ పచరించిరొక్కఁడన్. 27

క. శ్రీమతియనురాచూలిం
దామరవిరికంటికేలు దమ్మింగొనెనం

చేమో వింటిమి తెల్పుమి
యామెతగద డెందములకు నామెతలంపుల్. 28

క. అనినం బ్రాఁబలుకుల చి
క్కనువొందగఁ జేయువాని యనుఁగిట్లనియెన్
ననుగాలి మేఁతపానుపు
టనువరిముచ్చటలవినుఁడ టంచువలపునన్. 29

—* పురవర్ణనము. *—

చ. సిరులకునాటపట్టు సరిఁ జెప్పఁగఁ జూపఁగరానితావు పో
టరులకుఁ బెంకి చొక్కపుఁ గడానిబిడారము మేలుతాలగు
జ్జరి విరిబోండ్లయందపుఁబసారము క్రొమ్ముక్కులవేల్పువంగడం
బిరవునయోధ్యనాఁబుడమి కెమ్మెయనందగుపీడుమెచ్చఁగన్. 30

క. మేడల తెలి తళతళ సిరి
కోడలితోఁ దారసించు గోడలపొడవుల్
నీడల వేడి వెలుంగుల
ప్రోడలలింజొరఁగనీవు ప్రోకతతేలా. 31

సీ. ఏనాట రాచూలి యీరేఁడుజగములఁ
బుట్టింపఁ దానయ్యెఁ బుట్టినిల్లు
ఏవీటిదొరబిడ్డ యెల్లదోసముపున్నె
ముగమిన్నువాకఁగ మ్మురవడించె
ఏప్రోలియెకిమీని యెలమి వేల్పులతేని
మన్ననితనమునె మ్మదిఁబూసంగె
ఏబెంకియొడయము న్నీటిపోటరికంబు
గడియలోనతనిలోఁ గలఁచివైచె

గీ. అట్టితేఁడులకాటపట్టైనయట్టి
యయ్యయోధ్యకుసాటిపే యంగనెద్ది
వేదలలవాన్నికైన న వ్వీటిసొబగు
లెక్కసేయఁగఁ దలఁపు లమ్మక్కగాదె. 32

సీ. మగఱాలకంబముల్ మలఁచి పైఁ దెఱగంటి
దొరఱాతిబోదియల్ దులుఁగలింప
పగడాల దూలముల్ పఱచి చొక్కపుఁబచ్చ
పలక సందీకుండ నలవరించి
అపరంజిపూఁత సోయగము తళుక్కులుదేఱఁ
గలుకుముత్తెపు మేలు కట్లుదనరఁ
దఱుచు చిత్తరువు చిత్తరము రెండవనల్వ
చెయువులయొడికంపుఁ జెలువుఁదెలుప
గీ. నిండుటందంపుమేడల నీటు చదలు
వాకవాడలజాడ మవ్వంబుఁజిలుక
వాడవాడల వెలితి యేర్పడమి నందు
లేమినిలుకడ కేవంక లేమి దెలియు. 33
చ. తొలినుడు లంచతేజిదొర తొక్కడపుందలవాకిటన్ వెతన్
నిలువక వీట బుట్టువుగ నెంగదయందు ముపాఱువారలై
కలదొకొయిట్టివింతయనఁ గాఁబనియే మికయన్నదుల్ బలెన్
బలువిడియత్తెగల్ గలుగ బ్రాతిమొయట్లనఁగాజగంబులన్. 34
క. అప్పీట రాచబిడ్డలు
పువ్వులదొరసికలఁబడనిపుట్టువులెసుమీ
మవ్వంబునఁ బగఱయెడం
జివ్వల జగమడగు తఱుల చిచ్చరకంటుల్. 35
క. వలిమల యల్లుని ముందటఁ
జెలికానికిఁ గలిమి నవతఁ జెందెనటంచుఁ
దొలితొలినగియెడి మూఁడవ
కొలపుంగుంపులకుఁ బట్టుఁ గొమ్మైయలరున్. 36
ఉ. నాలవవారిచట్టములు నాలుగుగుంపులసామిరూపులన్
నాలుగుఁబుచ్చి మీఁదఁగలనాలవవానికి వేఱునిచ్చి య
న్నాలుగుసంద్రముల్ తుదయ నంబొలమెల్లను నేరుసాగుచున్
నాలుగువైపులన్ బొగడు నంజెలువొందిరి పంటకాపులై. 37

క. గందంపుగొండ నెత్తఁపు
గందపు బ్రూఁకులను వీటఁ గ్రై కొనిపో తా
రందుడిగి కమ్మతెమ్మెర
లిందు మెలంగెడు ననంగ నెప్పుడువీచున్. 38

ఉ. మించులమించుసంచు నును మేనులు కొనులు నింగినేలు రా
యంచలు నెన్నడల్ దొడల యందమనంటులు పల్కుచక్కెరల్
నించునెలంత లించువిలు నేర్పరినేర్పడముజ్జగంబునే
లించఁగఁజాలుకీలుగమి నింపగుచందముగందురందులన్. 39

చ. కలుములకాటపట్టులగు కందువ రేయిరవొంది తమ్ములి
మ్ములఁదనరం బవల్ సెలఁగి ముచ్చట లచ్చట లెల్లఁదీఱఁగాఁ
గలిమినెలంతకాపురము గా నిలువం గడుఁదిమ్మనంబులై
కొలఁకులు పెక్కుచొక్కమగుఁ గోటలఁ బేటలఁదోటలందునన్. 40

క. తమ్ములము లేని వేలుపు
గొమ్మల కిడునాఁగఁ బోఁక కొమ్మలతుదలన్
గ్రమ్మిన యత్తివెలతో
నిమ్మగు నెలదోఁటలందు నెసఁగుంబొడ్వై. 41

సీ. మున్నీటిగారు నెమ్మోము వెల్వెలఁబాఱఁ
బొంగి మిన్నలము నే నుంగుగములు
తమ్మిచుట్టము తేజి దాఁకి మింటికినంటఁ
దాకెడు గుజ్జింపుఁ గూటువలును
మింటిగేస్తులకిల్లు వంటకంబిడులిబ్బు
లందీడుమెచ్చని యరదములును
తెఱనోటిమెకము వా తెర ముద్దుఁగొనునట్టి
కడిమి పోడిమి పోటు కాండ్రమూఁక
గీ. లిత్తెఱఁగు దండుమొత్తమ్ము లెచటఁగనిన
నింగి నేలల సందీఁక నెగడుపగఱ
చూపుమొక్కల కిసుమంత చోటొసంగ
కెసఁగు నప్పీటిబలిమి పెం పేర్పడింప. 42

సీ. పడతి ! పయ్యెద మాటు పఱచి బంతులుడాచి
చూపవింతనయింపు చూట్కిచనునె
వెరపెంపు దనుపాఱ వెలయింప కిటుచూచి
నంతరమ్మన వచ్చు న దియుఁగలదె
పట్టిచూడక మెచ్చు పుట్టకయెందైన
వెలపెట్టిసొమ్ములు విలువఁదగవె
చేఁజిక్కి నంతలోఁ జెనకి పైనల మిన
కందుటొక్కఁడు మరుల్ సెందుటొక్కఁ
గీ. డనుచునిటుఁగోడెకాండ్రతో ననుచుఁగూర్మి
ననలువిలుచునెపంబునఁ జనవుదార్చి
తుంటవిలుకాని బిరుదురా తులోయనంగ
ననలయంగళ్లనవలాల నలువుసెలఁగు. 43
సీ. కటికిచీఁకటిటెంకి కాపురంబులుమాని
పుడమిఁజేరినచిల్వ పొలతులనఁగ
విడియంపునెట్టచే వేల్పుతా వెడలివ
చ్చినయచ్చరలలోని మినుకులనఁగఁ
దనతూనికపుబొజ్జ యనువుదెల్పఁగనేల
చేడియగనుముద్దు చిరుతలనఁగ
బ్రతుకెల్ల మబ్బుల పాలౌటసడలియ
చటఁజేరుమెఱుఁగుల చట్టమనఁగ
గీ. నడలనంచలు దొడలన నంటు లొడల
పైడి జడలమొయిల్ నాఁగఁ బచ్చవిల్తు
నమ్ములకుఁ దీఱుఁబాటుగా ముమ్మరంపు
వలపుఁబుట్టింతురప్పాట వెలనెలఁతలు. 44
క. కుందెటికొమ్ములుఁబలె చద
లం దామరలట్లు మడువు లంజిచ్చులునా
గుందనఁపుంగందములై
యుందురు కల్లరులు చీఁకు లోలింగనఁగన్. 45

గీ. తెల్లదేవరగుడులందుఁ దీర్పఁగనిన
చాలుమగఱాలగిబ్బల చక్కఁదనము
ఱెప్పవేయకకనుటనో యుప్పరమున
మింటితెరవరిగమితెఱ గంటియయ్యొ. 46

చ. వలమురిదాల్పురూపుగొని వచ్చెను పోయెడునాఁడునాటికిం
దొలకిని పుట్టులేమిఁగొన ద్రొక్కఁడలేదు కడంగనంగ నం
చలమినయాస ముజ్జగము లందలి మూకలు ప్రోవులయ్యెనా
నలవున సూదిమోప నెడ ముందుఁగనంబడదప్పజంగడున్. 47

సీ. పగఱగుంపుల మూలఁ బట్టించె నేర్పుమా
నికముల కడలియై నెగడుఁగడిమిఁ
దనచూపుసోకినం తన పేదఱికముల
మింటిపువ్వులఁజేయు మించుకీవి
చెలువంబుగనినఁ దొయ్యాలులకన్నొగల
వలరాజుఁ బడియు ని వాళిగాఁగ
రొక్కంపు నిండారు లెక్కింప ముక్కంటి
చెలికానికలిమినిం జిలికిఁగాఁగఁ

గీ. నింగి నేలల నడుమెల్ల నిండ యెసవు
కప్పురమునించి యొప్పుల కుప్పయగుచు
నాల్గుచెఱఁగుల పుడమియం తయునునేల
నంబరీషుండుతేఁడుగాఁనలరుపీట. 48

క. ఈవులఁ జాగఁపుమ్రాకుఁల
ఠీవులు నిక్కంపుఁదేనె డిగ్గియలునుడుల్
వేవేల రాచమానిసి
ప్రోవుననీతేనిదొరయఁ బోఁడెవ్వాఁడున్. 49

సీ. పవలురేజిగిగల్గి పఱగుటఁ జెలువరా
కలువరాయుడికాండ్రఁ గెలిచినాఁడు
పోరాటములవంగి పోవుదిట్టతనంబు
కలిమిమేలిమిగట్టుఁ గలఁచినాఁడు

హెచ్చుగుందులు లేమి నెందులోతివ్వక
పాలమున్నీటిలోఁ బఱచినాఁడు
తపసియీాసులసిరుల్ దఱగమి నెమ్మని
చూపులదొరఁ జుల్కఁ జూచినాఁడు
గీ. నడకతిన్న దనంబున నుడులనొండు
తెఱఁగుఁగాంచమిఁ జిలువరాఁ దెగడినాఁడు
రాల మగఱాల మిన్నలౌ రాయనంగ
నంబరీషుండుదగఁడెవే యూరులందు. 50
గీ. అప్పుడమితేనిఁగను,గొన నబ్బనేని
గుప్పగుప్పన నవలాల కొమరుగత్తె
లురులుగొనఁ బూవువిలువైచి యుసురుసురని
చిలుకతత్తడి పనిలేమిఁ జిన్నబోవు. 51
మ. గడకుంగొమ్మనగంటఁగట్టి పొగడుం గబ్బంపువారెవ్వరే
నడుగం గోరికలిత్తునంచు నతఁడ య్యారే సిరుల్ గుప్పఁగాఁ
బుడమిన్ లేమియనంగ మందయిచెడెం బో యీావికేమందు నెం
దడుగం బేదయనంగ లేఁడుగద యూరా! వానిమేలెంతయో. 52
ఉ. నేలకు నింగికిం దొరలు నేటికిఁ గన్పడిరిక్క డిందిరా
చూలియు గట్లగొంగయును సూవెయికన్నులకల్మి నిక్కవం
బేలెడిచోఁగనంబడియె సీతనియందునటంచు నిండులో
మాలిమిగొంచు వేల్పుసిరి మారగుపెన్సిరులొందిరదఱున్. 53
సీ. తెల్లదామరపూలు దేవరగుఱ్ఱంబు
నేనుంగునడిదంబు నానవాలు
నెలఱాలుపిట్టలు నిగ్గుచుట్టంబులు
తలిదండ్రులతివలు నెలయమంచు
మినుగిడ్డిచెట్టులు మినుసికవెలుపు
టెల్లుతత్తడిసొమ్ము లింతియయ్య
కొడుకుపుట్టిల్లుసం కులుకుక్కవాల్దాల్పు
ముత్తెముల్ మగఱాల మొత్తములును

గీ. నతనియసముల: తళతళ లనుచుఁబొగడఁ
బొగడుఁగను రాచ యెకిమీని బుడతిలందు
రిక్కగమిలోన జాబిల్లి చొక్కమలరి
యంబరీషుండు తనసాటి యయ్యెఁదాను. 54

క. పగఱలనణఁచుచునారా
తొగరాచెలువందెనిరుల తుటములనెల్లం
బొగరడచి వెలుఁగు వెలుఁగుల
తొగరుందేవరయసంగఁ దురములదిటమై. 55

క. చేకొనిచేవాడిం బెఱ
రాకొమరుల సిరుల పెనుదు రంబులనింతే
గాకల మరునిదురంబులఁ
గైకొని చిగురాకుఁబోండ్ల గరువపుటెదలన్. 56

క. మావుల దఱుచగుతోఁటలు
వేవేలనఁగోటులట్లు వెలయుచునింపోఁ
దావులమేనుంబలెఁదన
కేవెంటం బుడమియొసఁగ నేలెనతండున్. 57

సీ. ఎత్తివ్రేయుటజెట్టి మొత్తంపుఁబట్టుల
చేకట్లురారాపు చిగురబోండ్ల
ఎదిరించియూచుటు య్యేలలపైజతగాండ్ర
రాకట్టుబిగువుటుం గ్రములగములు
నడవడిలేమినెం తయునుజూలాండ్రుల
పదఱుటవెనకయ్యు పండువులును
లేదులేదనుపల్కు లేమలకౌనులు
వలపైచితిగుచుట వాలుగులును
గీ. గాకయొండొక్కచో లేక కలిమిబలిమి
చెలిమిదులకించి పంటనె చ్చెలిఁజెలంగు
నెల్లవారలనేలుచుఁ దల్లితల్లి
చూలునానెప్పునంబరీ షుండుపుడమి. 58

క. అంచుల్ మీఱియుఁగనరదము
మించుంబలెఁబుడమియెల్ల మెఱపుచుఁబగఱన్
ముంచుచునంపరసోనల
మించెన్ మొగులనఁగరాచ మేల్బందిబళా. 59

వ. మఱియు నప్పుడమితేఁడొప్పులకుంగుప్పచొప్పడరంగ నిక్కంబునకు
నిక్కయు నేర్పులకుంజేర్పును నోర్పులకుందార్పునుఁ దీర్పులకుం
గూర్పును నీవులకుందీవియు బీరంబులకుం దోరంబును సిరులకు
నిరవును నిలుకడకునెలవును ప్రోడతనమ్మునకునీడయు ఠీవులకుం
శేవయుఁదేటలకునాటపట్టునుగలిమికింబలిమియు వీఁకలకుఁబోఁకయు
జల్లదనంబునకిల్లును నెనరునకుందోనయు నునైదనవారునుం బెఱ
వారునుననునవిమాని కావంబోవనొక్క తెఱంగున నిండారుకూరిమిఁ
బెనంగునెఱతనంబునంబొంగియులోతియ్యనినెఱవాదితనమ్మున నెల్ల
రకుం గరువలితోడగు నెరగలిపొంకంబంకించుచు నొక్కొక్క
మొడలం గడానిసోనల నెయ్యురందలబంటిగముంచుచు నిండోల
గంబుల నలువ చెలువ సయ్యాటమ్ములఁ దేనెలురలం బుడమితెఱ
గంటి మెఱుకలిమూఁకల మెచ్చించువారల లేములకులేమిదొర
లించి చాగపుమాఁకుల జోకందెరలించుచు నేనుంగులతత్తడులం
జేరులనెక్కి పెక్కుతెరంగుల వేటలాడుచుం బడంతులపిండుల
మెలంగుతఱి విరిలకోరిజోదువడువున విడరానితమకంబులఁ బొడ
మించి గడిదేఱునెరజాణతనంబుల మొదలి విడియంబులందు వందు
లకుందానయొజ్జయై సరిలేని తేకువంబొసంగుచుండె. 60

మగఱాలక్జిగిమీఱి మంచుమలనా మన్నింపనామేడపైఁ
వోగరాఱాలయరుంగున న్నిగనిగల్ తోరంబులై యొప్పఁ జె
న్నగు సింగమ్ము మొగమ్ము గద్దియకు ని మ్మౌసొమ్మునా నెమ్మిలే
మగువల్ చామరలేయ నయ్యొడయఁడిం పొసొంపుగన్పింపఁగన్. 61

సీ. అపరంజిరేకులో యనుపండుటాకుల
మడుపులు వ్రేళ్లలో మాటుపడఁగ

జిరునవ్వుజాబిల్లి జిగిగోరువెన్నెల
పులుఁగులువలెఁ గన్నులఘుకులీన
కదలకనిల్చుచో క్కముగాంచుతొలుకాఱు
మెఱుఁగునానెమ్మోని మెఱుఁగులొప్పఁ
గొనవ్రేలిసందుగీ ల్కొనినబాగమ్ముల
పెట్టియుంగ్రములతోఁ బెనఁగులాడఁ

గీ. దనకునిసుమంత యోరగా వెనుకనిలిచి
కేలఁ దమ్మలమిచ్చు నిల్లాలిఁజూచి
చదురులాడుచు సిరిగాఁడి చదరుసేయు
వెన్నుఁడనఁ గొల్వుసేయురా జున్నయెడను. 62

మ. సటలొక్కుమ్మడిగుంపుగా మెఱుఁగుచాల్ చందంబులీనన్మొయిం
దుటముల్ గట్టినబూదిగాడ్పుదెరలన్ దుమ్ముల్ దువాళించి యొ
క్కటఁగ్రంపుటనంటిచాలెనయఁజ క్కన్ బాసవాలుందొరల్
తటకాపాటునవచ్చిరచ్చటికి నెల్లారుందముంజూడఁగన్ 63

గీ. పంటలవలంతిమగఁడు సం బరము తిరము
గాఁగనెదురేగి దోఁ తెచ్చి కసటువాయు
తళుకురతనంపుగద్దియఁ దార్చిమ్రొక్కి
యడుఁగుఁదమ్ములఁబన్నీటఁ గడిఁగిపూనె. 64

చ. కరగలిఁగాయలం గడుపు కాకలడంచి సరించుపారువా
రరుదుగఁ గండచక్కెరలు నావులపాలును నేతితేనెలున్
దొరయిడఁదన్పునన్ దనిసి తోసిరిమూలకు నందరానిపె
న్నురిగను సంతసంబుఁదము గూడిన నప్పటి సంతసంబునన్. 65

చ. తపసులుపల్కిరప్పుడమి దాలుపుతో నొడయండ ? నీవురా
నెపమగు తమ్మికంటివి య నింబగరంబనిఁదీర్చుటెంతెకా
కిపుడరలేక లోఁబగఱ నెల్లఁగలంచితి వబ్బురంబు చా
గపుసిరులన్ యసంబెనసి కాంచితితొల్లిటిరాలతోనెనల్. 66

సీ. నిక్కువీనులజక్కి నెక్కునేలికసిరుల్
సోకోరువనివేల్పు జోకవీఁక

దుంతత్తడిరౌతు తో సాటితేకువ
మెఱచి మెక్కుడుగాస యెలమికలిమి
ఘున్నీటిమెలగోలు మొనగానిబీరంబు
జింకబాబాజోదు చేతిబలిమి
జక్కులచెలికాని రొక్కంపుసంతన
చౌవంచమోముల సాక్షిబ్రదుకు
గీ. బమ్మదేవరవిద్దియల్ దమ్మికంటి
నెనరుముక్కంటివిన్నాణ మునుబొసంగి
యెల్లతనువులకడమలే కీవురిక్క
గములుగలదాకచక్కగాఁ గలుగుమయ్య. 67
క. నీవంటియొడయఁడేలమి
నేవెంటంబుడమిచేడె కెమ్మొగలదోకో
వేవెలుఁగులదొరపగటికిఁ
గావలదేయొండువెరవు కాంచంగలదే. 68
ఉ. ఇన్నియునేలబంగరున కింపుబలెన్నినువంటివానికిన్
వెన్నునిమీఁదనిండుమది నిల్పుటగావలెఁగానినాఁడు రే
మన్నియకానిఁబాయుతమి మాడ్కిఁగదాభువిఁబుట్టువీసిరుల్
సన్నలవచ్చుఁబోవుగద సంతలతో సరిమైనిజంబులే. 69
క. మేననగమించుసిరులా
చానలవలపులగుకుట్టిసంతలవరదల్
గానగుకట్టవొంతర
లానేమనినమ్మదక్క ననిమెప్పటికిన్. 70
సీ. దెసలేలువారికే తిరిపెముల్ గాలేదె
యేనుంగులెలుకలై యెసఁగలేదె
గట్టులొక్కొకసారి చెట్టులై వెలయవే
సింగముల్ కుందేళ్ళ చెలువుఁగనవె
మానుసుల్ మెకములై మనుటయబ్బురమౌనె
మింటికాపరిగాడె మంటికాపు

గాములై తగువారు పాములై మనరొక్కా
 పాటువారునునాల్వవారుగారె
గీ. గొప్పపుట్టువులననేల గొఱతగలదు
కొఱతయననేలదొడ్డోడఁ గొప్పగలదు
తనదుతొల్లిటిసేతయింతకును మొదలు
పుట్టువెడఁబాయుత్రోవచేఁ బట్టవలయు. 71
క. కడఁగననిపుట్టుచావులఁ
బడి యిడుములబడలి నేర్పుఁ బాసి చిక్కై
సడలనిసంకిలిబందము
విడిపోవమిఁ బుడమిపుట్టు వీడరు చెనఁగుల్ 72
క. ఎందఱుపని రెందఱుమని
రెందఱురానున్నవార లిన్నేలకునీ
సందడియరు దేతలపఁగఁ
గొందలమగుటింతె యాసుఁ గ్రోవులుగారే. 73
ఉ. గట్టులుమీఁటినం గడలిఁ గట్టిన మింటికిదాడివెట్టినన్
జెట్టులుపీకినన్ బిరుదు జెట్టులఁద్రొచినఁ జిచ్చుమ్రింగినన్
బుట్టువుతప్పునే యరిది పోకలఁబోవుటవింత యేరికిన్
గిట్టుటతప్పునే కలిగి కీడులమేలులఁజూడకుందురే. 74
క. కావుననీవెతద్రోయం
గావలువదె యొఱుకగలిగి కట్టడిజమునిన్
ద్రోవన్ వలువదె కావం
బ్రోవంగలవేల్పుత్రోవఁ బోవన్ వలదే. 75
సీ. నీవాఁడననునంత నిలిచియిన్వేతవాఁకఁ
 గలముచందమున న వ్వాలికిఁదార్ప
నీకెత్తితినికేల నాకక్కసపుఁబాము
 లెల్లఁ బెరడగంగఁ గొల్లఁబెట్ట
నీమఱుఁగుఁజేరితి నామాలిమినినుంచి
 మరులెత్తికొనఁజేసి సిరులొసంగ

నీకన్ననోరువేడ నాకట్టెదురనిల్చి
చేయిచ్చితనయిల్లుఁ జేర్చుకొనఁగఁ
గీ. జట్టువాలయ్యతో సాటిఁ బెట్టవేల్పు
లొట్టుబెట్టినలేరింక నట్టిసామి
పట్టుకొనిగొట్టుమిట్టాడు పుట్టుగెల్చి
మట్టుమీఱినముమ్మాల మెట్టుగనుము. 76
గీ. పాలమున్నీటియల్లునిఁ బట్టఁబట్టి
కేలనొకవిరియవ్వేల్పు కాలిమీఁద
నిడ్డవానికివేలుపు గిడ్డిదొడ్డి
గిడ్డియగుచావుపుట్టుల జిడ్డుదలఁగు. 77
సీ. చుట్టుగైదువుకేలి జోదుపేరితలంపు
కడమకానలనేర్చు కాతుచిచ్చు
పులుఁగుబాబావానిఁబోరామిపైకోర్కి
బందంపుదొవలజొంపములపొద్దు
పచ్చవిల్తునితండ్రి పై మరుల్వడనీమి
దోసంపువేసవి తూర్పుగాలి
వలమురిదాల్పుకాల్బ్రోయుమునీరానుట
చెడనీని కడలేని సిరికినెలవు
గీ. తల్లికడుపునఁబుట్టినం తన తనంత
మామమామకుఁ గుదురైన మఱిఁగలుగుట
ముందు వేవేలపుట్టువు లందు పున్న
మ్గలంబుగఁజేయుట యనితలంపు. 78
ఉ. ఒండొకజోలిమాలి మది నొయ్యనఁదాలిమిసంతరించి పూ
చెండులఁబోలునెమ్మదులఁ జేసిరిపెన్మిటినాడిపాడి పె
న్గొండలవంటిబన్నములు గొట్టి తుదం జెడకుండునింటిలో
బందుటఁజెందుకల్మిసని యుండుటయెంతనవచ్చునేరికిన్. 79
క. నేమమ్ములఁగతివేలుపు
సామిన్మెచ్చించియుతని జొగొనునరన్

దామరకొలనున నీదం
గా మరులొందించిమదినిఁ గడ తేర్పవలెన్. 80

ఉ. పొద్దులుపుచ్చ నేల తల పుల్ పలుపోకలఁబోవనీకయీ
పెద్దలత్రోవఁబట్టి యెల మింగడఁజేరుటఁగోరి నెమ్మదిన్
నిద్దపుటద్దముంబగిది నిల్చి కనంగనఁబోలునట్టియ
వ్విద్దియ మాదులోనికను విందొనరింపుమునింపుమింపులన్. 81

క. అనుచుజడదారియంచలు
వినిపించిన పుడమితేఁడు వీనులవిందా
వినుతెరవరిబోనముతో
నెనయగుముచ్చటలనన్నిచె నెదసంబరమున్. 82

క. అబ్బాసవాలుసాములు
నిబ్బరమగుతెలివిగొలిపి నెతిదీవనచే
నుబ్బించినెలవుఁగొనిపొం
గుబ్బలికై చనిరియతని గొనములమరులై. 83

ఉ. తొల్లిటిపున్నముల్ తనకుఁ దోడ్పడుటన్ గతివేల్పునంజలం
దుల్లముపట్టుగొల్పి తన యోపిక సందడిసేయ నేలుచో
జెల్లనుసాటఁబంచి సిరి యేలికబత్తిఁబొసంగఁజేసి జొ
త్తిల్లెడుడెందఁపున్నిలుపు తెల్లరకబ్బురమందఁజేయగన్. 84

సీ. కట్టించెనూరూరఁ గతివేల్పుకోవెలల్
ధట్టించెనొర్వని కట్టడులను
పెట్టించెనోరంబు పేర్మిఁబాఱులకెల్ల
దట్టించెనమ్మదిఁ దాల్మియూట
మట్టించెదోసము న్మాటపుట్టఁగనీక
గొట్టించెనానఁగ్రైకొననివారి
నెట్టించెపెటవేల్పు బెట్టుదెల్పెడివారి
కెట్టించెదొల్లిటితేండ్లసిరుల

గీ. మట్టుమీఱినబత్తిచే గట్టుదారి
గుట్టుమదిఁగాంచితములచేఁ గట్టువడక

ఘట్టుసడలంగనీకలోఁ బుట్టునెఱుక
పుట్టువులమట్టుమల్లాడెఁ బుడమితేఁడు. 85
సీ. తఱిగట్టుదారిపైఁ దలఁపునిల్పుటగాని
తలఁగియొండొకతావు దప్పిచనఁడు
సోకుమూఁకలగొంగఁ జూచుటింతియకాని
కలనైన నన్నొంపు గలిమిఁగనఁడు
వెన్నదొంగపొగడ్త వినుటింతియేకాని
వీనులఁజొరనీఁడు వేఱుపలుకు
పక్కిడాల్ సామిపైఁ జొక్కుటింతియకాని
సొరదిచొక్కములైన సొగయఁబోఁడు
గీ. రేలుఁబవలును బెఱజోలి మాలిజాలిఁ
దూలిరాచూలిసిరినేలు దొరవిరాళి
గొనిన తెఱఁగునమఱుగు నెమ్మదివసంబు
గాకపిఱుతీకయిచ్చని క్కరణిఁదనరి. 86
క. ఎన్నియొ వెన్నునినేమము
లన్నియుఁగడమఁబడనీక యరసియరసితా
నెన్నియొనర్చెను నెల్లా
రెన్నఁగనయ్యొడయఁడొచ్చె మెఱుగనిబత్తిన్. 87
శా. ఆతేఁడేలెడునంతపట్టుగలయ ల్లారుణ్ సిరుల్ రెచ్చనా
రేతే చెల్లెలికాలుమెట్టినదొరణ్ రేలుంబవల్ గొల్చుచున్
దారుం గొమ్మలు బిడ్డలుం గొడుకులుం దాదాపువారున్ గొఱల్
దీఱణ్ జెందిరియెన్నడుం జెడని కల్మిం బల్మి నబ్రమ్ముగన్. 88
క. సిరిమగనినేమములలో
సరిఁజూపఁగరానిదనుచు సాదులువొగడన్
దొరయేకాసికివలఁబడె
దొరయంగలవారెమెట్టి తొల్లిటిదొరలున్. 89
సీ. ఏనుఁగుల్ తత్తడు లెకిరింత లెద్దులు
క్రేపు లావులు మొదల్ కెరలియైన

గసవుమేయమిఁగాదు కలనైనముట్టవు
పిన్న పెద్దలునోర మన్నవినరు
కరివేల్పుజాతరల్ కడునగ్గలములయ్యెఁ
బగలురేల్ పస్తు సొప్పడియెఁబజకు
నింటింటదొరయాన లేకాకతినయంత
నిచ్చెఁబున్నెఁపుఁజెయ్వు లెసకమెసఁగెఁ
గీ. దానుదనవారుఁ బొద్దునఁ దానమాడి
జాములెనిమిది నీర్వట్టు సైతమెడలి
పేర్మినేకాసి నేమంబు పెద్దసేసి
మెలఁగఁజొచ్చెనురాత్రాల మేలుబంతి. 90
క. బాడసిగదెలంబారుల
గూడియొకింతైన కొఱఁత గూడినమదిలో
నూడంబాడినదొసఁగుల
వాడిమితోఁగుడుచుఁదోడి వారలఁగూడన్. 91
ఆ. ఇట్టిగట్టిబిరుదు టేలికడెందంబు
మేనుగొనియెననఁగ మెఱపుదనరి
వాలుగంటి మరుని వాలుగంటిమటంచు
నెంచఁదగినచెలువ మెలమిమిగుల. 92
సీ. గుడియూడ్చి యలికి మ్రుగ్గులుపెట్టి సాంబ్రాణి
పొగయించి చేమంతి పూలసరులు
వాకిళ్ళసందుల వలయుచోటులఁగూర్చి
తఱిగట్టుదారికి దండమిడుచు
గందంబు పన్నీరు కలపమ్ములందుచుఁ
బూలుపైఁజల్లి నివ్వాళులొసఁగి
కాయలు గూరలు కమ్మనినేతితోఁ
జక్కెరయునుఁ బాలు చాయపప్పు
గీ. సన్నబియ్యఁపుటోరెంబు చక్కనొసఁగి
తమ్మలంబిడి వలగొని తప్పనీక

రాణివాసంబు నిచ్చలు రాకపోక
లెడలు త్రోవమరంగి తానెదఁగఱఁగి. 93

గీ. అట్లు రాణివాస మలఁతి సేత లెఱుఁగ
కల్ల మెడలఁదనదు నిచ్చమెలఁగ
నిరువురంచ జక్కి నేలికయ్యకు లెంక
పాంకముడలనీక పోదిసేయు. 94

లయగ్రాహి.

చక్కలను చుక్కమను జక్కజిగి నిక్కుసరు
లక్కనను గ్రక్కడల తెక్కుతుద వెక్కల్
నిక్కముగ జక్కువల మక్కువలయిక్కకడ
ద్రొక్కనల జక్కికొమ చెక్కునగ టక్కున్
చెక్కుచుఁ దళుక్కురను నొక్కవలు వెక్కువగఁ
బిక్కటిల రక్కసుల నొక్కుపొర చిక్కన్
మొక్కఁగఁ దటుక్కనను నక్కవకు సక్కజము
వెక్కసఁపు జొక్కమిడఁ జక్కఁగను ద్రొక్కన్. 95

ఉ. కన్నుల సంతసంపుజల గాఱఁగ సాగిలి మ్రొక్కి మ్రొక్కి యా
కన్ననవిల్తుతండ్రికినిఁ గోరిక లీరిక లెత్తఁ బాన్పి తా
నున్నది వెన్కఁ జన్నదియు నున్న దిరౌకాకసట్వాడ్పి వేడుకల్
తిన్నలుగట్ట రానెలయు లేమయు నిచ్చ్బోవఁగందిచూపఁగన్. 96

ఆ. పక్కజక్కి నెక్కి రక్కసిగొంగ యా
తనిఁగాంచి బాపు రేయలంతి
మూఁకలయ్యె యెడయ మొత్తముల్ కంటులన్
బంతిలోన మేలు బంతివైతి. 97

ఉ. పుట్టువులెన్నియైనఁ దలఁపుల్ నను జేర్చనవాని పుట్టువే
పుట్టువుగాని చోఁ బడమిఁ బుట్టుట తల్లికిఁ శ్రాయముగా ద్వ్యంగాఁ
బుట్టుట తండ్రికింజడని పుట్టువులిచ్చుట కాక వానియు
ప్పాట్టువు పుట్టువే విసము పుట్టుట కాదొకో వగడంబునన్. 98

క. మదినడనుదులన్నన్నే
పదిలంబుగఁబట్టినట్టిఁ బ్రియుకొమ్మఱఁగితీ
విదియుదియునసేటికినా
మదిసీయదియొద్దిమైన వడుగు నెఱుఁగెదన్. 99

ఉ. నాఖిని వేల్పుగిడ్డి వలె నామెడమాలిమిగ్రమ్మరింతు నే
నావినియొందు వేడుటకు నాయమనీకడగంటిచూపులే
గావె వెతల్ దలంచికడకంగడకందువనొందఁ జేయు నే
లా విడయానకూళయుఁద లంచు నెనన్నము వేడఁగానిఁనున్. 100

క. నాదండముగైకొని సిరి
కైదండంగొనినసామి కలుసము లెడలన్
గాదండనిలువు మన్నను
గాదండవెతల్ దొలంగఁగాఁ జేయుటకున్. 101

సీ. చిన్నినవ్వులొలయ సిరిఘుగఁడాతని
మోముఁగాంచి చంద మామఁగాంచి
పొంగుపాలవెల్లి ఘోలికఁబొంగియూ
తనిమదుల లియ్యఁదేనెఁదన్ని. 102

క. కుందనపువలపుపొలుపున
డెందము నావలపుదవిలి దీగకున్నదిఁ దయే
కొందలములుఁ జెందవుని
న్నందున్ నీముందునడతు నేనెప్పటికిన్. 103

శా. చుట్టుంగైదువు నీకుఁదోడగుచుని ల్చున్ బ్రాసవ్వాల్గుఁపుచేఁ
దిట్టుల్ సేరఁగనీక నెప్పగలిగ త్రిన్ సోకనీకల్లెడన్
మట్టుల్ మీఱునె రాసిరుల్ గురియుచున్ మంచుంబలెన్ బన్నమున్
బొట్టై దుల్లఁగఁజేయుచుం బవలు రే ల్బొల్పొందునాయానచే. 104

వ. అనియవ్వలమురిదాలుపు కడలి మొలనూలివాలుగంటి క్రేగంటికింపై
నకోడెకానితో ముచ్చటలాడి విచ్చలవిడి యచ్చర మచ్చెకంటితుటు
ముల నాటపాటలంజుట్టుకొను మింటి తెరవరిగుంపుల విడువనిపొగడు
నుదువులన్ తమ్మికడుపు దేవర డెందంపు బుట్టువులగు జడలయ్యలతొలి

నుడులఁ జెడులం దెరలీక పాల్కడలి చూలిచన్గొండల యొఱగంట్లపై మెఱుఁగులీను నపరంజి రేకపోలికం జెలంగు పొంబట్టు రెట్టంబునోఱయు తననెమ్మేనిచాయలఁ దొలకరి మొగుళ్ళనందగించు మించుంబలె మెఱయఁ దన్నుఁదప్పకచూచు రాచరేఁనిచూపులంబోలె నఱుతనరుదగు వేల్పుమ్రాఁకుల పూదండల పయింబఱచు తేటిమూఁల మేలితళతళలతో మెఱయఁ బక్కరాముక్కు నిగనిగలతో ఱెక్కతుదలం బాఱంజూచిన యంజతుదలం బాటిలు గోటితేటలు మింటికిఁ బున్నమనాటి తొగనంటుకొని జంటవెలుంగులీన దబాటునసంత సంబునంగలయునంతలోన. 105

సీ. పచ్చపాగాజోదు పదివేలమేనుల
తరలివచ్చినయట్టి తళుకులీన
మబ్బులోఁబడవేసి మాలి యొక్కమ్మడి
తొలఁగివచ్చినమించు తుటమనంగ
ముప్పిరొక్కటియాచు మొనసిమంటలుగ్రక్క
గాలినెచ్చెలికాని కలయికయన
కడలివెఱ్ఱాటిపో కడఁబెట్టుతఱిదుంత
మెక్కుడునలుకపే రుకులనఁగఁ

గీ. బుడమియెల్లనుదానయై భుగభుగమని
దరికొనుచుఁదేటిచూడంగఁ దరముగాని
బెడిదముగఁగాకలొల్లుచుఁ బుడమిఱేని
యెదురఁబొడసూపెజట్టువా లెసకమెసఁగ. 106

క. సిరిదొరవేల్పులంచులసురె
కెఱఁగియొరందొడివినిలిపె నింటఁక్ వాలుక్
గరకరిపగఱంగెడపుచు
మెఱసెందొరయింటఁదనువు మెయికొనిబిరుదై. 107

వ. అని తెలిపిన నవ్వాలి తెఱంగడుగుటయును. 108

ఆశ్వాసాంతము.

శా. కట్టుంబుట్టము పొట్టకుం గడుపురో క్కంబేమియున్ లేమి లో
నెట్టందొట్టుచు గట్టుబట్టికడుం జెట్టయ్యెనీపేరనన్
చెట్టుంబెట్టుబలెన్ సిరుల్ డొలిపి నెమ్మిన్ సాటిదాటించి నీ
పట్టుం జేరఁగఁబట్టి చిట్టలమునాఁ బంతమ్మునీసామ్మయా. 109

క. గట్టుదొరపట్టిమిట్టలఁ
బెట్టుల్ వడనెట్టిగట్టి బిత్తరఁపుజనుం
గట్టులకోటఁజిత్తరు
పుట్టిపడన్ వ్రాయుచిలిపి యొఱపులతండ్రీన్. 110

మాలిని.

జడలునెఱులుగుంపుం జక్కజాబిల్లితున్కన్
పొదిగికుదుటనేఱుం బోటినిన్ మాటిమెంతోఁ
బదిలపఱచిగట్టుం బట్టితో మాటకున్ లో
నొదుగవెరవునీకే యొప్పుఁగప్పత్రివంటా. 111

గద్య.

చ. ఇదియుపరంజసామ్ముపయి నింపుగఁగెంపులుచెక్కినట్టులా
ప్పిదముగ మింటితెర్వరుల పెద్దల పెద్దర జెప్పుకబ్బమై
మొదవులపాలతెమ్మలన ముచ్చటలంగల "ముల్గుపాపయా
రదు" లొనరించు సర్వమధు రంబునఁ దొల్తటివిన్నపంబగున్. 112

ఓమ్.

శ్రీ లలితాంబికాయై నమః.

సర్వమధురము.

రెండవవిన్నపము.

క. సిరిమలకానలలోనం
దిరుగుచు మన్నినిపోల్కిఁ దెలిగంటిదొరల్
వరువిడిగొలువఁగ బంట్లకు
సిరిదొలుకం జేయువేల్ప ! చెలువలతాల్పా !. 1

గీ. అవధరింపుము జడదారి యంచలకును
నాలుగవ వంగడంపు వి న్నాణియనియె
ని త్తెలుంగున కడలిసం దెల్లపుడమి
నేలుచున్నాఁడ నాఁకని కింపువింప. 2

క. చూతురుచెప్పార్పకసరి
సేతురువలరాజుచెలువ చెలువమునెడలన్
వైతురు రాకొమరులుబళి
కూతురు "శ్రీమతి" యనాఁగఁ గొమరుదలిర్చున్. 3

శ్రీమతివర్ణనము.

సీ. కాలిగోరులచెక్కుఁ గనవుచుక్కలుపిక్క
లపరంజిబూరలా ననఁగవచ్చు

తొడలనంటులమించు నడలేనుఁగులనొంచు
పిఱుదుకట్టరుదుపిం పిఘ్నగురియుఁ
గానుమింటికిదంట యూను పొక్కిలిపొన్న
పూవు పొందగటుత్తోఁ బోలుడాలు
కేలుతీవెలమేలు నేలుఁ జన్నులుగిన్నె
లారుకస్తురిరేక గేరుమోము
గీ. గోముజాబిల్లి చెక్కిళ్ళ కులుకుతళుకు
టద్దములవాలుఁగన్నుల యూరెమీను
లిరులుకురులనరాదెవే యేలకన్న
చెలువపోయుగమెన్నన న్నలువకగున. 4
క. అన్నాతిమేనక్కడానీ
కన్నెనెఱాణీగదన్న కన్నెలలోనఁ
వన్నెలచేఁజన్నెలచే
మున్నెన్నఁడుఁగన్నవిన్న ముచ్చటగలదే. 5
క. తామరతలమెత్తఁగలే
దాముద్దియ కన్నులకు బ యుంపడిపోలే
కామోముచందరుండని
యేమోకాకున్నఁగలుగు నేయీవింతల్. 6
ఉ. అంచలుముద్దునం జిఱుత యూటలనాడుచుఁ గూడరావదే
మంచలజవ్వనింబిలిచి యూగడమాడునటన్న నింక నే
మంచు నడల్ కదుంబలుక నానడచల్లదనంబకాని ఘ
ల్లంచనియంచెముంచుఁగద యబ్బురఁపుంగడలిన్ జగమ్ములన్. 7
సీ. పయ్యెదమాటులోఁ బడియున్నయెడ మంచు
ముట్టిన యపరంజి గట్టుఁదెగడి
మొనచూపి మింటికై మొనయుట మిన్నేటి
పొందామరల మొగ్గ పొందుఁదెగడి
డోదుబాయకనిక్కు పోడిమి నేనుంగు
తలమీఁది గుబ్బచం దంబుఁదెగడి

గరువంపు నిండు చక్కదనమ్ము పొగరున
బంగరుపసఁటుల బలిమిఁదెగడి
గీ. మెచ్చుతగ్గులులేక బల్వనసి నునుపు
దేటి లో వెలి గట్టిమై తెఱపియౌని
నిబ్బరఁపు గబ్బితనమున నుబ్బుగుబ్బ
లాడిచనుగట్టు బెట్టుఁబో ల్వంగ నెద్ది. 8
గీ. మూఁడుజగములు వలపింప మొనయు మరుని
కండచక్కెరవిల్లె యిక్కరణిఁదనరి
తలఁపుఁసమకూర్చు నోనాఁగఁ దలిరుబోణి
గమ్మరను కమ్మ కెమ్మోవి కావిదీవి. 9
సీ. ఏడుదీవులనేలి మొగసిమిన్నోటి బం
గరుదిబ్బ లెక్కిన బిరుదుబిఱుదు
ఈరేడుటెంకుల నేచి గెల్చిన మరు
నల్లరాటెక్కమ న్నారునారు
తెలిగంటి చట్టముల్ దీర్చికట్టిన కెంపు
పలకలతమకూటి బావిమోవి
నెమ్మోము జాబిల్లి నిండు తేటలకోడి
మెనసి యొత్తిలు కట్టుటిరులు కురులు
గీ. తొడలుకపురంపుటనఁటులఁ గడలు కొను
పొగడఁగానాను లేఁదమ్మి మొగడదోయి
చన్నుగవ యట్టియన్నుల మిన్న నెన్నఁ
దరమె కన్నులఁగన్నన బ్బురముగాదె. 10
క. చూపులు మరునంపలకుం
దాపులు తోవలకునుదమ్మి దండుల కెల్లం
గాపులు బామవింటికినా
దూపులనన్ వచ్చుఁ బొగడ దొరకొననేని. 11
క. జవ్వని జవ్వాదెడు నడు
మవ్వెడవిల్తునకు సాటి యగునఁటనికెఁ దా.

నెవ్వారివలపింపదు తా
నెవ్వారి డెందముల నిలువ దెఱుఁగఁజాలదే. 12
క. తానాకసమయినందునఁ
గాను రోదంబాడమఁజేయుఁ గాకతలంపన్
తూనునెయనఁ జిఱుగంటల
చేనులివ్వన్ ఘల్లురనుచుఁ జేయుంబెల్లై. 13
సీ. నవ్వువెన్నెలనవ్వు ననవిల్తుతూపులు
చూపులు గ్రపంబు సుడియు నుడియు
చెక్కులుజాళువా మక్కులు నడురేయి
యిరులమూఁకలబట్టి తరుము తుఱుము
కన్నులుక్రొవ్వాలు గన్నులు ముత్తెముల్
తరగలు మొల్లపల్ దంటసరుల
నేలు కెల్కెమ్మోవి డాలు మంకెన కెన
పొక్కిలి పొన్నపూ వెక్కిరించు
గీ. నెన్నుదురు సాము నెలగాఁగ నెన్నుదురు మె
ఱుఁగు రంగులు మేల్కొను నింగియనుచు
నింతి నింతింతఁ బొగడగా నెంతవార
మన్నలువసేత సరిలేని దంటగాక. 14
క. లిమ్మోయి నేరెటి దిబ్బను
దొమ్మిది తునకలను నిట్టి తొయ్యలి సరియా
కొమ్మలు లేరని రెట్టిగఁ
దొమ్ముదులం దెలుపు ననఁగఁ దోచునుపీనుల్. 15
క. వలపులిడఁ గొనఁగఁ గలయా
పొలతుక ముక్కన్నఁ దగియెఁ బొగడు గనుచు నా
కలయదియె నివ్వఁ గొనఁగాఁ
గలవారికిఁ గదుఁబొగడ్తఁ గాంచుటపుడమిన్.
వ. ఇట్టిడుచక్కదనంపు టింపునింపునింప నించువిలుకాని మరులుస
యునన్ బిత్తరంపు జంపుగలఁ పాయుంబుడంబు జగమెచ్చుగచ్చులం

బెచ్చుపెరుగ నుక్కొక్కయెడలం గన్నుసోగల తళుకులు బెళ్కు
నేసిఁ దొలకరిఁ మెఱుంగుల రంగు దురంగలింప మూఁడుగులందిరుంగు
నెడలఁ గిందిముందికి నచ్చరల మిన్న యనియును నెలమావి తోఁట
లం జెలంగునెడ జాజి మొల్ల మల్లియ తీవియలలో నొక్కండని
యును నబ్బమ్మ సందడించుచు తగుమగనిగోరు డెందంబు చిందర
నెల్లచెయ్యులం దొందరం బెట్టి పెల్లు చెలులంగూడి యాటలపాటలఁ
బ్రొద్దుగడపుచు సరిలేనియొయ్యారంబుల వెయ్యారులగు రాచూలి
చట్టంబులు నవ్వులకుం దావులగుచు దాఁగురుమూఁతలకుం దగుచుం
దురనిపదుగురుంబలుకఁ జిలుకలన్ గోరువంకల గోయిలల నెమ్మల
నంచలం జక్కవలన్ మఱియు వింతవింత పెంపుడుపక్కిమూఁకలకుం
బండ్లం జక్కెరలం దినిపించుచు నిట్లు మెలంగునెడ. 17

మ. ఉలుపాలిచ్చునెవంబునన్ మెఱుఁగుఁజెయ్వుల్ చూపు చందంబులన్
బలువాలుంబలుకల్ బడింగఱచు వి న్నాణంబుల న్నేలపై
గలరాకొండికకాంద్ర గుంపులయి యక్కల్కం గనుంగోనలన్
గలయుంజూచు మదింగరంగి కడురా కల్ పోకలుం జూపెడిన్. 18

క. వారున్ వీరననేలా
పేరుంజడదారులయిన బెల్లగిలుచు నా
రా రేఁతెసింగనఁబలెఁ
దారుంజనుదెంతు రాపి తమిలోనేపన్. 19

మ. తలిదండ్రుల్ గడుఁదాల్మి నిచ్చలును డెందంబుల్ మరుల్గొల్పన
ప్పొలుగుంత త్తఱికాని బత్తిమెయిఁగొల్వుల్ సేయఁదానున్ సిరిన్
వలపుల్ గొల్పెడి సామిసేతల కతల్ వక్కాణముం జేయఁగాఁ
జెలి వే వీనులనించి నించి తమిబెం చెన్ వెన్నునిం జేరఁగన్. 20

క. తొల్లిటినోమెట్టిదయో
యుల్లం బత్తమ్మికంటి యొద్దనచిక్కన్
మల్లడిగొని నిచ్చలు నెల
చెల్లెలికిన్ సవతిదనముఁ జెందుదుననుచున్. 21

సీ. దాపరం బనుమాట దానెఱుంగని బోటి
తలిదండ్రులక మది దాపఁజొచ్చె
నొక్కచో నిముసంబు నుండ నైపని కొమ్మ
పలుమాఱు పనిలేమి నిలుపుఁజెందె
ననయంబు చెలులతో నాటపీడనియింతి
యెదురబిల్చిన మాట లివ్వదయ్యె
నేమరుల్ గొనక దా నిచ్చనుండెడు లేమ
యెద్దియో కోరున ట్లొసక మొనఁగె
గీ. కుడుపు తడుపులపై నిచ్చ విడుపుబొడమె
నాట పాటల నిసుమంత చోటుసడలె
వలయునేఁతలపై రోఁత తెలనెఁ గలనె
డెంద మత్తమ్మికంటితోఁ బొందుగోరి. 22
క. చిలుకల కైననుఁగఱపదు
పలుకులు రాయంచలాట పట్టులఁగనదీ
చలనిమ్మలచెలితోఁ దోఁ
టల విరులఁ జిదుమఁబోవు టయుమదిమఱచెఁ. 23
సీ. పచ్చవిల్తునితండ్రి మచ్చికల్ మదిగోరు
తఱిగట్టుదారిపైఁ దలఁపువిడదు
పక్కడాల్వేల్పుపై బాటచల్లగఁబాదు
తమ్మికంటిఁదలంచి సొమ్మసిల్లు
కఱివేల్పునకునింతి గాఁగోరి మరులీను
మరునయ్యఁ దలపోసి మదిమరంగుఁ
గట్టినెచ్చెలి నిచ్చ కౌఁగలించఁగ నెంచుఁ
జుట్టువాల్దొరచెట్టఁ బట్టఁగోరు
గీ. పసిడిపుట్టంబు సామిచే బట్టనేని
బ్రదుకుతుదముట్టెనని యాస పడుచుఁ బడుచు
విడుచు నెల్లాఱుఁ గురులైన ముడుచుకొనదు
దొంతరల బారువలవంత తోఁ జెలంత. 24

ఉ. ఆమెలనాఁగ డెందమది యన్ వలరాయఁడు చిల్కుతేరిపైఁ
గోయనియెక్కి యార్చి యెలగోలుదళంబులు గాఁగమూఁకలై
గోయిలదండునాఁగ జుఱు కుంబువుగోలలు తియ్యవింటివే
వ్రేయఁగఁ దాళలేక కడు వేదురునొంది సలించెనయ్యెడన్. 25

సీ. గుడికేగి చెలులతో గుడుసుకై దవవాని
నలువుకోరికలూర నిలిచిచూచి
మరునియాటల నొడల్ మఱచి యొక్కించుక
దెలిసి తెప్పార్పక వలపుఁజూపు
నాటించి యంతలో నాన క్రేళ్లురుకంగఁ
గడగంటిచూపులఁ గలయఁగాంచి
తమ్మిరేకుల కేలు దవ్వులబూన్చుచునిక్క
మగుసోకుసంతసంబులమునెమురఁ

గీ. బుడమిసోకంగ మ్రొక్కి పైనముగులాముఁ
గన్నులద్ది తలంపెపే ర్కటుగతోన
నుడివి వాతెర గదల న వ్వడికిఁదేట
పడునో యని జంకునారాచ పడఁతి వెఱచి. 26

ఉ. ఇంటికినేగి సెజ్జపయి నేకతముండి తలంచి తమ్మిచా
ల్గంటికి నచ్చెగాని పెడ కల్కుల కామరునయ్య పొందుచే
కొంటయటంచు నుస్సురని కొమ్మనుకుల్గొని కమ్మవిల్తుచే
గెంటులకగ్గమై వలపు గ్రిక్కిరియన్ బొరలున్ పిరాళ్చే. 27

ఉ. చిత్తరితమ్మిరేకుపయిఁ జేర్మిమెయిన్ విరిదేనె గోటిచే
నొత్తుచు వెన్నునిన్ వలపు టొత్తడివ్రాసి చెలింగనంగనీ
కొత్తిలిచూచుచుండు నొరు లొక్కెడవ్రాలిన యంతఁబైటలో
నత్తఱిమాటుఁ గౌఁగిటికి నచ్చె మగండని యుబ్బులోపలన్. 28

ఆ. ఇచ్చనిచ్చలుతనమీఁది మచ్చెకంటి
తలఁపుఁదలపోసి యెదిరించి వెలసెననఁగ
నెల్లగడలను వెన్నుఁడై యెనసిఁజెలికి
వలపుమేరగనంగ నె వ్వరికిఁదరము. 29

సీ. తెలియగంటిగమి తేని తెలియవగాం గనుటనో
కన్నుమూయుట లేదు గడియయైన
సిరిబోటి సవతి వా సితలంచియోకాని
యిసుమంత యెమ్మెపై నిచ్చగొనదు
యెనలేనివేల్పుతో నెనయంగోరుటనేమొ
జతకత్తియలనెయ్య మతకరించు
నిండియుండెడువాని నెయ్యమాసించుట
నో సాపడుట్లైన నాసపడదు
వేయునేటికి వలరాయం డేయు నంప
చిచ్చు మై సోంకి మదిలోనం జిగురు గొనిన
వలపుసెక వేడిచే వేడి చలువ యనిన
పగిది చెలివెచ్చ యిసుమంత బయలుపడదు. 30
అక్కలిక్కు నిక్కవంబుగం
దక్కగదా చెలువుండనుచుం దటకాపడి పే
రక్కనసలమును వలపులం
జొక్కెడి నిదురలను దమ్ము సోలసెడి వెన్నుణ. 31
తనమీందిమది కొంత దాచ్చినవారల
విడువనప్పంతంబు విడిచెనేమొ
ఏకొలందులకేని నాకోలందినటన్న
పలుకు నిక్కము మాటుపఱచెనేమొ
నీవారమనువారు నావారలను నేమ
మీపట్టునను దాచ నిచ్చయేమొ
తనకుంగేలోడ్చినం తనబన్నములనెల్ల
మడపింతు ననుమాట మఱచెనేమొ
మదియొసంగితి వలచితి వదలనంటి
నడుంగుండమ్ములవ్రాలితి నకట ? నెనరు
గొలిపి నావలవంతలోం దలపండమ్మొ
సమ్మరాదమ్మ. మతకరి తమ్మికంటి. 32

ఆ. పులుఁగుకత్తలాని పొంబుట్టువలదోయి
సెజ్జ సొలయు వాని పజ్జనొంది
సవతువంతుబునుక సవతిలచ్చిఁ యిలో
నత్తు లెన్నఁడొక్క యనితలంచు. 33

సీ. అత్తమామల ముచ్చ టాయింటిలో లేదు
చుట్టాలకత సెప్పఁ జూపసున్న
వచ్చిరవారిల్లు వదలుట లేదట
కలవట్టు సవతిదే బలిమియచట
కలవాడు బిడ్డయొక్కఁతుఁ సందియటంద్రు
గడియకొక్కొకతీరు గలఁడుతాను
వేనోళ్ళఁబిలిచిన వినిపించుకోఁడట
డెందమిచ్చినఁగాని పొందుగనఁడు

గీ. ఎందు వెదకిన లేనివాఁ డిట్టివాఁడు
నాతలంపెటు లీడేర్చు నో తలంప
నెట్టుల విరాళికడలికి గట్టుసేర్ప
నచ్చిన నెలంత లెవ్వరీ నంటుదీర్ప. 34

గీ. ఎల్ల యుల్లంబు లిల్లు గా నుల్లసిల్లు
నల్లనల్లయ్యకిల్లింట ముల్లమెల్ల
గొల్ల కొల్లఁగ నిచ్చిన నెల్లఁడయ్యోఁ
జెల్లెఁబోఁ తల్లడంబార్చు మొల్లమొల్లు. 35

సీ. ముక్కంటి తలపువ్వు ముద్దులుసైదోడు
వెడవిల్తుఁ డాపెకు గొడుకుఁగుఱ్ఱ
గండుకోయిలగుంపు చందోలుదళములు
చిలుకలు గుఱ్ఱముల్ చలువగాలి
యరదంబు నామని యనుఁగు నెచ్చెలి తమ్మి
కలువలు కోలలు గడుసు తేంట్లు
నవవింటి గొనము గా వున నిన్నియును గూడి
యుడికించునని యేల యూహాలింప.

ఆ. సవతివంకవారు సవతోర్చుదురె నాదు
మంచి వారికేమి మగనిగాఁగ
గోరుతనకుఁదలఁపు కొనకెక్కఁజేయఁగా
వలదె వెన్నుఁడెంత వాఁడుకంటె. 36

గీ. కంటఁగనుటయెవీనుల వింటిగాని
తుంటవిలుతుండు తానెంత మాటమారి
యొంటమి దలంచి నన్నంతఁ గంటకించి
దంటములుకులఁ జెండాడె వెంటఁదవిలి. 37

గీ. నేలతెలిగంటి దీవనల్ నిండెనేని
నుదుటఁజెక్కిన నలువవ్రాలొదవెనేనిఁ
బుట్టునెడఁ గామగమిచూపు పొందెనేనిఁ
గోర్కెకడగన కెడలేల గొరలుననుచు. 38

సీ. పొద్దుపొద్దున లేవఁ బోవుచోఁగజివేల్పు
నడుఁగుఁదమ్ములు డెంద మందునిలిపి
నిలువెల్ల నెలకొల్పి తొలఁగనీనిదిటంపుఁ
జూపునాటించి ని ల్పోపలేని
తమిఁజొక్కి సిరికూర్పు దెమలనీని తిరంపు
బలితంపుఁగౌఁగిట నలమి చెక్కుఁ
జొక్కునినిడి యొడల్ చెమరింపఁ గల్లగొ
నెఱుఁగని నిక్కంపు టెలమినొంది

గీ. ఎట్టకేలకుఁదెలిసి క న్నెఱచి నిండు
తమక మగ్గలముగఁ దాల్మి దొందరింప
నులసి యొల్లమిచేఁ జెయ్యి లుడిపికొనుచు
కడపునన్యొడ నవ్వాలు గంటిమన్న. 39

సీ. ఒకొక్కొక్కయెడతానె మొనరించి మడిఁగాఁగ
మడుఁగుగట్టు వెఱుంగు తొడవులాని
కంచెలబిగియించి కట్టుబట్టు నె
న్నుదుట నెమ్మగఁదమ్మి కుడుకుమొంఁదఁ

దమ్మికంటెనివాసి గమ్మని గంబూర
గులుకు గంధముబూసి యలరుదండ
లిడి దివ్వెలెత్తి బల్విడి దోయిఁళుల విరుల్
జల్లి తియ్యనిపండ్లుఁ జక్కెరలును
గీ. నారగింపఁగజేసి నో రూరఁదమల
మొసఁగి పడకింటిపనులకు నోల మాన
గోలుపు విన్నపమిచ్చి య క్కొమ్మ వేఱ
తలఁపుగొనిన మరుల్ దాచె వలపుగులుక. 40

సీ. గడెగడెకొక్కొక్క మడుగుసింగారించుఁ
జలువదీర్పించికం చెలులఁదార్చు
మగతాల రవణముల్ మైనించుగందంబు
పూయుఁ గురుల్ గంపు పొగయఁజేయుఁ
బువ్వుబెత్తులుజుట్టుఁ బుక్కిటనిండారఁ
దమలంబుగొను మీటుఁ దంబురలను
సెజ్జలఁబవళించుఁ జెలులతో రవణించు
నెలమావిదోఁటల నెలమిఁజూపు
గీ. నెప్పుడో చెల్వుఁడే తెంచి యేలునని
తలఁపుతోనుండు పెఱవారి తలపులందు
నెల్లిదంబొందు దలఁపనీ దిట్టివింత
ప్రౌఢతనమొందుఁగఱచెనో పూవుఁబోడి. 41

గీ. దీమసం బెట్టిదో కాని తెఱవడెంద
ములకు నందని సామిపై వలపుఁదలఁచె
నాతఁడట్టియ్యలినిసిరి నాతిమీఁద
బోటి నిలిపెదనని పూట పూటనలచి. 42

ఉ. ఆన్నాతిమరులు లోఁ గొన్నది మొదలుగాఁ
గోడండ్ర కత్తిగాఁ గూతుఁననియు
నచ్చాసబత్తిదా మెచ్చిన మొదలుగా
జగి రాణివాసంబుఁ జేతుననియు

వన్నెలంత తలంపుఁ గన్నది మొదలుగా
నిక తాళిబొట్టునే యింతుననియు
నప్పోటి తనకూర్మి యాసింపు మొదలుగా
వలగొందునగ్గి కే ల్పట్టియనియు
గీ. మరులునఁ బెనంగెఁగాని యమ్మరునితండ్రి
వేఱెతలపఁడ యద్దంట వింతకొంత
మదిదలంచవసంబె యక్కోడదవయేమి
వాఁతసేఁతలకేలిన వాఁడెతాను. 43
క. కాగలుగు పెండ్లికూఁతురు
గాఁగలిగిన పెండ్లికొడుకు గారాకూతుం
డాగట్టుదారియును జతి
గాగడపిరి కొన్నియెడలు గడుసరిమురులన్. 44
ఉ. ఆనవలావిరాళి మొలకై చిగురై ననయై తనంతఁబె
ర్మానయి కొండయై కడలి మట్టుననిల్వక నింగియై నిజం
బై నెఱయంగ డెందమున నంతకు నంతకు నెక్కువై యొరుల్
దానని వేఱెఱుంగని వె తన్ జగమెల్లకయోరసింపఁగాన్. 45
ఉ. అత్తఱియంబరీషుఁ డన యంబును గూఁతురు పెండ్లి సేయఁగాఁ
నత్తినసంబరమ్ములు ప యింబడి సందడిఁగొల్పఁజిల్కరా
తత్తడికాని మేల్సొబగు దట్టిన రాకొమరుండెవండొ నే
సత్తునువానికంచు మది నెచ్చిన వేడుక బిచ్చలింపఁగన్. 46
క. ఏఁబదియాఱగునాడుల
లో బలిమియుఁగలిమియుంగ లుంగు నొడయులన్
డాఁ బరికింపఁగఁజొచ్చెను
వేఁబరవసమొప్ప నిందు వేడుక నలమిన్. 47
సీ. తూరుపునాళ్లేలు దొరలలో సొబగులు
సిరులపీఁకలు చాలఁ జిత్తగించి
వలిగాలికడపోరిళ్ళ నిలుచు నేలికలలో
నందమ్ము చందమ్ము నరసియరసి

పడమరవైపుల పాలెంపుఁబట్టుల
యెకిమీఁడుల తెలుఁగు లెల్లవెదకి
విడిముడిదొరపట్టు వీడుల ఱేఁడుల
సిద్ధంపుగోనముల న్నియును నెమకి
గీ. నలుగడలకిట్లుదగువారి నళవరించి
కుంచిపరికించి వెనుకముం దెంచిమించి
పొరలువేడుక కడలిలోఁబొరలుకొనుచు
సంబరముమిన్నుముట్ట హెచ్చరికదవిలి. 48
ఉ. ఎట్టివివేల్పువంగడఁపు కేలిక కూఁతురునివ్వఁగోరి రాఁ
గుట్టలఁబిల్వనంపె మదిఁ గోరికలీరికలెత్త నెవ్వనిం
గట్టియలర్చుకన్గొనల కాపునఁగోల్గొనునో యటంచు లో
వెట్టిమెఱుంగఁడేమియును వెన్నుని చెయ్వులెఱుంగవచ్చునే. 49
ఆ. తలఁపవచ్చుఁగాని తలచినట్టులు సేఁత
వసమెపుడమినెంత వానికైనఁ
జిన్నికూఁతుపెండ్లి సేతునంచనెగాని
కాఁగలట్టి తెఱఁగుఁ గనఁడు ఱేఁడు. 50
సీ. పుడమి యీనినయట్లు పొలుపొంది వేవేల
కాలిబాటులతోడ గములుగట్టుఁ
గలసంద్రముల పోటు గలయకరళ్ళనా
గుట్టంపుఁబాజులా గుబ్బుగాఁగ
ఒడలిచూపుల మేటి నోడింపగుమిగట్టు
గట్టులోయున నేన్గు చట్టమనయ
వేడ్కచూడఁగఁగోరు వేల్పులయందలం
బులుఁగ నరదముల్ పొలుపుమెఱయఁ
గీ. గదలివచ్చిరి పుడమిన ల్గడలఁ నెల్ల
యెడలగాపున్నరాకూన లడలఁజేయు
వెడవిలుతుదెబ్బపోటుల బడలలేక
గొమ్మకొనపంట్లుగోరిన గుజ్జుబట్లు. 51

క. మిన్నంకనెలకలిమిని దన
కన్నన్ ననుఁజుల్కఁజూచెఁ గాయనుచును దా
నెన్నో నెలలన్ బల్మిని
గన్నట్లీపుడమిరాచ కందులఁజెలఁగన్. 52
సీ. ననుఁజూచుపూఁబోణి ననదంపుబెడిదంపు
కఱకుటుంపరపాలు గాకయున్నె
నాసారుకును దమ్మి నాటించునంతలో
నెలఁతనివ్వెఱనొంది నిలువకున్నె
నాకల్మివినె నేని ననబోణి యెవ్వతె
యేని నోరూరిన న్నెనయకున్నె
నాప్రోడతనము కొం తైనవిన్న వెలంది
పాయమ్మునాపాలు సేయకున్నె
గీ. యనుచుఁ దమతమ బింకెమ్ము గొనములరసి
నన్నెగైకొనుననుదిటం బెన్నసీని
పొడపుసూపంగ నారాచ బొట్టెల్ల
బలిసిరి యయోధ్య వాడవా డలనుముసిరి. 53
క. ననుఁగన్న నెలఁత యడుఁగిడి
చనునేయని బీరములను సడలరు ఱేఁడుల్
ననుఁగన్న నెలఁతయడుఁగిడి
చనునేయుఁ యెవ్వరనరు చనవునఁబుడమిన్. 54
సీ. కట్టించె మగతాల గదియంగ గద్దియల్
బలియించెఁ బలితంబు కలనడములు
నాటించె ననఁటిగున్నలు నాల్గుదెసలను
నింపించె గమ్మన గంపుమొగలు
నిలిపించె నల్గడ నిలువుటద్దంబులు
దోపించె నలిపచ్చ తోరణముల
నలికించెఁ బన్నీట నంగళ్లు మొదలిగాఁ
బూయించె జాజుచేఁ బ్రోలినేల

గీ. ముత్తియఁపుమ్రుగ్గు ముంగిళ్ళనత్తఁ జేసి
విరులదండలుచుట్టించె వింతలెసఁగ
రాచకొమరులు వేనవేల్ రాణదనర
గూరుచుండఁగనన్నెల కోడెకాఁడు. 55

క. కుక్కములింటింటను మరు
జక్కులజంత్రములు వలయు సవరణలును బెం
పెక్కుఁగనలరించెను నిల
నొక్కంటికి వేలకొలఁది నొత్తడములుగన్. 56

సీ. ద్రచ్చునత్తఱిమిన్నుదరియుకరళ్లతోఁ
బాడవుగాఁబొంగెడు కడలియనఁగఁ
దెఱగంటిగుంపుల త్తినసంబరమున జు
ట్టిన గట్టుగొంగనిం డినచదురన
సింగంబునెక్కెడు చేడె పెండిలినాటి
గట్టురాయనివీటి గలగలయున
ముజ్జగంబులవారి మొనసిచూపఁగనల్వ
బారినొక్కఁడుగఁ జేయు పోలిలనంగ

గీ. సూదిమొననాటసందీని సొంపునింపు
గుంపులగుమాంది యొత్తిడి క్రొత్తవింత
గంతులేయ నయోధ్యనిం తింతగాని
సంతసమ్ములకునుమాంద సమ్మయమ్యె. 57

సీ. ఒకచొంత నేనుంగు లకడంక గజిబిజు
లొకయోర గుఱ్ఱాంపు టొప్పిదములు
నొకత్రేవ నరదంపు టొఱపుచొక్కటములు
నొకదారిమొలగోలు టొత్తడములు
నొకయుక్కిగానీల రొప్పుటాటలసొంపు
లొకదండపాటయ చ్ఛికలవింత
లొకచక్కి యంగళ్ళ యందుకంపులపేర్మి
మొకవంక విద్దెల యురువడింపు

గీ. లెల్లమేడలను పెనుసిరుల్ కొల్లవఱచి
ఝల్లుమన మందిరోద పెల్లు గొల్లుమనఁగ
నిలువునిస్తారమును వీటి చెలువు ఊని
చదరుపోలికఁజెలఁగె నిచ్చలునుబొంది. 58
క. చకచకలై తకతకలై
తుకతుకలై యెల్లమేడలఁ దొడిబడుసిరులన్
లకలకలై వికవికలై
పికపికలై వీడువింత పేర్మిందనరెన్. 59

నారదపర్వతులంబరీషునియొద్ద కేతెంచుట

సీ. కావిదోవతి పింజగదియించి తనగోచి
కట్టుపై బిగియఁగాఁ గట్టినాఁడు
మిన్నేటినీటనిం పిన రెండుమోముల
మంటిబిందియుతోడ మలసినాఁడు
రాణింపనొకదొడ్డ వీణెమీటుచు గోట
కజ్జిపేరులతోన జుజ్జినాఁడు
నెమ్మనివెల్లుపైఁ గ్రమ్మురెండవనిండు
జాబిల్లియనిపింప సాగినాఁడు
గీ. తాల్మినెయ్యంబు డెందమ్ము దార్చినేల
నాలుచెఱఁగులనొడయలం దరియువాఁడు
నేమములడస్సియునుఁ బేర్మి నెఱపువాఁడు
చివ్వబువ్వలజడదారిఁ జేరవచ్చె. 60
గీ. కొండపేరిటజడదారి గూడియతని
నెయ్యములతియ్యదనములు నిండిబాడి
గండుమీఱంగముచ్చటల్ గడిపికొనుచు
వచ్చె నచ్చెరువెల్లారి కెచ్చఁదపసి. 61
చ. ఇరువురుబాసవాల్దొరలు సిచ్చుజగంబులమొప్పఁగాంచుచున్
బరువపుసంబరమ్ములఁబవల్ నడురేయియనంగరాక యొ

క్కరువుగఁ బోర్దిదివింతగన నెచ్చటినుండియొవచ్చిరిమ్ములన్
దొరయును వారిరాకవిని తోరఁపు వేడుక మిన్నుముట్టఁగన్. 62

చ. ఎదురుగనేగి బత్తితుదకెక్కినగారవమూట లెత్త న
మ్మనుసలివేల్పుటయ్యలకు మ్రొక్కి పదంపడి యంజతమ్ములన్
వదలకపూన్చి యందలమునంగొని తెచ్చి కడానిగద్దియన్
గదియఁగనుంచి పజ్జనొడి కంబుగఁ దానును గూరుచుండుచున్. 63

ఉ. ఎచ్చటనేగువారలొకొ యిచ్చటకీరలరాకగాంచ మా
ముచ్చటదీర్పనేకద మిముంగనునప్పటినోలె డెందమం
దచ్చఁపుఁదెల్వి పొప్పడియె నన్నిఁట నేమి కొఱంత గానరా
దొచ్చెముదక్క పుట్టువుల యొత్తనులుత్తలమందె నిత్తఱిన్. 64

క. తొలిపుట్టుఁజేయుపున్నెపుఁ
బలుసని పండుటయొకాదె పదఁపడిమిమ్మిమ్
వలుద కడగంటి కొన చూ
పులు మాపయి వెల్లువలుగఁబొరలుటచెల్లన్. 65

చ. కనుఁగొనఁగానె యగ్గలము గామదిబుట్టినసంబరంబు ద
ట్టిన కడలింగనంగలుగు తేవదనర్చె నెలర్చెకోరికల్
వినుకులుబండె నిండెసిరి వేడుక లూడికలూడఁబాతె నా
యనువిఁక యేకింగలద యారెవెయారులు లెక్కగొంతురే. 66

చ. అనియిటులాడుతేని తనుపాతెఱచూపులఁదేఱిచూచి మొ
త్తనినుకులన్ మొగమ్మునగు తావులుగ్రమ్మఁగఁ జివ్వయోగిరం
బునఁగడుపార్పనయ్యయనెఁ బున్నెపుఁబుట్టువుతేఁడ ? లేఁడునీ
కెనయనరాచమానిసి బలీ ? నినుబట్టియనేలనిల్చుటల్. 67

చ. సిరులకుటెంకివైతివి స సింబసిపాటలు పాడి యగ్గలం
బిరవుగనీవుగాచుపుడ మిం బగలన్ వినుజాలుబేదలేఁ
డరసిన లేఁడులేఁడు నుడు లంను సమల్గనరాదుతాల్మిపె
ల్లెరవగుచూపెఱుంగవుగు యిన్వినినీవారుసంపవెందులన్. 68

సీ. పన్నుబందెలులేవు పాఱులందెల్లెడఁ
గాపులందఱికొత్తు కాదిలేదు

పట్టుబంతమునకు బసుపాటు గనరాదు
దురపుమంతనమెద దూఱనీవు
వరదలకొండెంపు టెడబాటునై పవు
కలనైన మదినొచ్చు పలుకులెక్క
యొరులొక్క మొరనింతి నోరగంటఁగనుబెల్ల
వసుగుచోఁబొంగట్టు వైనకాసు
గీ. ఎఱుక తెరువరులైన ని న్నెఱుఁగరాని
యొఱుకగలవెల్లకలిమివే యేలనెయ్యు
రులకుముంగొంగుఁబసిఁడిచు ట్టలకువేల్పు
టాలమేల్బంతివైతివో యంబరీష !. 69
సీ. ఎఱిఁగికావుమటన్న నేతఱినైనను
విడువవు విను మీఁద వితిగిపడిన
గొలువులోననరాక కలయేలునేలలో
నెల్లెడఁగల్లరి కీర్పుచాఱవు
పొగడుదీనులజెర్ప వగఁబడదిసుమంత
యెక్కువవారిపైఁదక్కువనుడి
డెందమయ్యెడఁ గుందు నొందకలోవెలి
నొకనిలుకడఁబాయ కుండుకేవ
గీ. తలఁపువమ్మవు టెఱుఁగవు వలపునిక్క
మందయాకకుమళ్ళుబా టనుటవినము
కలిమికినినుబ్బు బలిమికి గరువతనము
ననుటసున్నగదన్నయో యంబరీష. 70
సీ. నాల్గుసంద్రంబుల నడుమనాడులనెల్లఁ
జాటించి ఘోకాసి నాటినేమ
మందజితోఁగూడ నబ్బురంబొలువ గు
ఱ్ఱములు నేనుఁగు లొలగములు మొదలు
కసవునంటకయుండఁగాచి యమ్మరునాఁడు
పాఱువారలఁదన్ని పలుదెఱఁగుల

పసల బంటులఁదన్ను పొసగించిపవఁపడి
వెన్ననకొసఁగివే వేగమెసవి
గీ. యెల్లయెడలను బెగడొంది యిట్టిసేఁతఁ
జెఱుపఁబూనినజడదారి చిలిపినోర్చి
కిందుమీఁదును జేదమ్మి నందితీవు
నంబరంబిట్లువలవదే యంబరీష.? 71
సీ. మువురవేల్పులలోన మొదటిసామినిబట్టి
ముంగిటనిడుకొన్న మురువుగలిఁగి
యైదైదులకుమీఁది దైనదెద్దియొదాని
నిజమెల్ల గనునట్టి నేర్పుగల్గి
తానెయెంతయు వేఱ తనకన్నలేదను
నిండుతనంబెద నిలుపుగలిఁగి
యేమియులేకపై యెఱుకకుమీఱిన
యెఱుకవై వెలుఁగొందు నింపుగలిగి
గీ. తెలిసితెలియక కలయక కలిసికలుగు
నంతవట్టునునేపముగా నరసినీవ
యగుచునీవునులేకయే మగుటగాక
యలరితివి నిన్నుఁగననౌనయంబరీష.! 72
వ. అనియిత్తెఱంగునఁ బొరటఁపుటోగిరంపుటయ్య పలుకునెడంబుడమి
దాల్పుపేరింటి సతాసారి యిట్లనియె. 73
చ. అడుగిడకిచ్చునీవులహొయల్ వలరాయలగేరుసందముఁ
బెడిదఁపుఁబోరులఁ బగఱ పీచమడంచెడునీక నెల్లెడన్
గడుదెసలందుసందిడక క్రపఁపుదుమ్ములవమ్ముసేయునె
త్తడియసముం గొనంగ నిను దప్పకనొండెడఁగల్గఁజూతుమే. 74
క. కననియెడలేదుపుడమిఁ
గనుదొరగములందు నిన్ను గనుగనుదమ్ముల్
గొనుదనుపు దనుపు నీచద
రున నిలుపుట నిలుచుటెదయె ఱుంగవెయూకున్. 75

క. రాపుట్టువులకు నీకైన
రాపుట్టువులందు బంగరౌ మలయగఁదా
యేపట్టునఁగూ పెట్టిన
రాపడనీ వారులసిరుల రహినింపితిగా. 76

సీ. పుడమిఁజూడఁగవచ్చు పుణుకుమానఁగరాదె
నీయావికీవియొం తేనిఁగనిన
వెలుఁగుల యెకిమీని వెక్కిరించు నటంచు
నీవీక పెనుధాక నెఱపరాదె
యల చందమామతోఁ గలపడం బగునంచు
నీయంద మిరవొంద సేయవచ్చు
గానపునిండారులోఁగనిన యంతన పొంగు
మున్నీటితో సాటి మొనపనగును
గీ. కడిఁదిరామగఱాపోల్కి గాఁగ నెన్న
వలెగదా నిన్ను నుడయమే ల్బంతి బంతి
పాపతేనికిసైన నీ పరువుఁ బొగడ
నౌనె తగుదయ్య నీకనీ వంబరీష. 77

వ. మఱియుం గడిందిసేఁతలం బలుమగలరోసినన్ నీసరి మింటివిరివడుపు
బాడకట్టంగదావడువులుం కేలుకొనుటలు జన్నంబులుం జెఱువులున్
బావులు దారులనీరుపోతలం బాఱులకుం బోసంపుటీవులున్ మొద
లుగాఁజేయు పుడమి యొక్కెడ గడమ పడు నెలవుగల దనుట
వినుట కనుట లేదే. మీచేనులు పాలందనియుని విద్దెలవారెందైనను
గలరనిన నుడి తడివినంగనంబడదు. తోఁటలుతూరుపుమన్నినితోఁట
మాటలునుడువనోర్చ వనుట మేలు. కొడుకుల కూఁతురుల మను
మలఁ జుట్టంబులమొల్లంపువెల్లున నిల్లుతామరతంపరై సొంపునింపఁ
దునుకలయ్యును గానిచొప్పునం బుడమినాల్గుమూలలుం గలయనేలు
చున్న నీకుం బాలవెల్లి వెలదిబ్బ నుబ్బుగుబ్బతిలు గుబ్బలితాల్పు ని
బ్బరంబు జబ్బుపడఁగ నోపునని పొందునుడువుల కొంతపొద్దుముచ్చ
టించిన.

ఉ. ఆయెడ నంబరీషుఁడు బయల్పడి వెల్లువగట్టుభక్తిసో
రాయపు సాంద్రపూరగరిమం బడిమున్గుచు బాసవాల్గవా
దోయపువిందులందనపి తొట్రిలు తియ్యదనంపుమాటలన్
బాయకఁగొల్చుచున్ నిలుచుపట్టున "శ్రీమతి" వచ్చి మ్రొక్కెనన్. 79

మునీంద్రులు శ్రీమతినిగాంచి మోహించుట.

సీ. చిలుకలేజవరాండ్ర చెల్లాటము మఱంగి
నడయాడు వలరాజు పడఁతి యనఁగ
మెఱుఁగుఁబూఁబోఁడుల మేలంపుటాటల
మోఁగు మజ్జెలచుట్టి మొలఁతయనఁగ
జతమింట నాగవాసము గూడి యాడెడు
జడదారి తోడబుట్టు సకియ యనఁగ
సాటిబోటులకు సయ్యాటంబు సవరించు
రారాచఱికఁపుబెన్ లచ్చియనఁగ
గీ. నిరుగడల వేనవేల్ చెలుల్ దరసి యలమ
నీటు లొయ్యారములు కుల్కు తేటహొయలు
బయల బరువులు వారంగ బాఱుదెంచు
రాచిఱుతఁజూచి జడదారి రాచదోయి. 80
క. వెనుకయు ముందుం దోచని
వనవిల్తుని దాడిదవిలి నానదొలఁగి తా
రనువెఱుఁగని యడరున ఝు
ల్లని గుండెలుసెదరి బెదరి యాకట పడుచున్. 81
సీ. ఐదుచిచ్చులు చుట్టు నలమఁ దాలినవారు
మరుబిక్కాకకు బిట్టు మలచువారు
కొండల తిరుగుళ్ళఁ గొమ్మ చన్గొండలు
గాంచి యొకటఁడు గైనఁ గదల రైరి
యొదలొకటఁ దిరంపు కుమట నాటెను వారు
మాడుత్రోవలఁ బోవ మలపరైరి

కట్టినెచ్చెలిపేరు గలచనోరుల గొమ్మ
మోవి కోరిక ద్రిప్ప మొనయరైరి
గీ. నానదిగదాని లోఁజూపు మాని మీఁదుఁ
జెదుట కోడక తగవుఁ బో విడిచి తమకు
నందికకురాని జోలిపై నాసధవిలి
పడఁతి వలవంతగుమిలి ర జ్జడలవారు. 82
క. పుట్టినది మొదలు వలపుల
పుట్టెఱుఁగని బడుగు జడల పుట్టుల నయయో
కట్టసి మరుఁడేచుటచే
నిట్టూర్పులకాక నింగి నేలయునుడికెన్. 83
క. ఒంటిగఁ గొండలచఱులం
దుంటకు నివ్వాలుగంటి త్రోడై నను మా
తొంటియొనర్చిన పున్నెపు
బాటగదాయంచుఁ దలఁపు పాలై రంతన్. 84
సీ. ఒడలఁదమ్ములపూస లుదుట బూడిద పూఁత
జడల జుంజురుగాంచి జడిసి జడిసి
కరకకాయలమెక్కి కసరుగడ్డలు గ్రుక్కి
విసుప్ర దాడలసొట్ల వెలచి వెలచి
వెన్నంటి డొల్లలై వెనుక కేగ్గినబీద
కడుపు లెండుచుఁ లోనఁ గమిలికమిలి
దొమ్మర్ల గడవాళ్ళ దోరయుప్రేవులజీర
గములఁ దలంచుచుఁ గ్రాగి క్రాగి
గీ. మగువ నునుసోయగమునకు దగని గోదు
బాడమెగాయని డెందంబు లడఁచికొనుచుఁ
జూడకున్నను బ్రతుకక చూచి బ్రతుక
లేక చీకాకుపడి మరల్ వేచ వారు. 85
క. ఎమ్మాయిసేసిన దెడలునె
తమ్మికడుపుసామికైనఁ దా రెంతటివా

రమ్మోయి తెగి మ్రింగుటకల
దెమ్మెరలం బడలి రపుడు తిరుగుడువడుచున్. 86
సీ. నాల్గు సంద్రంబుల నడిమినాడుల కాపు
రంబు రాగుంపు ల బ్రంబుమీఱ
కలుములు బలుము ల గ్గలముగదావారు
తీవి తేవల కెల్లఁ దావలములు
ఎవ్వాని కబ్బునో యీయింతిమేల్బంతి
కౌఁగిట దక్కు న క్కర్జమింత
చొక్కంబుగాఁ జేయు దిక్కుగల్గుటదోచ
దిట్టవిన్నాణికి నిచ్చ డెంద
గీ. మెట్లుగల్గునో యీతని కింతపున్నె
మెవరు దెల్పుదు రూరక యెట్లుదెలియు
ప్రాఁజదువులందు నాబోటి పజ్జఁజేర్పు
కొంచెమైనను దొడ్డగా నెంచుఁగాదె. 87
గీ. కొంగముక్కులట్ల గోళ్ళను బెంచుచుఁ
గన్నుదోయి గలుపు కతన సొట్ట
చూపు మరపి సొబగు చూపుబుచ్చుచుమోస
పోతి మెట్లునేడు పొసఁగుఁదలఁప. 88
ఉ. ఆకులు గాయలున్ మెసవి యందము కానలపాలుసేసి పే
రీకలుదీయుకోడివలె నిట్టులవీఱడిఁబోతిమింక నె
ట్లాకడఁజేరువాడ సొబ కారెడిబోయెదు బుట్టుబమ్మయే
లా కలిగించెనీపదెగ దాయెగదావలవంతవంతయున్. 89
క. ఈతేనివారి నడిగిన
నీతేని తలంపెకాద యేనియునిలువం
గాఁరాని చలువవెన్నెల
రేతేనికిఁ దాళుటెట్లు రేలంజాలన్. 90
క. బడిపనులునేయువరవుని
వడువున నాచూపుగొనల వచ్చుమరుండే

యెడనెడరు వెల్లిముంపఁగఁ
బడవలసెగదా విరాళి బాపుటకోపన్. 91
ఉ. ఇంతికినింపు లేదు వల పింపక యమ్మగవారి మీఁద నా
వంతయు నట్టిగోడెఱుఁగ నానవలా నెరజాణపోల్కి-గా
నెంతయుఁ దోఁచుచున్నయది యీనయగారము లీయొయారముల్
వంతునకింక నొక్కమగు వందలపించును వేడ్క-నించునే. 92
సీ. తెఱగంటి చదరంటు తెరవు చక్కఁగఁబట్టి
వేల్పురాఁగనన్నైన వెడలనైతి
పుడమివింతలఁజూడఁ బోడము డెందముత్తోడ
నీనాటికరుదెంచు టేలవచ్చె
నాడునాడీమెకి మీఁదుమన్నింప నే
డేల యీయింతిని నిందుఁగంటి
నింతతోనిబ్బరం బెడలి యీవలవంతఁ
దగులుట కేమిక తంబు గలిగె
గీ. నెంతవారలఁ దలకించఁ డించువిల్తుఁ
డంచుఁగొమ్మానకున్నది ముంచుకొన్న
వలపుదమి డెందమిసుమంత నిలుపుగొనదు
మనిచనిన వాసి యయ్యోనే మనఁగఁ గలదు. 93
సీ. సాటిబోటులసన్న సన్నపైసైగలు
నెగిఁగాంచి యేమంచు నగుదురొక్కో
రాణివాసఁపుఁ బూవుఁబోణులింతటిమీఁద
నిలుఁజేరగా సంది యింతురొక్కో
రాలెవ్వరైన నారాకకుప్పొంగుచోఁ
దొల్లింటివలె మ్రొక్కనొల్లరొక్కో
యిందేమి యందేమి యెల్లవారలలోనఁ
దలయెత్తరాకుండ వలయునొక్కో
గీ. ఇన్నియాఁగాక యిక్క-న్నె వన్నెలాడి
మిన్న మన్ననఁ గన్నంత కన్నమేలు

కన్నవిన్నను లేదెన్న వెన్నదిన్న
కన్నె యన్నకు నెనరున్నఁ గలదు బ్రతుకు. 94

గీ. గజ్జికేరులు గలిజేరు గారపిండి
కరకకాయలు మొదలుగాఁ గలచినమలి
యొడలుచెడు చెయ్యెల్లఁ బో నడఁచి గడచి
విడిచిననుఁ బోవదయ్యో నీ వెట్టియెట్లు. 95

సీ. ఈనాటి కెమ్మోవి తేనియల్ గ్రోలక
మరుకాకనీర్వట్టు మానునెట్లు
యీయింతిబడిపనుల్ సేయక వలరాజు
వేడికి లోఁగాక వెలయునెట్లు
యీనెలంతుక పైఁట లోన డాగకయున్న
వెడవిల్తుతూపు పో టడగునెట్లు
యీలేమకన్నెగ నిటురమ్మనకయున్న
విరివిల్తు చెఱకట్టు విడుచునెట్లు

గీ. ఈకలువకంటి కౌఁగిట నిముడకున్న
వలపుదొరచేతి యీడుపుల్ వదలునెట్లు
కసవుసరియైన విరివింటి కాని బ్రదుక
దింతయై యంతయై కొండ యంతయయ్యె. 96

గీ. వేల్పుటింతులమలగొంగ చెల్వ నీమ
మెడలసేయంగవచ్చిన నెందకొనిఁ
జూచితలకుటలేదు నే దూచమట్టె
డిట్టతనమెల్ల గెడపె ని త్తెఱవుసొబగు. 97

ఆ. పోతుటీఁగకైనఁ బొలయంగరాని యీ
యంతిపురములోని యాగడంపు
వలపు టేఁడెఱుంగ వచ్చుమోసమనాక
పెద్దతనముసంచి పెట్టినారు. 98

సీ. తమకమగ్గలమైన తందర తెగువచేఁ

బైఁబడి కౌఁగిటఁ బట్టుతలఁపు
ముచ్చటతీరంగ మోము గెంగేలున
నిమురుచు లాలింప నిగుడుతలపు
వలపులువ్విళులూర వాతెరక్షమునిపంట
నంటిపల్మాఱు ము ద్దాడుతలఁపు
జిలిబిలి ముచ్చటల్ గలిపి సయ్యాటలఁ
జేరికన్గొలుపంగఁ జేయుతలఁపు

గీ. ఒంటిపాటిల్లుసమకూరు నోపనంటి
వంటిచంటిపహాాయల్ కేల నంటిమింటి
పొడవు సంతసమంది మే ల్బడయుతలఁపు
పొడమఁ బెక్కుతలంపుల నిడుమఁబడుచు. 99

క. పడుచుఁదన మెన్నఁడెఱుఁగక
పడుచుంగని మరుని యలఁతి పాలౌచు తడం
బడుచు జడదారికవ లోఁ
బడు చుల్కదనంబునకును బట్టై యంతన్. 100

వ. కురంగట మెలంగుచున్న కన్నెకొమరు గన్నులారంజూచుచు సేయునదిలేక చీకాకుపడుడెందంబులం దందరపాటున రాణివాసంబనియును బిరుదురామగణాచేరువయనియును దమకునడవడికింగాని చెయిదంబనియును గొమ్మనెమ్మది యెమ్మొరనిలిచియున్నదో యనియును వెలిబొంగసీని వలపుచిచ్చు పెట్టెఁగి లోనెల్లంజుట్టుకొని వెలువడు మంటకాసలవడువున నిడుదలగు జడలుజీరాడు యొక్కపెట్టం జుట్టుకొని బూడిదసేయఁదలపించు నచ్చిచ్చు తెఱఁగున నొడళ్ళునిండ గావిదోవతులుగప్పి యీాకర్జంబు లేత్రోవలన్వాదకినం దమకు నొడబడ దింక మేనిలుపుగాడుపులనూడనిబాడె యొనర్తు మన్న యట్లు పెద్దఃట్టూర్పు వెడలించుచు దిగ్గునపీఁటలుడిగ్గనురికిన నొడయండంజల చేరువఁజాగిలిమొ్రొక్కి చేతులుమొగిచి నిలుచునెడ నారదుం వతనికేలు గెలంగీలించి యూారుకన్నులకుంగాని యొక్క

విన్నపమాలకింపవలయునని యోలంబుసేర్చి యట్లనియె. 101

ఉ. వేలకొలందిజన్మములు వ్రేల్చితిఁ జేసితిఁ బెక్కుపున్నెముల్
చాలగ నేలవేల్పులను సాకితివాఁగిరమిచ్చిన ల్గడన్
దాలిమిగల్గి కజ్జిచెలి నర్మిలిఁగాంచితి వేమిసెప్ప మ
మ్మాలముసేయ కొక్కనుడి యానుమువీనుల సింధుమాలిమిన్.102

గీ. పుట్టుమొద లెన్నఁడిటువంటి బుద్ధులెఱుఁగ
మేమియోకాని నీకూఁతు నెలమిఁగోరి
డెంద మందమ్మునొందె మా యందపేర్మి
కూర్మినర్పించి కెంగేలఁగూర్పవలయు. 103

ఆ. మమ్మువంటివారి మన్నన నేలకు
నింగికెల్లబాగడు నెఱపుటనియె
కాదెపాఁతబలుకు కట్టిడియనిచాల
జాలిదూలి పలుకు లోలిఁబలుక. 104

క. తెఱగంటితపసి నుడివిని
దొరయబ్బురమంది తెఱవ తోనగవుసిరుల్
దొరసి మొగమందగింపఁగ
వెఱపుంగదురంగఁబలికె వింతయొలర్పన్. 105

ఉ. వింటివెయయ్యవారినుడి వేడుకగూర్చెదు నాదువంగసం
బంటిన దోసముల్ నులియ నాడిరి యింతగుదొడ్డమేలు గ
న్గొంటగలాదె యిచ్చెదమె కూఁతురి నిట్టిదకాదె కోరెకీ
వెంట సిరుల్ ఘటిల్లుటని వేమరుసంతసమంది రిర్వురున్. 106

గీ. అంత నొంటరిరాఁదీసి యతనితోడ
కొండపేరింటిజడదారి కూఁతునడుగ
మదినినివ్వెఱపాటు ను మ్మలికగూడి
సందడింపంగ సందియం బంది వెఱచి. 107

అంబరీషుఁడు స్వకుమారి స్వయంవృతుఁడగు
వానికే తన కుమారి నిచ్చెదననుట.

ఉ. కానలఁ గోనలం దిరిఁగి కాయలు సాకులుమెక్కి బాహిరం
బైన చెనంటిసేఁతకిటు బాల్పడ రెన్నఁడు నిట్టివారు నా
దైన కడిందిపున్నెమున నయ్యెఁదలంపిటుపట్టి పుట్టువుం
జేనగునైనఁ దెప్పరపు సేఁతపొసంగె నికేమిసేయుదుర్. 108

ఆ. రాచపుట్టువులను రాణివాసములందుఁ
బుట్టరాని వింత బుట్టె నొకఁడు
మగని కిరువు రెండు మగువలుగలరింతి
కిరువు రెండుగలరె యిట్టిమగలు. 109

చ. ఒకనికిఁగూఁతునిచ్చి మది నొప్పిదముంగనెనేది దాన వా
రొకనికి నీసుపుట్టిన న యోసిరులెల్లనశించు పాఱునా
స కడిఁది బన్నముంగొలువు సైచుటయానది కీడుపుట్టువా
నొకొ యరదంపుబాండ్లనడి యొత్తడితత్తడమయ్యెనెట్లొకో. 110

చ. అనియొకయింతసేపు వెత నందుచు నిక్కముఁగాంచి వారినొ
య్యనఁ దగుమన్ననంబిలిచి యయ్యలుమీరలు నిందునందుమా
కొనరిన నేఁడ్గడల్ తమకు నొప్పమిఁజైదముపుట్టె నోర్చి నా
మనవి యొకింత వీనులను మన్నఁనజేసి వినంగఁగోరెదన్. 111

క. ఇరువురు నొక్కతెఱంగునఁ
దెఱవంగోరితిరి తగని తీరొదవెం దా
పరమేల నోర్తు మీకి
ర్వరకిచ్చుట జగముదెగడు రోయకయెపుడున్. 112

సీ. పొద్దువంగడమునఁ బొడము రాబుడుతల
లోన వేడినయంత లోననదుగు
గదలక యివ్వని కట్టిడినింగికి
విరియనుమాటనీ. వినికిగాదె
మీకోర్కదీర్చుట మిగులడెందములోని
గడువంగరాని చొక్కంపుఁదలఁపు
గానసెల్లరుమెచ్చఁ గజఁంబు సమకూడ

నేనొక్కవిన్నపం బిత్తువినుము

గీ. కన్నియకుమెచ్చు నిర్వుర గన్నయంత
గలుగునెవ్వనిమీఁద మా కన్నె నతని
కిచ్చువాఁడ మెలంగక మెచ్చినాడు
కోర్కెదీర్చుటకే మిమ్ముఁ గోరినాఁడ. 113

గీ. వేఱెలిఁపక యారడి వెఱచినాడు
మదికిసంతసమొదవ ని మ్మాటకీరు
నొడఁబడంగఁదగుంగాదె యడుగులంటి
వేఁడితినటన్నఁ దపసులు విన్నఁబోయి. 114

మునీంద్రులమనోవ్యాకులత.

వ. ఒండొరులు తమడెందముల నిట్లని తలపోయఁదొడంగి రెట్లనిన. 115

ఉ. ఎక్కడిగోడువచ్చె నితఁ డేటికి నాజత నేగుదెంచె నే
నెక్కటిరాక తక్కితిని నీతలఁపూడనిబాడియయ్యె నిం
కెక్కడఁజొత్తుఁ గర్జమిపు డెవ్వరు లెస్సఁబొసంగఁజేయువా
రక్కట యేమిసేయఁదలఁ పయ్యెనొ చొమ్మిడికెట్టులోగదా. 116

సీ. ఇరకటంబునఁద్రోసి యేలిక చెడెఁగదా
కర్జమ్ము తలపెంత గాసియయ్యె
మమ్మునిర్వుర నొక్క మారుపీటలనుంచి
కన్నియరావించి కన్నతండ్రి
యిర్వురలో నీకు నెవ్వానిపైఁ దమి
గలుగునో పేర్కొ.గ వలయు ననిన
నొక్కనిఁగోరు నాజక్కవచనులఁడి
యారసి ననుఁజెందు కైనబలుపు

గీ. పడినచోనుంట నొండైన బ్రదుకుగలదె
యింతకొడబడకిమ్మను దేనిమొఱకుఁ
దనము తనమీఁద నిలుచునేమనఁగవచ్చు

నెమనఁగనౌనె నగుబాటు లింకనిజము. 117

ఉ. నూలిమి జాలిదూలి బతి మాలిననిత్తురె కన్నెనెందువీ
యేలికసింగ మబ్బురపు టెత్తుదలంచె నికెట్టులొక్కొ పో
యాలికి నాయెడన్ వలపు లగ్గలమాటకు వేఁడుకొందు జే
జేలనటంచు నుమ్మలికఁ జెందుచుఁ గందుచుఁ గుందుచున్ మదిన్. 118

గీ. ఎట్టకేలకు నోడబడి దిట్టతనము
మట్టుమల్లాడివిరియంప కట్టియలను
గుట్టుగెడపఁగ వలరాజురట్టడులకుఁ
బట్టులై లేచి జడదారి పుట్టులపుడు. 119

క. ఎదలందోఁచినదెద్దియొ
కుదిరికగల నేర్పుకలిమిఁ గూడిన ననదై
యొదవినసంబరమగ్గలి
కఁదడంబడ నోడయ పొద్దు గనిపల్కెరొగిన్. 120

ఉ. ఎల్లియవచ్చువార మెడ యించుకలేదిదినిక్కువంబు నీ
యుల్లము వేడ్కయే వలయు నొప్పితిమిప్పుడు పోయివత్తు మీ
వెల్లపనుల్పొసంగ మది కింపుగ వే సమకట్టగావలెన్
జల్లగనుండుమంచు దొర చందురుఁగన్గొని మేలుఁబల్కుచున్. 121

నారదపర్వతులుముకుందునిచెంత కేగుట.

క. నింగికయి మొగసియిర్వురు
సంగాతమురోసి విడువఁ జాలక యెడమో
ముంగదుర సోకుమూఁకల
గొంగంగనఁగోరి యతని కొలువున కేగెన్. 122

సీ. తెఱగంటితపసు ల త్తెఱవపై వలవంత
గుమిలివచ్చుట యెఱుంగుట మొగమ్ము
నవ్వుసందడిముగ్గ నాకొంపుజిగి బయల్
గాసిక మెఱుఁగమి గాకనిండు
కొలువునకే తగుతేవఁ బిలిపింప నెక్కటి

చనఁగోరియును లోన మినికిమినికి
జతగూడి లోలోనఁ జదురున సిరిగూడ
రాణింప బాసవాల్ రాయలెల్లఁ
గీ. దాలినుడులనెచ్చరింపఁ దో దోపులాడు
మందిపెల్లున సందీక మలయు గద్దె
చకచకల మేనినిగనిగల్ సన్నపలుపఁ
జెఱకువిల్తుని కన్నయ్యఁ జేరిరపుడు. 123

విష్ణుస్తవఘట్టము.

క. కనిదండనిలిచి కన్నులు
దనివోవం జేసి కేలు దమ్ముల జేజే
పెనురాయలయడుఁగులపై
మొనపి జొహారనుచుబత్తి ముసురుకొనంగన్. 124
వ. పొగడంజొచ్చిరిత్తెఱంగున. 125

దండకము.

జేజేలతేఁడా ! పరాకేల జేజేలఁ జేకొమ్ము వే కొమ్ముసంగుమ్మగాఁ జాపపై పాపరాయెమ్మెకాడెక్కు గుత్తింబులంబట్టు రాకాసిఁబో కార్చి, తారాకటంగ్రుస్సు వేల్పుంగమింగావఁగాఁ బాలవెల్లిం గడు ద్రచ్చుచోఁ గవ్వపుంగొండ మున్గంగ నంజాలు తాఁ బేలపై వీఁపునం దాల్చి యచ్చొప్పవెడల్ వెన్నచే వారలందన్ని, సంద్రంబు లాదొక్క టిన్ వెల్లివెట్టంగ నేలంతయుం జంకలోఁ జుట్టగాఁ జుట్టి పెన్ దిట్టఁడై పెట్టునీటన్ మునుంగన్ గడుందొడ్డయూా వెల్లడాల్పందిపై వాని మాయించి తొల్లింటి చందంబునన్ ముజ్జగంబుంచవే సామి సింగంబునన్ సామువజ్లెట్టిచందంబుగా నుక్కుగంబంబునంబుట్టి పెన్ సోకుఁ తేనిం బడందోఁచి నీవానిఁగాఁ బిల్లనింగావవే పెంచ వేయొక్క రాకాసిపై కిందుమీఁదెల్లఁగన్పింపరాకుండ నీమేను వేఁబొట్టిపారుండ వైగంద్రఁడగొడ్డంట ముయ్యేడుమాఱుల్ కసిన్ రాచగుంపెల్ల జక్కా డియన్నల్ల నేన్మద్వ్వలం జేయవే మున్నుమున్నిటి పెన్నిటి కడ్డమ్ముగాఁ

గట్టు గట్టించి వేవేలుఁ గురావంగడం బెన్నికం దుల్కఁజుల్కంగ
నాల్గారు మోముల్ గలుంగ బ్రుఁపుం బూచి కేనిం బడందోసి
యత్తె మ్మునిమహాసిరిందాల్చి యేలించవే యన్న ? పీడాకసంబంత
యిల్లాలి కేలూని రేలుంబనల్ నిందుసయ్యాటలన్ నీటువాటించవే
కట్రెత్రో నెయ్యముల్ సల్పి వేగొల్ల మాయించి నేలం దిరంబౌనటు
న్నిల్పవే మున్ను ముమ్మోటిదాదోటుబల్ రక్కసుల్ మింటికిన్ మంటికిన్
గొంటులైనంత బాఁబల్కఁదొవ్వల్ జెడంబాత్రముల్ పెక్కు వర్తించి
యయ్యాదువారిం గడందొక్కగాజొన్ని యక్కీడుసేన్ వారినీర్సేసి
బాబాపయిం జూపుడాల్జూపి యప్పంటి కప్పంటుమున్నైదువర్ సందు
లేకుండ కైలాటకాండ్రన్ వినం జూడలేకుండఁ జక్కాడి వాడింగ
నం జేతు పీసేతలే బాలిశీబొజ్జలో గాదెయున్నంతయున్ వెజ్జులై
యెల్లవారిన్ మదిన్ మేనిలో నం దెవుల్ మాన్ప నీవే నెరానమ్మికన్
దండగొన్నట్టి మాబోటులన్ వేలుగాఁ జూచుచున్నంటికిన్ లేదు
నీవారమైనాము మాబాములం బాపి కాపాడవే కల్మియిల్లాలిఁ
జేకొన్న మాకన్నతండ్రీ? నినుంగంటిమో తమ్మికంటీ ? మముంజూ
డు బంగారుముద్దుల్ల వేల్పా ? 126

గీ. అంజగవదండ మొక్క యిట్లనుచుఁ బొగడు
జడలవారల నెనరొల్క చనవుఁజిల్క
పసిఁడిపుట్టంపుసామి పెక్కఁ సపుఁదీపి
దొలుకు పలుకుల ననిచె కం దొవలనగుచు. 127

ఉ. ఎచ్చటనుండివచ్చితిరి యిచ్చట నిచ్చలు నిల్చువారలే
మిచ్చల నెందుఁబోతిరొ కా యెచ్చట నెచ్చట నేమిగంటిరో
ముచ్చటదీఱ మీకనిన ముమ్మరపున్ మదిమెచ్చువింత మా
కచ్చముగాఁగ దెల్పఁదగు నంచని పల్కిన వెన్నుతోడులన్. 128

శా. సామీ మీకనరాని దెద్ది జగముల్ సాకంగఁ జాల్పడ్డ నీ
కేమేమో యొకదొడ్డవింత వినఁగా నింపుట్టఁ జేయంగలా
మేమేమీ జడదొడ్డు సేయఁ దగన్ మేలయ్యె నయ్యారె చా

లామూమెప్పుబొసంగునొండువినుఁడె ల్లన్ విన్నవిం పఁగఁడున్. 129

గీ. కలదయోధ్యయనా(ప్రోలు కలిమిపట్టు
వెలయునం దంబరీషుండు వేయునోళ్ళఁ
బొగడ నెగడిన ఱేఁడు నీ పోల్కి వాఁడుఁ
పుడమిఁగావంగఁగలఁడెయ బ్బోటిబిరుదు. 130

క. ఆ తేనికి రే తేనికి
మాఱగు నెమ్మోము సొబగు మాటలు వలరే
వారువము లెయగు కూతురు
గారాబపుఁ జెయ్యులకును గని శ్రీమతినా. 131

క. పలుమాటలఁబని లేదిక
నలుమోముల వేల్పు సేఁత నాణెము మును పెం
దలవడ దిక లేదా చెలి
తలసేయనుటొప్పు మెప్పు దలకొనినచ్చో. 132

ఉ. అన్న వలా కయింగొనఁగ నాయితమై చనుదెంచె రాగుముల్
కన్నులపండువై పుడమి గన్పడుచున్నది యేను చూచు వే
డ్కన్నగుమోములంజని ప డంతిని గాంచితి మేమిచెల్వ నా
యన్నుహాయల్ మొయల్ విడుచు నట్టిమెఱుంగుసుమీ
నిజంబుగన్. 133

క. ఏమోదెల్పుటగాదిది
సామీ జడదారులకును జక్కఁ రవిలుచే
బాములుగల వాచెలిగొన
నోములుతొలుమేన నెవఁడు నోచెనొ తెలియన్ 134

వ. అనియివ్విధమునఁ నవ్వడుగులు నాటితమిగొమలు మిన్నులముతలఁపు నిలుపున మరులుగొలుపు సొలపునుడిసడిం దెలిసియుఁ దెలియని తెఱంగున బంగరు దువ్వలువతా ల్పిట్టనియె. 135

మ. కలవేయుబ్రమ లిట్టిపెందు నగరే కచ్చుల్ బిగంగట్టి యా
కలముల్ మెక్కుచు నిచ్చ డెందములు జిక్కంబట్టి లోఁగాంచున

యాల కిల్లాటకలుంగునే పడతిఘో య్యారంబుమెచ్చయ్యాడిన్
వలవంతల్ సరిదుయీజోడునగదా వారెండు నిల్లాదురే. 136

క. అనిగీటునఁబుచ్చిన త
చ్చనఁగాఁ దామాటుపజుచి సామీా యసడా
మనవిగల దనుచు వెన్నుని
యనువున నోలమునఁజేర్చి యల్లననగుచున్. 137

క. జగడపుమేతరి పడఁతికి
మగఁడ నగుదు ననుచుఁ దగవు మఱలితి వలరా
తొగయంపర కోరువ లే
కగడుం దావలమునైతి నయ్యా ? తాతా ? 138

మ. నగవుంగాఁదలపోసె దేమనమిడం గారాబమిం కెద్ది మె
ట్లగునో యావల నాపెతండ్రి చెలియా యండెందమందొప్పిదం
బుగ వక్కాణమొనర్చె నైన నోకలిమ్ముందార్చినా డీవెనా
కుఁగ నెట్లో వెరవేర్పరించుమని మ్రొక్కుల్దోడుగా వేడఁగన్. 139

క. చుట్టుంగైదువుజో దది
యెట్టోపలుకుమనఁ దపసి యట్లనియెను నే
నిట్టుండ నాకు జోడగు
గట్టుం బేరింటితపసి గానింగూడన్. 140

ఉ. గద్దియనుంచి యుర్వరను గాదిలికిన్ విరిదండయిచ్చి యా
యిద్దటిలోన నెవ్వరిప యిట్ వలపున్ననుదెల్పు మీాఁద నా
ముద్దియనాతనింగలిపి ముచ్చట దీర్పదలంచి నాదు వా
డొద్దిక పిన్నవాఁడు చెలి యొప్పిద మెట్లగునో పదంపడిన్. 141

క. ఏతెరవుబట్టిపోవుదు
నేతెఱుగున నోర్చువాఁడ నింటికినెదురన్
గోత్రిలవలె నుండఁజేయు వె
యాతపసిని యద్దుపడిరో నడుఁగులదండన్. 142

ఉ. అంతటవెన్నుఁడెత్తి తొడ లారసి యింతనసేల సీమదిం
సంతసమందఁజేతుమిక సందియమేటికి వానిగోత్రి గా
వింతును నమ్ముమంచు నర విన్ నెనరుట్టఁగఁబల్కి పంపఁ దా
నంతయునుబ్బి తెల్లజడ లయ్య చనెన్ ద్వారకల్లుడాటకన్. 143

గీ. ఒంటినున్నాడుగద తమ్మి కంటియిపుడె
విన్నవమ్ముఁజేసి కర్జమ్ము గన్నపిదపఁ
బోరుదిండికి దరమె యబ్బోటిఁ గొనఁగ
ననుచు ననిచినఁ దమి వెన్నునంటఁజేరి 144

సీ. కొండపేరిఁటి యూరు దిండి కెందమ్మిడా
ల్పిందునం దలదండ దండమిడుచు
కొండమెత్తినవాని యుండగోరిన పిన్న
కొండికవాని న న్నొండుకీడుఁ
జెందునేయుని కేలు రెండు నొక్కుఁడుగాఁగ
నుందులోనవిరాళిమెందుకొనఁగ
తండ్రిదేవర వీఁడు దుండగీడసక గ
స్పందునైతివి కోర్కి జండఁజేయు

గీ. నెండయును వెన్నెలను దాఁవి గుందులందు
గందులందును బనళించి యొందుబూయు
చెందులకు మాకుదగనిదా క్కుందుదవి తె
లెందు బోవుంగ బంగారు కొండతండ్రి! 145

చ. వుదమునిరాచయింట నొక బోటి కనుంగొనునాటినుండియున్
వెడవిలుతుండు వెంటఁబడి వెన్నున డుస్సిచనంగ నేయుపూ
బెడిదఁపుఁగోలలన్ బెగడి బెట్టు దొలంగి విరాళివెట్టలన్
నుడివడిచిక్క ధీసంగనుట మన్నలు నానయు నీగితింగడుక్. 146

క. లో వెలి నిండిన సామివి
గావున నీ తెలియునదియుఁ గలదే కావున

దేవరవని విన్నపముఁ
గావించితి నింతమీఁద గాఁగలదెటులో. 147

శా. గోరంజీఁకటిచోట దొడ్డపనిగా గొడ్డంట జీఱంగ నే
లాఁడొక్క తెఱంగుఁబన్నె నది చాలన్గూర్చెఁ బెన్గద్దియన్
బేరానమ్మఁగఁదీర్చి చిప్పకుడుపుం మీఁబంటునైనన్నును
గారాపుం జెలికింగనంబడుచి జో కన్ మెచ్చులేగోరుటన్. 148

క. కొన్నింట మిన్నసాదుం
గొన్నిగొనంబులను నతనిఁ గొనకొనికనిసన్
గన్నాకగుననితోచన్
గన్నవి విన్నయవి కొన్నికతలేఁగందున్. 149

సీ. పెద్దయూనది మొదల్పెద్దలకడనుంట
యాకలి దప్పుల కాఁగఁగనుట
యొంటిమై కొండల నుండి ప్రేగొందుట
మొండ వానల కోర్చి యిడుముగనమి
మైదువెట్టలవేడి కాగిమేన్మఱచుట
పాఁబల్కు గమిలోతుఁబాటుగనుట
యూర్పుగొప్పులలోన నునిచిబిగించుట
తాలేకనడయూడు తలఁపుఁగొనుట

గీ. మీకడాసినవాఁడౌట మిగులబలిమి
కలిమియబ్బోటి విరిదండ గట్టఁజూచు
నతనికుత్తుక నెక్కైన నంతమీఁద
లాతినైతిఁగదా యొగ్గులగ్గులందు. 150

క. మదిఁదెగువఁదలఁపముద్దియ
యొదవమి నాలేమ నిక్క మొండేల మరుం
డెదనాటిన విరికోలలు
కొదువ యునిచి బ్రదుకుతెరవు గొల్పునెయింకన్. 151

ఉ. కావున నన్నుఁగావ మది గల్గినయేని పడంతి యిర్వురన్
తీవిగనించి యొక్కని క డింది మగంటిమి మెచ్చి చేకొనం
గా వలపూనునప్పు డల కయ్యుఁపుఁదిండిని గొండముచ్చుగా
నీవొనరించితేనిఁ బను లెల్లనుదీఱుఁ దలంపుమట్లుగన్. 152

క. అనిపల్కు తపసిగని మోమున నగవొదవంగ సోకుమూకలగొంగం
డనియెనిదియెంత సేయుమునఁజనుసందియ మేలనీకు సంతస మొదవున్. 153

వ. అనియిత్తెఱంగునఁ దపసిదోయితలంపులొనఁగూర్చి వారి తెలియమికి
నబ్బురంబాదుచుఁ గడానివలువదాలుపు సెలవొసంగి యంపించెనని
చెప్పుటయు నవ్వాలికత తెఱంగెట్లులని యడుగుటయు. 154

ఆశ్వాసాంతము.

శా. కేలన్ముమ్మొనవాలు మేనఁ జిలువల్కెంపారు బారుం జడ
ల్లాలం పెంజరగండపెండెరము ము క్కన్నుల్ మొలన్ గారుబల్
డోలుం జంకనుజింకపిల్ల తలనేఱున్ వెల్లయూరేని బా
బాలేఁజాదురువంకయాదలయును ప్పున్ నెల్గుపిన్వేలుపా ! 155

ఆ. దుంతకొతుఁగెల్చి తుంటవిల్తునిగాల్చి
మిత్తినెత్తిమొత్తి సత్తినత్తి
కొండపిండిసేయు కొడుకుఁగుర్రనుగన్న
యేటిదాల్ప ! కొండవీటివేల్ప ! 156

భుజంగప్రయాతము.

కడానీమలన్ విల్లు గాఁబట్టిబట్టల్
కడల్ గాఁగఁ గార్చిచ్చు కన్నేయునీకుం
గడుం బున్నెముల్ చాల గాలేనిమమ్ముం
గడందోయియుంటెంతయ్యు కన్పట్టుదాల్పా. 157

చ. ఇదియపరంజిసొమ్ముపయి నింపుగఁగెంపులు జెక్కినట్టు లొ
ప్పిదముగ మింటితెర్వరులఁ బెద్దల నిద్దరఁ జెప్పుకబ్బమై
మొదవుల పాలతెమ్మలన ముచ్చటలంగల ముల్గుపాపయా
రదు లొనరించు సర్వమధురంబున రెండవవిన్నపంబగున్. 158

ఓమ్.

శ్రీ మద్ధనుమతే నమః.

సర్వమధురము.

మూఁడవవిన్నపము.

క. సిరిమగనికిఁ గందామర
విరికిన్ సుడివాలొసంగి వేల్పులకెల్లన్
దొరవై యెల్లెడ వెదకిన
దొరఁ జెప్పఁగరాని మొగులు తోఁకవసిగయ్యా ! 1

గీ. చిత్తగింపుము బాసవాల్ సింగములకు
నాల్గవకొలంపుఁగతల వి న్నాణియనియె
వేల్పుఁదపసులు పుడమికా. ఱ్వేరమునను
వలపుదలకొన వేవేగ వచ్చునెడల. 2

చ. తపసికిఁ గూఁతునిత్తునని తప్పనిమాటలవాఁడుగాన వ
చ్చఁపుమది నెల్లఱేఁడులకు సాటఁగఁబాచిన వారుసాములై
నెపమునఁగొండఱేగి రత నింగడు దొడ్డగఁ గొండతెంచి ని
క్కఁపుదమిఁ బెండిలింగనఁగఁ గ్రందుగనిల్చిరి పీటనయ్యెడన్. 3

ఉ. అనుపుల ంలకించి చెలి యక్కట వేయెలమావి తోఁటలోఁ
దేనియకాల్వవెంట మిడిదేరిన క్రపపనంటపొళ్ళపెం

దీనియుబవ్వళించి మది దిట్టతనంబొకయింతలేక లో
నూనిన జాలిదూలి యయ యేమొ కతలే వెతలాయె నంచొగీ. 4

ఉ. రమ్మనిచీరితిం దమితి రమ్మనిచేరితి రావదేమి నే
రమ్మనిదూరితిన్ గనిక రమ్మనికోరితి నింతయేల బీ
రమ్మనిగేరితిన్ వెతక రమ్మనిదారితిఁ గూడదింతవే
రమ్మనిపోరితిన్ బెడస రమ్ముగఁ జెల్వుఁడు మోసపుచ్చెఁగా. 5

క. నేనొక్కటఁదలఁచినచోఁ
దానొక్కటిఁదలఁచి జాలి దలకొలిపి దమిం
బూనక గట్టడితనమున్
మానక వెన్నుండు నన్ను మఱచెనొకట్టా. 6

ఉ. తల్లియుఁ దండ్రియున్ మఱవఁ దాపయుకూర్పఁగఁ గూర్చి యార్చి నా
యుల్లము తల్లడింప మరుఁ డూరట కన్నడనీక పూసెల
ల్లొల్లగవింప బెగ్గడిలి కూయిడ నోయనఁడాయె నీయెడం
గల్లరిచిల్కదాడి వడి గాడుపు వేడిరహించె నెట్టకో. 7

మ. కలికీ ? నాకతివేల్పు నవ్వుమొగము గన్నాఱఁగన్గొంచు గా
గిళులంజొక్కుచు మోవిమానికము చక్కంగాన్కగానిచ్చి చే
క్కులయద్దంబులునిల్పి డెందమునఁ గోర్కుల్ తీ గెపాకింగ న
వ్వలరేచిల్వలచివ్వనందుముకి నె వ్వాందవ్వలన్ మారగన్ 8

శా. చుట్టుంగైదువువేల్పుతోఁగలసి యం చుట్రొమ్ముఁయుగా గిబ్బచ
న్గట్టల్నా ట్టులుదేఱఁ గౌగిలిడి యుల్కుల్వొ లె వేడుక్కలన్
గుట్టుల్మా పెడు చిల్కఁగోయిలలయుక్కున్వాడి యున్ మాన్పియు
పుట్టం జేయుచు రేబవల్తెరిపి లేకుండంగ భోగింపనే. 9

చ. సవతియటంచులచ్చి కడు సందియమందఁగ నేల బంగరుం
దివియలకంబముల్ని లిపి తిన్నె పంబం దనునిల్పి పూన్చుచున్
సవరణసేయుచుండనొకొ సామినసుంగయువట్టు యింటికిం
గవగొనిపోవునంత వెను కాలిడి బేలతనమ్ముఁగందు నే. 10

ఉ. లచ్చికిఁదోడఁబుట్టువు చ లమ్మున నన్నిటు వేచెనంచు నే
నొచ్చెనుజూపి చూపరుని యోర్వమి పాలుగ సేతునే తమిం
బచ్చ విల్తుతండ్రికిఁ బట్టిన పున్నమపొద్దునుండి నే
నచ్చఁపుబత్తి సల్పనొకొ యాతనికిం బొరపుట్టసేతునే. 11

ఉ. పేదతలంపులట్లు మది బెట్టిన నాదుతలంపులెల్ల వ
మ్మై దజిఁ బట్టకుండునొకొ మాటలికేటికి నెట్టులైనఁ దా
సాదులపాలిపెద్ద గని సామియనాపలు కేలచెల్లు నీ
పైదలి పైఁదలిర్చుతమి పట్టుగనిల్పక యేలమానెడిన్. 12

ఉ. గోనెల గాదెలం గొలుచు గూర్చుచి కెట్టుల పిట్టలందు రో
నూనుచు సిర్వారుం జెలువు నోలముఁ బట్టఁగఁ జేసి రయ్యయో
యేను నెలంతనైనఁ దన కెల్లది కొల్లలెసంగనీక పే
రానగుదిర్చి కాపురఁపు టందిక కేలికి నందఁ జేయునే. 13

చ. సిలువులఁ బెట్టఁగాఁ దలఁపుఁ జేరిచి లేఁజిగురాకు బాకు పూ
టలుఁగులు తేటిమూఁక లెల యంచులు కోయిలలీగు తన్నియున్
వెలితియొకింత లేక వెడ విల్తుఁడు గూర్చి గలంపఁ జొచ్చె నా
తలఁపౌనగూడుచోఁ దనకుఁ దల్లినిగాన తలంచఁ డేలకో. 14

చ. చెలుల నెఱుఁగనీక మదిఁ జేర్చియావలవంత సన్ననై
గలఁ దలిదండ్రులుం గనరు గానకడంగనదంట యేల యా
వ్వలమురిదాల్పెఱుంగఁ డన వచ్చునెయుల్ల దిగాంచువారు నా
తలసిన యేనిరాఁడె వలవంతకు మేరకలుంగు ఛట్లొకో. 15

సఖుల సంభాషణములు.

చ. అసితలపోఁతలం బొగులు నయ్యెడ నచ్చెలులింత మేడలో
గనుగొన కింత నంతఁజిలు కంబలికిం చెడుచోట నంచకుం
జనవున నాట నేర్చునెడఁ జయ్యన రోసియుఁ గాన కచ్చటన్
ముతునడయాడు మెచ్చనుట మొల్లమితో నెలమావితోటకున్. 16

క. పెల్లువనే తెంచి చెలుల్
మల్లియలం బోడిగనిన మావుల కేవన్

మొల్లలనల్లినపాదలం
దెల్లనునారయుచుఁ దెలవఁదెరవుల్గనుచున్. 17

వ. వారలు తమలోఁ దామిట్లనుకొనిరి. 18

ఉ. ఎన్నఁడునొంటిమైఁ బడఁతి యిట్టుల దాఁ బఱతేఱ దేమొకో
విన్నఁదనంబుపుట్టెనొకొ విన్నటగోలెను పాఱువారిపా
లన్నునుదంట్రిదోర్తియునని లజ్జపయింబడి చుట్టఁబోలుఁగా
కున్నఁ గడింది చెదములఁ గూల్కొనునే యిఁక వేయునేటికిన్. 19

ఉ. వింతగదమ్మ తండ్రియిటు వెఱ్ఱిమదిందలపోసి యిమ్మనా
నంతటిలోన నట్టజడ లాతనికిచ్చుట యోర్చరాదు స్త్రీ
యింతియటమ్మ మించుకస డెంచు నొయారిగదా బలారెయొం
తెంతలులేరు రాకొమరు లీపుడమింగనఁదప్పఁజూచెఁగా. 20

ఉ. రానననేమినల్వమది రాఁగలిగించినచేతయిట్లుపై
రాననఁబోణివార్తియిటు రాకతమేమికఁ బెక్కులాడఁగా
రాననుఁబెంచియామనువు రాజటుసేయుటకాన వెన్నెకా
గానఁగనుంగొనన్వలసెఁ గా మనకేటికిఁ గంటిపుట్టువుల్. 21

మ. సరిరాచట్టమురోయఁ బుట్టఁపుగముల్స న్నన్నగం దల్లి దా
సరిగన్నందుకు జంగమెత్తుకొని దాఁ జన్నందుకున్ సాటి యీ
వెరవంచున్మదినొవ్వ నిట్టెనడిగా వించెంబువ్రంబోడి ము
న్నురహిం జేసిన నోముబల్మిమెటులో నో కాదో నాకేటికిన్. 22

క. అని గుజగుజలాడుచుఁ జెలు
లెనసియిదేమమ్మ ? యొంటి నిచ్చటఁ జేరం
బనియేమి యీఁదువిన్నం
తన మాపయివచ్చెఁగాదె తలఁపిటులేలా. 23

ఉ. గడ్డమైన న్నము పీడఁజాల విదియే కర్జంబుగాఁదోఁచి యీ
యడవిం దోడుఁదలంప కొర్తువయయో యారాటపుం జేతకై
వడిసేయందగదమ్మ మాచెలుముల స్వామ్మెచనంజాతు రే
పడఁతీ ! పెండిలిడాసె సంబరముఁ జె ప్పన్వచ్చినామిమ్ములన్. 24

గీ. బొమ్మదేవరతో సుద్ది పొసఁగునంత
తపసికిఁజొప్పడియెఁ దండ్రి తడవులేమ
ఎన్నినోములునోఁచితో యిట్టిదేవ
రంతవారలఁజేపట్టె దట్లువలదె. 25

క. నానుడివిని వినమియకా
యానుడులాలించి డెంద మందుఁ జిలువరా
పానుపుదొరపైతనమది
నూనుట వెలిఁగామిఁ దెలివి యూల్కొనియంతన్. 26

ఉ. కన్నులకింపునింపు నెక గద్దెటిరాజిలుకం దటాలునం
గన్నమొద ల్తలంపువిడఁ గానకయే యడియాసదానిబ
ట్టన్నలిరేగి గొజ్జగుల ధాకల పోఁకల వెంటనంటి పో
వన్నుదప్పరించి యెటు దాఁటెను చేపడదేమిసేయుదున్. 27

గీ. అలసి చెమ్మటలూరి మేనల్లనల్ల
సొగయనీచల్వచెంగల్వ సొలపు వలపుఁ
దెమ్మెరలదోఁగుచును లోని యుమ్మలికలఁ
బాయకిట్లున్నదానన ప్పలుకుఁబలికె. 28

శ్రీమతివిష్ణునిగూర్చిచింతించుట.

ఉ. దిగ్గునలేచి నెచ్చెలులు తియ్యనిమాటలఁదేల్చుచున్నడ
జగ్గులువెల్లగారునెక సక్కములాడఁగ మేడలోనికిం
వెగ్గలమావిరాళి నెక వేసటగామరుబెట్టునెజ్జమే
నొగ్గి తలంపు కట్టిచెలి యొద్దనపాయకనిల్పిదిట్టయై. 29

గీ. ఏనుతలపొండుఁదలఁచిన నీవువేఱ
తలఁపుఁజేర్చితె నీకెగ్గి తెలియరాని
దింకవెఱపేల నొక్కండు జంకుఁగొనిన
తీరునేయనితెగువమైఁ దెలివిగొలిపి. 30

సీ. తగుదమ్మికంటికిఁ తలఁపునమ్మినవారిఁ
జెడఁజూచుటయుఁగాదె విడనిగోపము

తనపల్కులందయా తగవుకత్తెకిఁ దెల్పె
వినమెమే పెద్దలు విననివారు
నీటిలో మునిఁగిన నేలలో దూఱిన
నడవులఁబడ్డ మి న్నులముకొనిన
కనలగ్గలంబైనఁ గడలిలో దూఱిన
వెలవెలబాఱిన వేఱుత్రోవ!

గీ. బట్టికనుఁ దేజిపైనెక్కి పరువులిడిన
విడుతునేయింక నూరుపుల్విడుతుగాక
తనదుసొమ్ముగనొడలిట్లు దాచిదాచి
యొరులకొసఁగెడి వెట్టినా కొదవుకట్లు.

క. ఎఱుఁగుదుని న్నెప్పంటికి
మఱతున్నె వేతలవాలుఱక్కి మాటలనెంతో
మఱఁగించికూడ ముట్టిన
నరమకబలుబొమ్మసారె వైతివిగాదే. ౮౧

చ. ఇదివఱకేమియయ్యె నిక నింతటనేమియుఁ జేయకుండువో
కదయనుకొంకుమీఁదఁ గొఱ గాదిదె డెందము దెల్పెదానన
న్నెదగదియించి నేలుకొన వేనియుఁ బుట్టువు లెన్నియేని ని
త్తైదఁ దుదకీవె చేర్గడగఁ దీర్చెద నోర్చెద మీఁదియాసలన్. ౮౨

మగనియెడ మాటగెలువని
మగువల్ బ్రతుకెంత ప్రైసి మాలినదోకొ
మగువయొకసత్తెసీకుం
దగుచొట్టునఁగట్టివేసి తగుపనిఁ జేసెన్. ౮౩

సీ. సరివారునగుదుర న్వాఱపుమున్నె లేదు
సాటిఁజూచిననీకు సాటిగలదె
చుట్టముల్వినిరేని జుల్కనేతురటంచు
నున్నదే చుట్టమౌ చొక్కఁదుగలఁ

చెలికాండ్రఁగన్నమ చ్చికఁబోవునందుమే
నీతోడనెయ్యంబు నెఱపనేవఁడు
కూడియాడెడువారు కొఱఁతసేతురటంచు
నందుమే నినుఁగూడి యాడనెవ్వఁ
గీ. డిరుగువారలెవ్వ రెచ్చోటనుందువు
పేరుపెంపుగలదె పెద్దలనిన
మూలనొదిగియుండు వేలబేలనుబట్టి
యాటలాడడెంద మయ్యొనొక్కొ. 35
మ. తగవే నీవనికూర్మిఁజెందిన నెలం తంబట్టిపాలార్చగాఁ
దగదే డగ్గఱిదీసి డాసివలవం తిందొల్సి చేపట్టినా
నగుబాళ్లను నీకగాకనొరులం దాటెట్లు వేయేలయీ
యగడుంబాపక మాని తేని యుసురే లామానునిప్పట్టునన్. 36
క. కొమిరెలసేచుటయిదె నీ
కొమరునియెడఁగనుట మాకు గురుతయ్యెను తె
ల్లముగాదె గర్జములు తమ
తమపుట్టినచోటుగొనకు తప్పటుగలదే. 37
ఆ. పెఱుఁగువారలెవ్వ రేనాడొ యేయూరొ
తలఁచరాదుమదికి తండతేటు
యుంటిగాకపింతెయుల్లమూనెడొను
మోసపోతినరుపెమొద్దియాలకుఁ 38
వ. అనియేలినవానిఁ దెగడునడువున నిక్కంబుమాటలాడి దిటంబుదెచ్చు
కొని లేచి సెజ్జపయింగూరుచుండి పడిపనుల నెపంబుననుడుగరఁపుఁగ
త్తియలంబోనఁబనిచి గొజ్జంగివిరులదోయిళ్ల దనకునెదురఁగడల్కొను
తఱిగట్టుదారిచి త్రపుస్తనవల్లి దండంబులొనికి జ్జొనిపి యందుదామర
రేకులపఱుపునం దలపోయుచు పొంపునందలుప్పుల నెలగొల్పుటనువుఁజొ
ప్పడంజేయందలంచి వేవేలపుట్టువులొందియైనఁబుట్టువాలుఁడాలుపున
కిల్లాలనై చిగురులంబోలు నాపాదయుగంబులకడ్డిలంతుగాక యనుసంత
లోన. 39

చ. చెలి మోహాసేయిటు మేలువాడనయివి చ్చేతు న్నినుంగోరి నా
తలపెట్టుంటయొఱుఁగవే కడిఁడివిం తంఁజూపనేఁబన్నితి
న్దలిదంఁడ్రుల్లఱపించు సేఁతవలన న్గజ్జంబుగాభోద ద
ర్వ్యాలనేఁగల్గఁ గొఱంతలేలనుచునార్పు ల్నింగి మోహింయించినన్. 40

ఆ. కన్నుఁదోగల నగవు గ్రక్కునెమ్మోముచే
సామిదిట మొసంగ సందియంబు
వలవదనుచు బోటి వలయు సేతలతోడి
చెలులఁగూడియాడి మెలఁగుచుండె. 41

ఉ. అంతట వేలుపుందపసు లంచల నెక్కుడువానితండ్రి గో
రంతయుఁ గోర్కికిం గొఱత యందక యుండఁగఁ జేసె నింక నా
పంతముఁ జెల్లె సీపడియెఁ బైదలి పైఁ దలిరాకు బాకు వా
డెంతయు నన్ను నోర్వఁగలఁ డే బ్రదుకొందు సిరుల్ ఫొసంగ నా. 42

గీ. నలువ వ్రాఁతకు సడ్డంబు గలదె యొందు
ముదిసి ముప్పాననిటువంటి ముగుదనంటు
నంటు నా పాలి సొమ్ము యైనది యపాయ
మునను గల్గమికడమయై మొన సెఁగాని. 43

ఉ. నేమము పెల్లునం గద గ నింగను పేదయ యట్ల యేను మా
సామి యెడంగరంచి కనుఁ జక్కని రాచపడంతిఁ గొంటకీ
డేమియు లేక యెల్లపను లిచ్చకువచ్చినయట్ల యైనఁబో
రామిదలంప కిత్తపసి రామల కోపక యందని ల్చెదన్. 44

ఇచ్చెదనంచు డంబడిమ తెవ్వరు బూచులవంటివారికే
మిచ్చుటయంచు నడ్డపలు కెత్తినఁదప్పనె తత్తరించఁడే
యిచ్చెదనన్నచో మఱచి యెల్లియటుంటని మించెన త్తఱి
న్గచ్చియవింతలంచు నను కొందురు ఱేఁడులపట్లనెల్లరున్. 45

ఉ. మంచియెనొప్పులైనఁ దన మచ్చెఱుఁగండొకొ రేడు పట్టిసా
పిఁచెమి నీకునాకుమసి పెల్లగునట్లటు లేలకల్గురా

యంచలమేలుబంతి పలు కాఁడుట తప్పుట లేదెటుంగనే
కొంచపువాఁడనే దపసి కొండకు నిల్తు తలంపులానుకో. 46

గీ. కలఁడు నాపాలిదయ్యంబు గట్టుదారి
యనుచు వేడ్కఁ నయోధ్య నం తంతఁజేరి
వీటుసంబరముగఁ గొంత నాటుతమిని
నారయుచుఁ బెండ్లియొడికంబు లగుటఁబొంగి. 47

వ. వచ్చుచున్న యెడ. 48

ఉ. రావరువుల్లి చేత మడు రాకపుడాయెకిమీని కేర్పడ
న్నావినిపింప సంతసముఁ గన్పడఁ దానెదురేగి వారలం
జేవఁదలిర్చు బత్తిమెయిఁ జేగవ యాదలఁజేర్చి మ్రొక్కి మ
త్తావెలిగారులందిడి జతల్గొనుబూరలుబూరటిల్లగన్.

ఉ. అచ్చర గుంపులం దెగడు నాటల పాటల నాగవాసముల్
హెచ్చరికమ్ముఁ జూపఁగఁ బయింబడి చూపఱు మూక లొత్తఁగో
నచ్చెరుపాటు తోరపు టొయారులు మేడలనెక్కి చూడఁగా
నొచ్చెములేని బత్తిమెయి నెయ్యన దోడుకవచ్చి యిర్వురన్. 50

గీ. ఏనుఁగులడించి తపసుల నిరుగడలను
నింతులు నివాళులిడ నంత నంతిపురికి
దోడుకొనివచ్చి యపరంజి గూఁగుగట్టె
మేలు రాచెక్కఁడపు గద్దె మీఁదనునిచి. 51

మ. మగఱాలం బలుకెంపుమొత్తముల డంబౌ పచ్చఱాగుంపున
న్జిగజంపౌరవణంపు సొంపు సొగసె చ్చన్నేనులందీర్చి గొ
జ్జఁగినీటం గలపంబలంది మిగులన్ సన్నంపుఁ బుట్టంబులో
ప్పఁగఁగట్టించి కుదిర్చెఁ బెండ్లికొడుకుల్ప్పోల్మేలిసింగారముల్. 52

గీ. జడల నూడల మట్టుల సాటిమీటి
మేనితొడవులఁ బొంగట్టు మిసిమిమినుసిమి
కళుకుబూదుల ముక్కంటి గట్టుసెట్టి
చాయనలరిరి తనుపారు జడలవారు. 53

సీ. ఎటుల దాపరమయ్యె నింతికీకాపురం
బెట్టినోములు నోచి తేపడంతి?
బహుగు లెచ్చటనుండి పట్టుకవచ్చిరో
యింతకట్టడి తేని నెఱుఁగమెచట
యీతల్లి తానోర్చు కెట్లొకో కన్నులు
తెరువని కూనకీ తెల్లవాడమె
యడవిఁగాసిన వెన్నె లయ్యెనీపె మొగూర
మయ్యెకతో నలువ వ్రాయనిదిగలదె
గీ. యనుచు నంతిపురంబు వారంద ఱదల
ననుకొనని వారు లేరు లే రైరియపుడు
పంటనవలామగండు లోఁ గంటిగించు
ననుచు బయలు పడంగ నీ రైరిగాని. 54
గీ. అలగాపరి మొదలు గా నందఱాదు,
బోసఁగు పెండిలి ముచ్చట ల్కాసకేవినుట
కోర్చకుండిరిగాని తీ రొప్పఁగనునె
గాఁగలుగు సేత యెవ్వారు గానరేరి. 55

అంతఃపురకాంతలు శ్రీమతినలంకరించుట.

క. రేచందమామయానతిఁ
దోచానలు రాచపట్టిఁ దోడ్కొని కసటు
ల్దోచిన మగటాగద్దియ
పైచక్కఁగనిల్పి మేల్మి పళ్లెరములతో. 56
శా. మెచ్చుంబాటలతో నివాళులిడి పేర్మిం బచ్చబాల్యాల్బట్టల
న్నచ్చుంగుప్పరో ? నీవ్రువిచ్చులుసిరి న్నల్వొంది నీచెల్వుతో
నిచ్చంగూడిమటంచు నించి ముదిమెం బెచ్చుగ ముత్తైదువు
ల్వెచ్చంగాచిన కిమ్మనూనియ మరుల్ నిండారఁగాఁదన్నుచున్. 57
క. తలయంటి పసపుఁబొల్ల
న్నలుగిడి పన్నీటముంచి నలిసన్నపుఁడు

వడియూఁగ్చి ముసుఁగిడి
ాగబాగిచి చిక్కు వదలించికురుల్. 58
ఏల గబ్బి పాలిండ్లగరువంబు
ఘూలకొత్తి బిగింపు మొనయఁజేసి
పంపు ముం గొంగు జీరాడంగ
ఏరిగంచుకోక మే నొరయగట్టి
జరి బాబు వలెవాటు సారించి
ిండిళ్లకవ బాజు బందులునిచి
ఁదెలు నాను గంటలుమొలనూలు
ేర్చుక్క బేసరి చెలువమర్చి
బులబలుసరు లొమ్దలుగాఁగ
క్రులఁదొడిగి తా రుల్లములను
ఘున నొగులుచు నున్నకన్నె
దయ్యొ వెన్నని మాటకలిమి. 59
ఁ తళతళలన్
యుముల నిగ్గు భాటునఁ జెలి తా
ఖ తనమగనికిఁ
గాల్బిసుకు ననెడు పొలుపుందెలిపెన్. 60
ంగిణీనాఁ
జాజుదీర్చిఁ జక్కఁగ గందం
దండలిడి నె
గైసేసి దండఁ జేతికియిడఁగఁ. 61
బూసి ర్ఘురాల్న బయలికి నేతెంచి
కనిల్చిన మించు బొదయునంగ
గడలి మి న్నొరసి తళుక్కను
ంటవిల్కాని కై దువయునంగ

కట్టిపూయుచుఁ దీర్చి పెట్టిపూన్చిననాటి
మెచ్చైన పండువు లచ్చియనఁగ
పటికంపుబెత్తుఁజే పట్టి నేలగనంగ
నడతెంచు చదువుల పడఁతియనఁగ
గీ. నీటియిఱుబాసి తడియార్చి నిండదిద్ది
తండ్రిచెంగటకేతెంచు తఱి పడంతి
మోముపున్నమ నలచంద మామనోము
గోమునఁజెలంగెఁ బూచిన కొమ్మఁబోలి. 62
ఉ. కన్నులపండువై దుసిలి కాఱుమెఱుంగున జాలువారి లేఁ
జన్నులఁ బైటయోరసిలఁ జందురుకావిరుమాలు కేలదూ
ల న్నడసొంపులంచలకు లాలలుఁబాడఁగఁ బాఱుతెంచి దా
మున్నుగ వేల్పుటయ్యలకు మ్రొక్కి తనంతనఁ దండ్రియొద్దకున్. 63

అంబరీషుఁడు తనకూతురిని నీమునీంద్రు లిరువురలో
నొకరిని వరించుమనిచెప్పుట.

క. వచ్చినకూఁతుంగని తే
డచ్చికబుచ్చికలఁదెల్పి యమ్మా నీపెం
పెచ్చెన్ దొసఁగులువిచ్చెన్
మెచ్చెన్నీపాలివేల్పు మేలెట్టిదొకో. 64
సీ. నీనోనంబులలోని నేవళంబెల్లను
నెల్లవారికిఁ దేట తెల్లముగను
తొలుపుట్టువులఁజేయు పలునోముపంటల
కలిమికొంగున మూట గట్టుటకును
మావంగడంపు రాచ మానిసులొనరించు
పున్నెంపుగుంపులు ప్రోదిగాంచ
తపసులిర్వురఁగోనఁ దడయక నీడెంద
మేయయ్యపైవ్రాలి మొసకమెసఁగు

గీ. నవ్వాలంతికి నిన్నిత్తు ననితలంచి
యున్నవాఁడను నీకోర్కెఁ గన్నపిదప
నీదుచేవిరిదండ యీ నీదుమెచ్చు
తపసి మెడనిల్పి మ్రొక్కుమీ తల్లి యనిన. 65

సీ. ఇన్ని యేడులు పెంచి యీబీద బాపల
పాలవై చెదవె నీపట్టి ననదు
నేలనేలెడు రాచ నెలకూనలకు నాకుఁ
దగువారిఁగూర్చదే తండ్రి యనదు
అడవిగాసిన వెన్నె లయ్యెఁగా నామేని
యందంబు తలిదండ్రు లార? యనదు
ఈవ్రాఁత నొసట నీ వేమని వ్రాసితే
హా బమ్మదేవర యనుచు ననదు

గీ. దిట్టఁదనమేమి సొబగేమి తెల్వియేమి
తాల్మియేమి రవంతైనఁ దగ్గనీదు
డెందమా పక్కిడాల్వేల్పు నంద దవిలి
వదలకుండెడి కతన నవ్వాలుఁగంటి. 66

సీ. వలమురిదాల్పు నా వలనఁ గాపరియయ్యె
ననుఁ గోరికొనునంచు నారదుండు
బంగారుతగటు దుప్పటిసామి గలుగంగఁ
బంతమిాగితినంచుఁ బర్వతుండు
పచ్చవిల్తునితండ్రి పట్టుగట్టిగఁ గల్గఁ
గోచయేటికటంచు రాచపట్టి
[illegible]కోక కట్టు లిత్తునట్టులు వేఱ
మోమోట యేలంచు మామమామ

గీ. చూచెదము దోయియందురా చూలివెనని
కత్తలిరుదండ వేయునో యనుచు ననుచుఁ
గూర్మిఁ బ్రేరేచ నెల్లారు. గూఁడియాడఁ

బాగడపుపుదండఁ జేఁబూని పూవుఁబోణి. 67

సీ. తనపంపు మదిలోనఁ దగనిడంచును బిడ్డ
కొంకునోయని తండ్రి కొదువవిడువ
మదికెఁబట్టనిది యీ మనువంచుఁ దండ్రిపై
నలుగునోయని తల్లి యళుకువిడువ
కూడియాడెడుబోంట్లు కోడిగమ్ములుసేయఁ
దలవంపులౌనన్న తలఁపువిడువ
తపసిపెండిలిరోసి తాను దానను నన్ను
నలమునన్ తేఁడుల యాసవిడువ

గీ. నందియలుఘల్లనంగ నొయ్యారమెంచుఁ
దపసిగుండెలుఝల్లనఁ దరసియిచ్చు
నెల్లపాటుల దీవనల్ ఘల్లురనఁగఁ
గదలెఁజనుఁ వ్రేగునను మొగ్గి గద్దెడిగ్గి. 68

ఉ. ఎక్కడినుండిజోడుబడె నీబలుదయ్యమటంచు నొండొరుల్
పుక్కిటిబంటిగాఁ గనలు పొంగులువాఱఁగ వేల్పుఁ... కుదిం
డ్లక్కునఁ బూవుటెత్తు చెలి యప్పనసేయుట యెప్పుడోకదా
చక్కరవింటివాని యెక సక్కెములాడుట యెప్పుడోకదా. 69

క. జేజేచల్లనిదేవరఁ
జేజేలఁ మేలుబంతి సిరిమగఁడుకలం
డీజతనంబీడేర్పఁడె
యీజడదారికి నటంచు నిర్వురుఁదలఁపన్. 70

గీ. రాచిలుకకత్తలానిపై రహిఁ జెలంగు
మరుగొలుపు లచ్చిపోలిక మగువనగుమొ
గమ్ముతో గమ్మరనెడు గం దమ్మువలపు
పుడమిసరియెద్దిలేదను పొలుపుదెలుప. 71

సీ. తలిదండ్రు లిరుగడ నలమికైదండగా
నేనుఁగుదోయినా నెలమి నడువ

నెచ్చెలుల్ మచ్చికల్ నెఱపుచు సందీక
తెఱగంటి తెఱవల తెఱఁగుఁ జూప
నగఁకుల్కునకు బెళ్కు జడచిల్కు విరికళ్కు
బెరసి చూపరుల కబ్బురము నెఱప
తొలఁగని డెందంపు నిలుకడ బాసవాల్
సాములగఱచు ముచ్చటలఁ దెలుప
గీ. మెల్లమెల్లన రాయంచ లెల్ల నడుఁగుఁ
దమ్ములకు నాసగొలుప నత్తఱిని గన్న
వేల్పుఁదపసులపై నించువింటివాని
సత్తియో నాఁగఁ బఱతెంచెఁ జక్కటికిని. 72
చ. ఎదురుగ నేగి చేతివిరి యెత్తు పయింబడి కేలుసాచి నే
నెదగదియింతునో వెఱువ నేటికి నీపని చక్కఁ జేతున
న్నదిసిరి చెల్మికాఁడు మది నానఁడొ యేమగుఁ దేమిసేతు నె
య్యదికడ యొందుఁ జొత్తుమని యారటముల్ తపసుల్ పడంపడన్. 73
క. అరుదెంచి చూపఱెప్పని
యరుదరుదన గలువకంటి యత్తపసులపై
విరిసిన తొవవిరిసోనల
పరుసన దనచికిలిచూపుఁ బఱపుచునంతన్. 74
శ్రీమతీ తాపసులఁజూచి భయంపడి పరుగెత్తి తలుపువేసికొనుట.
ఉ. కెవ్వన కేకవేసి కను క్రేవల ఝల్లున సోనజాఱ జేఁ
డవ్వయుఁ బట్టినన్నిలక హాయనుచుం బరువెత్తి తోడచిల్
చివ్వనవచ్చు నెచ్చెలులఁ జేరకయుండఁగఁ దల్పుమూసి య
జ్జవ్వని కౌనుదూలఁ జెడ సందరతందరఁ జేరి యూర్చుచున్. 75
క. వలిగాలిఁ గదలుతీవియ
పొలుపున మేనెల్ల వడఁకఁ బొలతులు బిలువం
బలుకక తలుపుం దెఱవక
సొలపున నటమటముఁ జెంది సొగయుచు మదిలోన్. 76

శా. ఏమీ తల్లియుఁ దండ్రియుం దెలియరే యిం కేరు గన్గొంట లే
దేమో రక్కసిసేతబోలె మది కెంతే బీతుపుట్టెన్ సకి
యీమేలంబున కెద్దియో మొదలు మున్నెన్నండు నీవింతగ
న్నామే వింటిమె యెంతయల్లరికి న న్నాతావు నేనైతినే. 77

క. తల్లీ ? యీయారడిబని
కుల్లంబెట్టయ్యె నెట్టు లోర్చితిపుట్టన్
గల్లరిపాల్సేసి తెయని
ఝల్లన తనగుండెలవియ జంకుచునంతన్. 78

ఉ. సోరనగండ్లజూచు నిలు చూరులమర్వులుజూచు పంజరాల్
గీరెడు చిల్క చప్పుడులఁ గెవ్వన నుల్కిపడున్ నిదుర్వబోం
గార నెడల్ సలింప గలు గల్లను నందెలమ్రోఁతకల్కితో
ల్కాఱుమెఱుంగుఁ బైటతుదగప్పుచుఁగన్నులుమూయునయ్యెడన్. 79

క. వలుపబెళప్పెళలందెల ఝళఝళ మొలనూలిగంట ఝణఝణ కేలం
గలసరిపణీల ఘణఘణయలజడిరాయంచకట్టు లైత్రోఁచెగఁదా. 80.

అంబరీషుఁడుతలుపుఁదీయించికూఁతురినిభయపడుటకుఁగారణమునడుగుట.

ఉ. అయ్యెడ రాణివాసముల యార్పులకుం దెరపీని కూఁతుపైఁ
దియ్యదనంబు ముంచికొని తెప్పలకున్ వసబోకయున్న క
న్నయ్య ఝకీన లేచి యక టాయిదియేమొకొ వింతబుట్టె నం
చొయ్యన బిడ్డయున్నయిలు నోలపువాకిటనిల్చి యిట్లనున్. 81

అమ్మా ? కడుపుననునుఁగ
న్నమ్మా ? నీమోముఁజూడ నైతినయేఁన్
వమ్మానాపుట్టువు రా
వమ్మా ? తలుపింకఁదెఱ్ఱు మమ్మా ? కొమ్మా. 82

ఉ. ఏటికిబుట్టెఁ దాదరిటు లిందఱము న్నినుఁ జుట్టియుండ ము
న్నీటితోలంకు పైఁబడిన నింగియొఱంగిన గట్టుడొల్లి
బూటకదమ్మ నాయొడలు బూటకమై జడదారియుందముల
చీటలువాఱఁ గీడొదవు విన్నదనమ్ములు మానుతల్లిరో. 83

శా. మున్నెప్పంటికి నిట్టిపాటులుననున్ ముట్టంగఁ గొల్వంగఁ గ
న్గొన్నం బున్నెముగూర్చరాహొ నినుఁగ న్గోరో కనుంగొన్న నా
డెన్నం డిత్తెఱఁగేమెఱుంగవు గదా యాక్రొత్త తేలమ్మ నా
కన్ను ల్విన్గనకేమి చీకుబలె నా గా బిడ్డ నాపుట్టువున్. 84

క. తెలియమి లేదెయ్యెడలన్
గలనైనం జెఱుపునడక గానని నీకీ
నలువురు మెచ్చఁ జైదం
బలవడె నీమదికినింత యలజడి మేలే. 85

చ. తపసులకిచ్చినాఁడ నిను తందరనొందిన దప్పదీనడ
ల్నెపములుగాఁ దలంపొదవె నేనియుఁ దిట్టుదు రట్టులైన నే
మపుఁ బాడవెల్ల్రుంగు గడ మల్బడవింతయు నిన్నుఁబట్టి యే
వపుసడివచ్చు నెల్లరును వందిరి నీతలఁజుట్టి చూడరే. 86

ఆ. అన్నియట్లుండనిమ్ము మా యమ్మనేఁడు
నిన్నుగననేని యూరుపు ల్నెలవుదప్పు
దిటముతోవచ్చి వాకిలిఁ దెఱవుమమ్మ
యంతయడ్డైనఁ దీర్పనా యదియసుమ్ము. 87

ఉ. కొండయుఁబోలెఁ దండ్రిబుస గొట్టుచుఁ జీదుచుఁ గేకవేయఁగా
గొండొకసేపుసైపక స కుల్తనయొద్దన లేమి తానెలో
నిండినబీతిఁ గన్దెఱువ నేరక సైగన యెట్టకేలకున్
జెండనదూకి తల్పుదెసఁ జేరి గడెన్ గడెలోన నూడ్చుటన్. 88

గీ. తలుపుదెఱచుటయునను దండ్రి దరసిదండ
దండచేదోయిడైవ్రాలి బెండుబొమ్మ
వడువునను పోలియుంట నెవ్వరికిఁ దెలియ
వసముకాదయ్యె నీవింత వలదె కొంత. 89

ఉ. చిక్కులువడ్డముంగురులు చెమ్మటఁదోగునొడల్కడుంగెడ
ల్ద్రొక్కినచుక్కబొట్టు వల రుల్వీడిదోరముచిక్క నెత్తులుం

జిక్కఁగఁ గాటుకంటికలఁ జీరలువాఱెడు కంటినీటితో
నక్కనకంటి మేన్మఱచు నట్టి యొయారినిఁ గూఁతుఁగాంచుచున్. 90

క. అడలుచుఁ దలిదండ్రులు లో
జడదారులు మెచ్చుకొనని సైగయటంచు
న్నెడతలఁపుగదురుటుడుగుచు
వెడవెడఁ గన్నీరులురుల వేగిరపడుచున్. 91

శా. పన్నీరుల్జిలికించి చెక్కులను గ్రంపంబొత్తి పీచోపులన్
సన్నంపున్వలిదెమ్మెరల్నినిచి చే సన్న న్నెదర్వాపుచు
న్నన్నందోయి చెఱంగులన్దుడుచుచు న్గారాబుకూఁతుం గటా
నిన్నెంతారడిపెట్టినారముగదే నేడిట్లువూతల్లిరో. 92

మ. అనుచుం జక్కెరలొల్కుపల్కులనునెయ్యంబాఱనొయ్యొయ్యన
న్ననుపుంజూపుచు సేదదేఱిచి మము న్గన్గొమ్ము నీకింతగా
బనిలేదీవెతఁబొంద నెందు కయి గుప్పల్గూలి బీతిల్లియుం
తన రాపుట్టులు నెగ్గడిల్లుదురె వింతల్గావె యీచైదముల్. 93

శ్రీమతి తండ్రికిఁ దనభయకారణము నెఱింగించుట.

క. ఎందుకువెఱచితి వీవెఱఁ
పెందుకునూల్కొంటి వింత యేటికినాతో
నిందఱము వినఁగ నుడువుమ
నందెరవయుఁ గన్నులెత్తి నర్మిలిగనుచున్. 94

గీ. ఏమిదెలుపుదుఁదండ్రి న న్నింతయగుడు
పఱచెదవటంచునెఱుగక పట్లచాల
మోసమందితి నన్నల్వఁ జేసినట్టి
యెడరు తానొంద కెవ్వారి కిడఁగవచ్చు. 95

సీ. నేలయేలెడురాచ. నెలలుబొజ్జలనిండఁ
గనరొకో కూతుండ్రఁ గన్నమొదలు
నెల్లారు నల్లారు నెత్తిముద్దాడంగఁ
బెంచరో రొమ్ముపైఁ బెట్టుకొనరొ

నిలువెల్ల బంగారు నిండసొమ్ములుపెట్టి
కుదువంగఁ గట్టంగఁ గూర్చరొకొక్కా
ఈడువచ్చినయంత నిచ్చరాకొమరుల
కెలుచూఱగాఁ బెండ్లి యొలమిఁగనరొ
గీ. నిన్నుఁబోలెడికట్టడి విన్నఁగన్న
నేఁడెకా దెప్పఁటికి లేని వాఁడ కాఁడె
రాచపట్టులఁబోలి గా రానన్నుఁ
బెంచినందుకు మేలు గా న్పించెనయ్య. 96
క. కొమరులఁ గూఁతుల నెల్లరఁ
దమతమకర్జముల వలయు తఱిఁగూర్తురుపైఁ
గమలిన దెమలిన వారల
యమరిక కొఁదులకు లేని దనుటదినిజమే. 97
క. కడుపొడవు విరుగుటకునను
వడువయ్యెఁ గారవంబు వలదనిననునన్
విడువమి నిలువుగనెత్తుట
పడఁద్రోయుటకయ్యెఁ జాలు పట్టుట్కవఁగన్. 98
ఉ. తెచ్చెదరాచబిడ్డలను దీరుల సౌరుల వింతవారిగా
మెచ్చెదొ వారి వారి బలి మిం గలిమిన్ మదినాటి సొమ్ముగా
నిచ్చెదనన్న వానికని యేఁగడునాసగొనంగ నిచ్చలో
రచ్చల వెట్టిసేయుటకు ఱట్టడితండ్రివైతి వేమనన్. 99
గీ. చికిలికత్తులు వీనులఁ జెరవినట్లు
మారుపల్కుల గుండియల్ గీరుకొనుచు
నీలగఱచుచు కౌఁగిలి యొడలనీని
కూఁతుతో కొఁడుపల్కె బెల్లుఱుచుకడిమి. 100
ఉ. ఈవెఱపేలఁబుట్టె నను నిట్టుల దూఱఁబనేమి యొన్నఁడున్
నావలనం బొరల్ గలవె నావెలియూరుపు నీవసుమ్ము నీ
నీవఱకున్ మదిం దెలియ నీవికనైనఁ గలంత దెల్పు మం
తో వెతఁ దెచ్చుకొంటివది తోడుతరెట్టిగ నన్నుఁ బ్రేల్చెడిన్. 101

క. బేలతనమ్మునసన్నీ
జాలింబెట్టెదవె దెల్పు జరిగినకర్జం
బేలాతీర్చెదనని వే
వేలతెఱంగునను బుజ్జ వించినయంతన్. 102

క. అయ్యా? జడలయ్యల నొక
యయ్యకు విరిదండవేయు మంటివి యదిసి
గ్గయ్యెడు నేలానొకే
ముయ్యాగఁబలె కోతికొండ ముచ్చులుసుమ్మా. 103

ఉ. గద్దఱిసేఁత పైదమికి కట్టఁగఁజూచెదు మిట్టగుడ్డలున్
దొడ్డచెవుల్ చిటుల్బొమలు దొడ్డమెడ ల్కడుసోగకోరలున్
పెద్దగనంబడంబడుచు బెల్కురి యూరుపుదాచుపందనై
తద్దయుఁ దందరం బయలు దారితి బిల్చినబల్కునఙ్కనన్. 104

క. కలవలపెట్టకతొలఁగుం
డిలుతలుపుబిగించుకొందు నిందుననుచున
వ్వాలఁదిఝరిలుననిలుసార
కలవారలనిలిపి తండ్రిగది యంజనుచున్. 105

ఉ. వేదురుబుట్టినట్టు కను వేదురుగొంటివి యేటిమాటల
మ్మా దొరలిండ్ల నిట్టివెర కగ్గముసేఁతురటమ్మ? నెమ్మదిం
గాదననేల నట్టియెడ గట్టిగ దిట్టదనంబు నూనఁగా
రాదొకొ సింగము ల్పులులు రావె హజారములందువింతలే. 106

ఉ. ఊరడుమా వెఱందలఁగి యొక్కటిదెల్పెద బండ్లసందుచూ
వారలుకోపదారులయి వంచెడువారలుగాఁదలంపు నీ
వారయఁజాలమింబొడమి నట్టిదొసంగిది కంటిదయ్యో మా
కారడిరాకమున్నె పడ యందగువారలమేలిదీవనల్. 107

క. లేలెమ్మొతడవుసేయం
బోలకు సిగ్గను నెపంబుఁబుట్టించెద వి
శ్లైలనుచు నొడయువేడిన
యాలోఁదలపొంచుగలిగె యతివకునిటులన్. 108

స్వయం వరవైచిత్ర్యము.

ఉ. ఏలినవాఁడు కట్టిచెలి యేటికి యీ వెఱయుంచుఁ దొల్లి నా
జాలిదొలంగఁ జేసె నిటు సైగగనంగనతండుసేయు నా
మేలిదినిక్కువంబనుచు మెల్లనఁదండ్రిబుజమ్ము కొప్పనన్
గేలిడిలేచి నెచ్చెలు లొ గిం గయిసేయ నొడల్ గడల్కొనన్ 109

చ. జవజవలాడుకొను చిఱు జంటల గంటల యొడ్డణంబుతో
కవకవలాడు నంచగమి క్రమ్మఁగ నొయ్యన నందెమోఁతతో
రవరవలాడు నెమ్మొమగ తాల మెఱుఁగు మెఱుఁగురంగుతోఁ
దొవచెలికాని రేకబలె దొంగలి చూపుల వచ్చునంతలో. 110

సీ. మామమామయొనర్చు మంతనమ్మునఁగదా
మెలఁతచేపడునట్టి మేలుగనుట
కోఁతియంచనిగదా కొండముచ్చనిగదా
చేలగావున బోటి చేలుపోక
బుజ్జగించగలండు బోటినివ్వఁగలండు
మాటుదప్పనివారి మేటి తోడు
కర్జంబు కడమయె క్కడిది యింకిటమీఁద
నొనగూఁడె నెల్లయు నొక్కసారి

గీ. కలువకంటినిజూడని గడియయొండె
పెక్కువేలేండ్లుగాఁదోచె నిక్కమిందు
గలదువేల్పంచునుండిరి గానితమకు
సేయుసేఁతకుఁగాఁగల్గు చేటుగనరు. 111

గీ. పరుపుషయి నల్లివాఱిన పగిదినిచటఁ
దనకునీజోడిగోడేల దాపరించె
వేలుపులపెద్ద యీపాపల్లె వెడగటంచుఁ
దలచుచుం డిరియొండొరుల్ తపసులచట. 112

శా. వచ్చెం బచ్చనివింటివానిసిరి శేవం జేర్మరాశింపఁగా
హెచ్చైపట్టపుటేనుఁగొక్కయన హా యీ మజ్జగంబొ చేలగా

నచ్చంబౌ నెలమావి లేఁజిగురుటాకమ్మో యనం జూపఱుల్
మెచ్చం బోఁటి పసిండిబొమ్మకునడ ల్మెకొన్న చందంబునన్. 113

క. అపరంజిగొలుసులనిడెదు
నెపమునననిరుచక్కి పైఁడిణేపట్టులనొ
య్యఁపుఁబొన్కిఁ దల్లిదండ్రులు
నెపమునఁబట్టంగవచ్చె నెలతుకయంతన్. 114

ఉ. పూచెడుతంగెడుం బునికి పుచ్చకొనంగదయప్పడంతినిం
జూచినయంత డెందములుచూఱలువోయిన పాటుటయ్యలుం
జూచినయంత బోటుమది చూఱలుబుచ్చిరి కోతిమూకచే
నీచపుగొండ్రముచ్చుకరణిం దురపిల్లఁగఁజేసిడాసినన్. 115

ఉ. తందరనొండి నెచ్చెలుల దండల నండల నీగిపోవు క
న్నిందలపోసి దద్దియల నిద్దఁపుఁదెల్వుల వేల్పుఁబెద్దనై
నందెగడంగడంగిపాద నంజెలువొందెడు బాసవాల్గవం
జందమునెంచి యబ్బురము సందడి గొల్పఁగ నెమ్మనంబులన్. 116

సీ. తపసులంచనుమాట నెఫమకానికవంగ
వీరురాచందంపు వారుగారె
గట్టువాయితనమ్ము గడుసునేఁతలటన్న
జోలియేలుంగఁడీ బేలగోల
కల్లగాదిది బోటి యుల్లంబుచొప్పు వి
ద్దయు భీతిగొనిపొందెఁ ధవాతవాలను
బడుపల్కులందీఱ దొడయడింకిటనేమి
సేయంగగలఁడోచూ చెదమకాని

గీ. రద్దిసేయకుఁడిటుజూడ రాచవారు
వీడుజడదారులిటుజూడ వెలతుమేము
నేమినుడువంగఁదోఁచది దేమివింత
యోయటంచును జూపఱు లున్నయంత. 117

చ. కసరుచు బుజ్జగించుచును గట్టిగఁజేతులఁబట్టి యయ్యయో
నసిచెడి గుట్టుబెల్లగిలి ఝంకగనేమిక్షతంబొ వేల్పుల

న్నొసపరిబట్టదీసినను నోర్వక మాటుకుఁబోవఁ దంద్రితా
విసువుచు నిల్పిపల్కెఁ జెలి వేఁడిడిసేఁతలు మానుమంచు వేగిన్. 118

క. పెద్దలు తపసులు గావున
గద్దఱిసేఁతలకుఁ దగవు గాదని యెంతో
పొద్దుచెవినాటఁ జెప్పిన
ముద్దియ వెఱచుచునుతంద్రి మొగమైపల్కెన్. 119

క. కోఁతోకఁడు కొండ్రముచ్చొకఁ
డే తెఱఁగున నుడివెదింత యెఱుఁగమిఁగలదే
కోతికిని కొండ్రముచ్చుకుఁ
గూఁతుంగూర్చెదవె యిట్టి గొడవేటికనన్ 120

చ. ఉసురుసురంచు నేలమగఁ డూరటనొందక గూఁతుఁజూచుఁ దా
విసువక వారిఁజూచు నిది వేల్పులసేఁతయటంచు నెంచు సం
తసమువఁ గూఁతుదార్చు వెర తందరమొందిన చాటు శేర్చు వా
వసబడనీనిబన్నమని వారక యూరక యుండునంతలో. 121

ఉ. ఏరికిఁగానరాక చెలి కేలినవాఁడగు వెన్నుఁడెన్నితో
వేలమరుల్మరుల్గొలుపు వెన్నడివచ్చినవ న్నిరుల్లొన్నన
ల్లారగ బాసవాళ్లె నడి కందువకన్నులవిందొనర్పఁబా
గారెడు గుబ్బలుబ్బి గరు పాఱఁగఁదేరగఁజూచి నెమ్మదిన్. 122

క. నీవానను వలపించితి
నీవా వెరవకుమటంటి నీవానాకై
వేవిచ్చేసితివనిమది
గావించె జోహారు లేదు గడనీవమచున్. 123

ఆ. అసదు సగవుమెలాము వందు మొల్కలు వారఁ
బసిఁడివలువదాల్పి పడతిఁజూచి
విరులదండ నాదు నెడదయొదఁదార్చు
మనుచుఁ గనులసైగ నానతిచ్చె. 124

మ. వెరపేపెట్టులఁబట్టెనో తలఁపులే పొటూ జెరంబాటెనో
తఱితీపిచ్చులఁజేరెనో తెగువలే దారింగడుంధాత్రిక్యనో

గరువం బెంత నిగారమెండ గలయం గట్టాయతం బెంత చూ
పరకుం జూడఁగ గ్రొత్తవింతచిగురిం పంజొచ్చెనయ్యింతికిన్. 125

శ్రీమతి విష్ణుమూర్తి కంఠంబునఁబుష్పహారంబు నలంకరించుదునని
తండ్రితో వచించుట.

సీ. పుడమిమెచ్చఁగఁ గూఁతు నిడివేల్పుఁదపసికిఁ
బెండ్లిచేసెదనన్న బింకముడిగి
తపసులిర్వురు గోప ధారులు తనునేమి
దిట్టుదురోయను దిటముఁబాసి
తొలుపుట్టువునఁజేయు దోసగునతనపట్టి
కేమిగామోయని యేపుగరగి
తనసాటివారిలోఁ దలవంపులాయెఁగాఁ
దనసేతననిచాలఁదహతహపడి
గీ. తొఱుఁగులఁగనఁగొనరోసి చేరోలగమునఁ
జెక్కుటకుఁగేలునెక్కొల్పి జేవురించు
మోముతోనున్న తండ్రికై మొనసిదండఁ
జిలుకగద్దియనుండి యచ్చేడెపలికె. 126
శా. అన్నా? యేటికలంతవందురిల యొండైనంగనుంగొన్నగూఁ
తున్నాయట్టులఁరోఁతసేఁతలకుఁ దోడ్తోలనుగావింతురే
మన్నంజాలదె యింటనీకగుచునే మాటాడఁజాలన్ బళా
కన్నాకైతివిరాగుమింబొగడుపో గా యిట్టివా పెండిలుల్. 127
క. కావుననీక్షేఁజెల్పెద
నావిన్నపమాలకింపు నగుటకునిరవా
యీవెడఁగులతగులములకు
దేవలువడునన్నుఁగూర్చదే వినుమెల్లన్. 128
క. ఈయడవిఁదిరుగుడులనడు
మై యొడయఁడొకఁడుగలఁడు మరుగన్నయటుల్
పాయముతగియున్నదినే
నాయనకుంబూవుదండ యుప్పనసేతున్. 129

సీ. నగుమోము పున్నమ నాటిచందురుబోలు
కన్నులు తమ్ములొ క్కటయనమ్మ
నిలువుటద్దమ్ము నె న్నికసేయుచెక్కిళ్లు
చూపువాడిమి చెప్పిచూపరాదు
తొడదోయియేనుంగు తొండంబులనుగేరు
గినియమోఁకాళ్లతోఁ గేలిపొడవు
తలఁపుమెయ్యారంబుఁ దలపించుఁగదయొమ్మ
జడిపించుఁ జీఁకటి జాయకురులు
గీ. నిడుపుగుత్తుక చివురులే యడుగులొడలు
నల్లగలువలసిరినాడు నుల్లసములు
మాయురే యిట్టిసొగసరి మఱిగలండె
పూనియాతని కేనిత్తుఁ బూవుఁబొత్తు. 130
సీ. పచ్చరాముసలివా పసిఁడిపోవులడాలు
తలిరుమై యొరపుతోఁ దారసింప
మగఱాల కడియంబు నిగనిగ ల్మోనవ్రేళ్ల
యుంగ్రంబు తళతళ లోరసింప
బొడుపుగుబ్బలిమీఁది పొద్దునా నొదల
నెమ్మె మేల్బంతి యంఁ దమ్ములీన
మానికంబులుగూర్చి రాణించుముత్తియం
బులుపేరులొండొండఁ గలయఁబెనఁగ
గీ. గండపెండేరమొనకాల నిండుఁరవల
చక్కగములనుబట్టిను చుక్కమసఁగఁ
జూడఁబడియాఱుగలవేండ్లు సొబగువింత
పూనివానికి నేనిత్తుఁ బూవుఁబొత్తు. 131
సీ. అపరంజినీట పట్టఁపుఁగంగుఱెపరెపల్
తొలిమజ్జపైమెఱుం గులయనంగ
నడునింగివెలుఁగు బు స్నముల జాబిల్లినా
బొజ్జపైఁబలికంబు పొరలువెట్ట

నిడుదకస్తురిదీర్పు నిలువుబొట్టుపటీరంగు
మరునలపేట్కొంబు మార్కొనంగఁ
నెమ్మనికలపంబు నిగ్గుసంజలుచద
ల్పొకుకట్టుటన్నాఁ బసదలిర్పఁ

గీ. గ్రొత్తహురుమంజిముత్తెంపు గుచ్చుగచ్చు
లెచ్చగరుములుసురియతో నిరియఁజుట్టి
కేలికొనగోటమీసముల్ గేరునతఁడు
పూనివానికినేనిత్తుఁ బూవుబెత్తు. 132

చ. జిగిబిగితళ్కు కుల్కులను జెక్కుడుచూపు పిసాళిసంకెలల్
దగిలిచి నిట్టు నట్టు గద లక్ మెదలక్ వసపోము గూర్చి పే
ర్చి గరువపున్వగన్నగవు జెన్నగు నెమ్మొగమిచ్చి యాసదా
ల్కఁగ మది నాపయిక్ నిలుపు లంగలిగించెడు వానిఁజూడుమీ 133

శా. ఈతండల్లుఁడుగాఁగ వేయొకనిపై యేలామదింగూర్తు వా
రోతల్మానుమటంచు బిడ్డపలుకన్ రోయంగ మోమెత్తి నీ
వీతండాతఁడటంచుఁ బల్కెదతఁడే డీయంచు లేకున్నచో
నోతల్లీ ? కడువేదురైతివిక నెట్లో యంచుఁ బ్రేడంతటన్. 134

ఆ. మునుపువేల్పుదపసు లనునవ్వుబలుచుట
వారినడుమవింత వాడుగలుగు
ననుట రెండుకల్ల లగుట కూఁతురివెఱ్ఱి
గాదలంచి తాఁడు కలఁతమాని. 135

క. నీయిచ్చనడుగనేటికి
వేయుము విరిదండయనుచు వెడమాటయకా
నాయెడసుమాళమున తాఁ
డాయమతోఁబలుక వలపు భుగ్గలములుగా. 136

శ్రీమతి కృష్ణునకుఁబూదండ వేయుట.

ఉ. నాయెడనుంచుదండయని నారదుఁడాసఁగొనంగ నంతలో
నాయెడనంచుఁ బర్వతుఁడు నర్మిలిఁగన్గిరుపంగ మించుమిం

చోయనఁ జైటగుబ్బగవ యోరసిల న్నడలంచపిందురా
రోయన బోటివేల్పులోకా హాయాయన వెన్నునిఁబూన్చ
దండచేన్. 137

క. తెరగంటిమాన్పినికోమ్మల
విరిసోనలుగురిసె దెసలు వెలుఁగొందేఁ జదల్
గిరిగొనువేలుపుఁదెరవల
యరిమురియాటలును బాట లలరెఁదరుచై. 138

చ. కలకలనవ్వులన్ దెసలు గప్పెను నబ్రఁపుపల్కు పిన్నెద
ల్చెలులు నెలంతఁజుట్టుకొని చెల్వునిఁజూపుమటన్న కోడిగం
బులు బలుమిక్కుటంబయి గు బుల్గొని జేఁదులు రాణివాసముల్
గలయఁగవచ్చి కౌగిళులఁగన్నియ నొప్పఁగఁజేర్చిరియ్యరన్. 139

శా. ఎట్టెట్టా ననుపీడి వేల్పోకనిపై నిచ్చల్ దువాళించునే
యుట్టెముంచుటగాంచి యింకోకఁడు మా యీసందునంబొందునే
పుట్టుంగోలకు నీపెకీవెరపులన్ బుట్టింప నెవ్వాఁడు మా
గుట్టుల్లం బెడబాపి వేల్పొకనికిం గూర్పంగలాడోకటా. 140

గా. మాకీసైరక ఉఁడుచేసిన నెకుం భైత్రోఁచె నిక్కంబుగన్
గాకున్నన్ మఱివేఱయొక్కరుఁడు రా గల్గెన్నె కో కన్గొనన్
రాకిచ్చోఁ జెలియిచ్చుదండగొని కోరంజూచునోయంచుఁ జీ
క్కాకై యత్తపసుల్ బయల్పడుచు జో కన్గద్దియన్ డిగ్గుచున్. 141

కన్నియవుగాన నిటువంటి గడుసుదనము
లెవ్వియెఱుఁగమి మామాట లిచ్చగించి
తెలుపుమొక్కటి నీచేతి యలరుదండ
గొనినవానికి నేమేమి గుఱుతులనిన. 142

క్ష. వెన్నునియానతిం దపసి వేకురు వేసములూడి పోవుట
న్గన్నియనిల్చి తెల్పెఁదట కాపడి చెల్వునిఁగాంచి మెచ్చి రా
కన్నులవానగొల్పు తెలి గన్నులు తామరలేకులట్లు కే
ళున్నమచందమామసరి పోలిక నెమ్మొగమేమి తెల్పుదున్. 143

గీ. కానుతలలెన్నియన్ననొక్కటియటన్న
నెన్నిచేతులటన్న రెం డన్నఁదపసు
లిట్టిబొంకులుపుట్టించి యెలమిఁగూర్చి
యెవ్వఁడో యబ్బుకొనెబోటి నసితలంచి. 144

ఉ. మందుల మంతరంబులను మాంత్రికుల వేఱుల కన్నుగట్టుల
న్నొందెడబాసి మొక్కఁడఁపు బొంకొనరించెడిరక్కసుండొకం
డెందులనుండివచ్చెనొకొ యిచ్చట మమ్మిటుమోసపెట్టి వా
డెందులదారెనో కలిగ నేనియుఁగన్పడకేలయుండెడిన్. 145

ఆ. మామమామదక్కమఱియొక్కఁడెవ్వఁడీ
మంతనంబుగనఁడు మాటలేల
రెండుచేతులగుట నుండదాతనియెడ
దోసమెవ్వఁడొక్కొ మోసపఱచె. 146

...* తాపసులు రాజునుశపించి చనుట. *...

ఉ. ఇంతకువచ్చె ఱేఁడుమన కిన్నిటఁబన్నముతెచ్చినాఁడితం
డింతటినిక్కువంబుగలఁ డేమఱిమోసముదెచ్చుకొంటిమీ
దొంతరమెమ్మొలేలనుచుఁ ద్రోయుచుఁ జయ్యన నిట్టిత్రోళ్ళుమ
న్మొంతలు కట్టలుం గొని క నుంగవనిప్పులురాల జేనితో. 147

క. ఓరీనీవింత సతా
సారివి మాయెఱుకలేదె చనునే దోసగుల్
గారించక నీయెఱుకయుఁ
దీరుంగాతయని తెనిఁ దిట్టిరియలుకన్. 148

సీ. నలువనిద్దురబోవ నల్లెడల్ గెడపెడు
ముస్నీటపొంగునా ముసరికొనుచు
తనగొంగలనుబట్టి దండించదం డెత్తు
నిరులమన్నిడనాఁ దెరలుగ్రమ్మి
పగవానికీడ్చు బందుగుండగునంచు
మొనయురక్కసులునా మూఁగికొనుచు

* * * * * * * * * * * *

గీ. దెసలుపీటలువాఱ నా కసముపగులఁ
గ్రుంపమీామను నచుమెల్లఁ గ్రమ్ముకొనుచుఁ
పాఱుతపసులు పెనుత్రెట్టు మారులేక
వచ్చె నెకిమీానిమది తెల్వి విచ్చిచనఁగ. 149

క. గడగడవడఁకుచు నాఁడే
డపుగులఁబడి పోవఁ దాల్మినాఁగక తపసుల్
వ్రీడిముడితో జడముడివిడ
నడవులఁబడి వెడలిచనిరి నందఱు బెదరన్. 150

చ. పిలిచినఁ బల్కఁడయ్యెఁ గను వేదురు జెందెఁ జలించె డెందమున్
గొలువెఱుఁగండు మేనిసొబగుం గనఁ డెవ్వరిపంపు లేదు లో
వెలిదెలియండు దప్పియును వేసటయుం గడుపంట మానెయీ
కలిజగదారి త్రెట్టు తను గ్రమ్మిననగ్గడె తేఁడునంతలో. 151

శాపవిమోచనమునకై విష్ణువు చక్రమును బ్రయోగించుట.

సీ. మిచ్చిచ్చు నొకసారి మొనసి మంటలు గ్రమ్మి
దెస లేర్చు దరిగొని దిగిమొనసనఁగ
గట్టువిల్లునిచిచ్చు కంటవెల్వడు వెగ్గ
లంపుమంటలపోటు గుంపనంగ
పెక్కుటెక్కలుగట్టి పిడుగుమొత్తంబులు
పుడమియెల్లనుగాల్ప వెడలెననఁగ
బాపఱే వేనోళ్లబయలు వెల్వడివచ్చు
విసపుఁగార్చిచ్చు వెక్కసమనంగ

గీ. నింట వెన్నుని సెలవుచే నుంటదపసి
త్రెట్టు నడపంగ వెడలిన దైసలునద్రువఁ
బెక్కువేల్పొద్దులొకటియై యొక్కమొగిని
యడరె నాఁ జట్టువాల్మింట నలుముకొనియె. 152

క. వెన్నునికైదువ తాఁ బోడ
గన్నంతనె తేజివిడిచి కనుబఱచెమవా

బన్నముల తపసులిచ్చిన
చెన్నటిపిట్టలమిఁకొనుచుఁ జెడియడవులలో. 153

శా. చుట్టుం గైదువ వెంటనంటఁ దనకె చ్చోఁ జేరరాకున్న యు
త్తిట్టెంతోఁ పడిఁ దమ్ముఁ జేరెననిభీతిఁ బాఱు నప్పాఱులన్
చుట్టుంజుట్టుక పోవనీక బెనఁగన్ జుట్టున్ మెయింజుట్టి వే
న్వొట్టుం దాలక బాఱుచూపసురెయున్ వెన్నంటెఁ బైగాల్పుచున్. 154

ఉ. ముందరఁగానడిమ్మరులు మోసముమోసమటంచుఁ బాఱ వెం
టందమతిట్టు వెట్టనిగుడన్ వెను వెంటనె తమ్మికంటిచే
చిందముజోదుజూడమది చిందర దందర నొందనందులుం
గొందులుదూఱి రెండునిల గూడక చాలవెడంగు చెయ్యులన్. 155

ఉ. ఎన్నఁడులేని పెండ్లి మన మేటికిఁ గోరితి మిట్టిదాటము
న్నెన్నఁడెఱుంగమైతి మెటులెల్లరకుంగలదో కొ యిట్టిపా
టెన్నఁడుగాన మెచ్చటికి నేమనిపోవుద మింతయయ్యు ని
క్కన్నియ యాసలో విడదు గానిమనంగను టెట్లుగల్గునో. 156

వ. అనియిట్లెఱుంగుసంధలపోయుచుఁ బుడమినలుగడలంగల కానల గట్టు
లం జెట్టుల సంద్రంబుల వానిలో వంకగడ్డల దొడ్డలగు వారి యుండల
దండలం జేరిన నుండనీక వెన్నంటున బ్బెడదదోయికోపాటించి నేలక్రిం
దుదూఱి నింగికినెగసి యిదిమొదలా కసిగడవ ద్రొక్కమనియును న
చ్చోటిపేరునుడువమనియు బెండిలియనుమాటతలంపమనియు నెయ్య
ంబునెడల నెదురుజెడం గీడుదలంపమనియును నొడయలయంగళ్ల కుం
జారమనియును బడంతులమొగంజూపఁ బఱపుమనియు మఱియుంగొ
న్నిగొన్ని నుడువుచు నడలుచు వేసరుచుం దిట్టుచు వేల్పులందూఱుచు
బాఱుచుం జారమరుంగు లేక నేను వేవేంబొంకొలఁది బడలుపడిదిరుగు
చు నిడుములం బడుచుండ. 157

...* అంబరీషుని నొదుట విష్ణువు సాక్షాత్కరించుట. *...

ఉ. ఇచ్చట నేడు తెప్పిరిలి యిప్పట తెల్వినెసంగునంతలోఁ
బచ్చనివిల్తుతండ్రి యొగి బ్రాటానర్గెం చెనునాల్గుచేతులం,

దచ్చెరువైనకైదువల నాయతమౌ పరువుళ్లగుఱ్ఱపుత్తో
బచ్చులతోనివీపునయి పట్టియొసంగిన పూవుదండతో 158

గీ. అట్టుగనుపట్టు తమిదొట్టి చుట్టువాలు
జోదువలజుట్టి కేల్మోడ్చి పాదుకొనిన
బత్తిమెయిబూన్చి నాఁడు ఖలికెఁ దేనె
వానలురులఁగ నెమ్మోము వంచికొనుచు. 159

ఉ. నీకడగంటిచూపుకొన నిల్చుట గీడుదొలంగినాఁడ నా
రేకబయల్పడెం దనసితోఁదులగొంటుతనంబుదూలె నా
జోకలవారలంబొగడు చొక్కముగాంచితినంచు వేడుచుం
జేకొని కూఁతుసప్పనము చేసెను కాళ్ళవతమ్మికంటికిన్. 160

క. కడఁగనిననెనరువిడిబడి
జడిగొనఁ గెంగేలువట్టి చానందొడపై
నిడికొని చెక్కులుదువ్వుచు
నుడివెం గటివేల్పు తేని నొగులుడుగంగన్.

ఉ. అల్లుఁడనైతి సందియము నందఁబనేమికనీదుసేఁత నా
యుల్లముజల్లనయ్యెఁ జెలి యొప్పులుమెప్పినరుం జెనఁటులై
చొల్లఁదినోటవేల్పుఁదరు స్వజ్ఞెసిరింతియకాని నీవుమే
తల్లెడఁగొల్లగొంటివిఁక యెద్దితలుంపొనగూర్తుఁబల్కుదిన్. 161

క. ఇదినిజమని తనకౌగిటఁ
గదియించిపడంతినొసఁగి గారింపుము నెఁ
మ్మదిఁ బెండిలి తడవేటికి
నొదవెన్ నీకోర్కెయనిన నొయ్యన తోఁదుర్మ. 162

క. చదువులచదువులవేలుపు
ముదుకండగుపుడమివేల్పు ముదుసళ్లిమమే
లొదవుగ జనెల్లి పెండిలి
కిదనంజూటుం ఛెప్పిట నందఱువినగన్. 163

—* సంధ్యాకాలవర్ణనము. *—

వ. అంత సంజతటి యగుటయు. 164

సీ. కలువవాల్గంటియొ క్కతెవాతియఁట్లయ్యెఁ
దమ్మిపూఁబోడులు దనియలేదె
వెన్నెలపుల్గులే వెతలఁబొల్పడెఁగాని
జక్కవల్పెరులొంది నిక్కలేదె
యిరులకేతలయెత్తు టెంధ్రుఁజెల్లదుగాని
వెలుగులంతంతకు వెలయలేదె
ముచ్చుగుంపులకెల్ల మూలబట్టుటకాని
యెల్లవారలుఁదెల్వి నెసఁగలేదె
గీ. ఎంతమిన్నందె వేడిమి యొంతజూపెఁ
గొంచమానేలయెల్లమొత్తించుకొనియె
ననుచుఁబొగడొంది దొరసియే మనఁగవచ్చు
మింటనిడుమానికమ్మడు గంటిచనియె. 165

—* లయగ్రాహి. *—

చుక్కగము లొక్కటొగి నిక్కుచుఁ దళుక్కుమనఁ
బెక్కువిరివెక్కియిరు నక్కజపుఁడెక్కుల్
గ్రక్కకవ జక్కవలు వెక్కసపుఁ జిక్కునడ
రక్కసుడు క్కసపు టుక్కుతము లెక్కల్
లెక్కలకు మిక్కిలిగ నొక్కెడగు భుక్కనచు
నెక్కలులు నక్కఁబొగ డెక్కిమరుఁడిక్కల్
దొక్కిమఱినెక్కొని చుఱుక్కుమనఁ బెక్కులను
గ్రుక్కొ నలుచక్కురను జొక్కెకల పెక్కుల్ 166

—* చంద్రోదయవర్ణనము *—

గీ. సంజకెంజాయ కడచిక్క సమయమునిరుల
కపిలిబారలినముడిఁ త్రొక్కడమునులియఁ

కూడబుట్టువునాఁ జాదు దూఁపువాడిచి
నలువయన నత్త్రిజగంబు వెలయఁజేసె. 167

సీ. పగలన్నమాట యొ ప్పనివాఁడు చల్లని
మినుకుల తండ్రికి మెచ్చువాఁడు
మిన్నుముట్టినవాఁడు మెఱయింపఁగలవాఁడు
ఊష్మైనఁ గఱుగంగ సేయువాఁడు
తఱిమైన వేల్పుల దనియించువాఁడు వె
న్నెల చిన్నెలనుమించి వెలయువాఁడు
నేలవేల్పులనెల్ల నేలువాఁడగు ఱేఁడు
సిరికిఁదోఁబుట్టువై చెలఁగువాఁడు

గీ. పుడమిరాచంద మతనిక బ్బురము యనఁగ
నుసటఁ గన్నలవాఁడైన మసలనీక
కత్తి కెక్కుచు వెన్నెతో నెనయువాఁడు
పుట్టినిలు పాలవెల్లియగా ఘట్టిదనరె. 168

గీ. ఆలుబిడ్డలు నెనసిరి యల్లుఁడెనఁగెఁ
దల్లిమిన్నందె నుప్పొంగెఁ దండ్రియిట్టి
రాసిరికి నెల్ల జల్లనై రాగనలువ
తమ్ములకు నుబ్బుసేయంగఁ దలపఁడెల్లు. 169

—* లయగ్రాహి. *—

క్రొత్తలగు ముత్తెముల యెత్తులను గుత్తులను
హత్తుకొను బిత్తరము నెత్తి బలుసత్తిన్
చిత్తి నసునెత్తి పడమొత్తు వార జొత్తిలిన
నొత్తడపుఖత్తుజగి నెత్తి తళుకొత్తన్
మత్తువెలి హత్తిపగ కత్తిపస సత్తిపగ
లొత్తిలిన బిత్తరుల తత్తరముగుత్తన్
నెత్తావలనత్తఱిని రత్తిగొనియెత్తెలుగు
మొత్తములునెత్తునడ నత్తసలజత్తుల్. 170

చ. కలువలు రేగెఁ దామరలు గ్రాగెనిగుల్ జెడిమాసెఁ జక్కవల్
వలుసలు దీసె నెల్లతెర వాటులు దాఁగిరి రేరవాలుగ
త్తెలుకడులోఁగి రగ్గలపు దెమ్మెలమించు రహించెఁ జల్లనై
వలపులగాలిమించె జలువల్వొదజల్లెను రేమగండ్లొఁగిన్. 171

ఉ. అప్పటి నిండు వెన్నెలల యందము డెందము కందళింపఁ జే
డొప్పులకుప్పలౌ పసిఁడి యోవరులన్విడియుంచి కంటికిన్
రెప్పయుబోలె నెల్లరల నెయ్యము దియ్యము జూపుచున్జగం
బప్పని వెన్ను నిన్జిలుగు టంచల ఱెక్కల పాన్పునందొఁగిన్. 172

ఆ. పవ్వళింపఁ జేసి పడఁతియుఁ దానును
బాలుఁ జక్కెరలును బండ్లు ఖజ్జ
మప్పనంబొనర్చి యడుఁగు లొత్తుచు గూర్కు
నంత పట్టు నిలిచి యంత లేచి. 173

వ. నిండోలగంబుండి పడవాళ్లం బంపి పీడెల్లఁ గైసేయించి చదురులంబు
డమియానినట్లులంగలంబులంబుగ నన్నిలచియున్న నెకిమీనిచట్టంబుల
నుండం జేసి పురోతుల ముత్తైదువులం గూర్చి వలయు పనులెల్లఁ జక్కఁ
జేయుచు నేనుంగులు గుఱ్ఱంబులు నరదంబులు కాలుబంట్లును బెక్కు
వేలాయితంబు సేసి పెండిలితిన్నె పయిన్ మగఱాలగద్దియలలరింపం జేసి
మెఱ్ఱోడలం గొఱంతపడకుండ నయ్యైపనుల దిట్టపఱపించి వీడియ
లుం దాంబూరలు పిల్లనగ్రోవుల మొదలగు పెక్కుమ్రోఁత లనిఁగి
బీటలువాఱ నాటపాటల నాగవాసంబులు మద్దెలయులిన్రుల గజ్జెలఘ
ళంఘళల నబ్బురంబునెలకొల్పం దలకొల్పి కైవారంబుల భట్లు జెలరే
గి పొగడు నెగడం జేసి వేయుమోముల కడగననీక యుత్తెఱంగున నం
డుతఱి తూర్పెఱ్ఱవాఱుటయుఁ బ్రొద్దుపొడుపునఁ బెండ్లితఱియగుట
యు నేలినవాని జేరువకున్ మేలుకొలుప నిమితకాండ్రం బంపిన. 174

—* మేలు కొలుపు. *—

క. మేలుకొమ్మ కాలు మెట్టినసామి యీ
మేలుకొమ్మ రాచ మెలఁతలందు

మేలుగొమ్మ యీరాపె మేలుకోవలె వేగ
మేలుకొమ్మ నూరువేలువచ్చె. 175

క. తామరలు బెచ్చు పెరుగుట
నేమరలన్ రాఁడు కన్ను లెత్తుము నీవి
ట్లేమరలుట యక్కలులవి
గో మనవిగణించి మేలు కొమ్మాసామీ. 176

ఉ. అంతిపురంబులోఁ దలిరు టాకులసెజ్జ మరుంగునందు నో
క్కింతగ నీవు గూర్క నది యేగడియుంచెను చందమామ మి
న్నంతయు దాసమై మెఱపె నల్లదె కన్గొను నెమ్మొగమ్మునం
దంతగదల్చుటం బఱచె నాఁ బరువెత్తెను మేలుకోగదే. 177

ఉ. మక్కువ జక్కవల్ గదిసి మాయురె దేవరవారిచేత నే
డిక్కలికిం గయింగొనఁగ నిప్పుడ గల్గునటంచుఁ దెల్పునా
నక్కజమయ్యెఁ బెండ్లిగడి యల్ దరిసెంగద మేలుకొమ్ము మా
చక్కనిసామి మీరాయుడుగు చక్కటమొగ్గ్కెద మక్కులద్దుచున్. 178

ఉ. వేకువగాడ్పు డిగ్గియల వీచుచుఁ బుప్పొడి రేపి తామరం
జీఁకటిదిండ్లగ్గకొనుట చెప్పుటయైసరితోఁచె దుమ్మొదల్
కూకల్పువేయఁగా నెదురు కోలల గందపుఁ బెందుమారఁపుం
జోకయి మేలుకొమ్మిపుడ చూపఱకబ్బెడు దాని బోల్సిరుల్. 179

ఉ. వింగడమౌతలంపొదవి వెన్నుఁడు కన్నులు చల్లగాఁగ మా
వంగడమెన్నికంగదుర వచ్చునటల్లుఁడు నా నటుంతఁగ
న్నంగడుమేలికొద్దియన నాతోవసూడరుదెంచె నేరికిం
దంగెడుజున్నపీవు తోలు తన్ దమివేగను మేలుకోగదే. 180

ఉ. పంటనెలంత వేలుపుల బారులు సంబరపాటుతోడఁ బొ
ద్దింటపనుల్విదిర్చి యరుదెంచిరి వెన్నుఁడు నేఁడు రేఁనికి
ల్లింటపుటల్లుఁడయ్యె మన కిచ్చెడు నచ్చులటంచు రేవెలుం
గొంటుతొలంగి పోవ గడ కొత్తిగిలంబడు వెన్నెలంబలెన్. 181

చ. తడవిఁక లేదు పెండ్లిగడె దాసిన దోజ్జలు వేగిరించెదుం
దడయఁగరాదటంచు విరి దాపులకున్ సుగంధించి తా
రమగులమెల్లకొత్తి కల యన్వయపల్లిక మేలుకొల్వ పు
త్తడివలిపంబు దాల్పు కను దమ్ములువిచ్చుచు లేచియొయ్యనన్. 182

గీ. మగువ యొక్క తె యందిచ్చు మానికంబు
పావలమగులగీల్కొల్పి పాన్పుడిగ్గి
నెయ్యురాంతంత కైదండ లియ్యఁబెడి
గద్దెపైనిల్పి కొలుసంబు కిడమడ్చి. 183

—* ద్వితీయాశ్వాసము. *—

ఉ. [illegible] విచ్చుచు మేలుబాగిల్ దలం
బోదిగనుంచి గమ్మనగు పుష్పలనూనియనంటె నొక్క లేఁ
బైదలి తమ్మికంటికిఁ దపారపుఁ బైటచెఱంగుగూడుపుం
బోదలు మేనిచెమ్మటలఁ బొంగులు గ్రుంగగ మేనుబొంగగన్. 184

క. అందపుఁ దొలిజవ్వుల కీ
యందము మాపుట్టుమేలు నంటుట కైనీ
విందరు దెంచితివని చెలి
గందపుఁబొడి నలుగుబెట్టెఁ గటివేల్పునకున్. 185

క. మున్నీట నీరులాడెద
విన్నీటం దోగియాడు కొంతయనుచుఁ దాఁ
బన్నీట ముంచె వేడుక
కన్నీటం గడకొ బొడమ గటివేల్పునకున్. 186

క. తడియార్చి కట్టగప్పం
దొడగన్ దోవతులు నేలు దునరపసంబు
లుడియించి మిగులసొమ్ములు
నెడయలకును వింతలనుచు నోరుతునవ్వెన్. 187

వ. అంత యేలికవాని తలంపెఱింగి చిలువల గొంగకత్తలానియుఁ బాప
యేకిమీడునుఁ జట్టువాలునుం జిందంబును గత్తియు న్సింగాణమ్మును

దామరయులోనుగా నడిదంబులుం దళవాయియు వేవేలకొలందియు
దుగుదమ్ముల దేనియలాను నూడిగంబులను తనదుచొక్కంబక్కజం
బుగా నెక్కుపెక్కువేల చాలమానిసులు లెక్కతుదల వక్కరించు
బాసవాణ్మానికంబులును నలుతలలవేలుపుం దలనిడుకొని యొక్క
పటింబఱతెంచు తెలుగంటులును మఱియు గలవారెల్ల బొడగట్టిన న
ప్రొప్పెలు తెల్లదీవిం బురుడించుచు నింపు బొంపిరి పోవంజెలంగె న
య్యెడం గొందఱు తొయ్యలులురాణివాసంబు నానతింబడి రాచప
ట్టి మెఱుంగు మగఱాపీట నిలిపి ముత్తియంబుల మొత్తంబుల త్తించిన
కడానిపళ్లెరంబుల నివాళులిచ్చి పసంపుంబాగ్గాదలనిడి సైసేయంబో
డంగిన. 188

ఉ. జంపులు గుంపులై కురులు సాకగ గోరులగీరి చెక్కులం
దుంపెసలాడఁ గేల్గవ నెమర్పడి యూదల నెత్తివైచుచున్
గంపులదేటదాటులెడ గ్రమ్మిన పైటచెఱంగు మీటగా
సంపెగ నూనియం దడిపి చానకు నోర్తు తలంటె గ్రక్కునన్. 189

చ. పసంపుంబొడి న్నలుంగులిడి బాగ్మి యొడల్ గలయంగ నల్చి బల్
మసలిననీరు చల్లనిజ లక్కదొరలించి కడానిచెంబులన్
ముసరి చెలుల్ తలన్నినిచి ముద్దుగఁ గుంకుమనుర్వుబుల్మి య
య్యసలెడలించి తానమపుడాడఁగఁజేసిరి రాచకూతురిన్. 190

గీ. కావిఁగట్టి యొడల్ దడి వోవనదిమి
కొనలుముడి కొల్పి పిఱుదుపైఁ బెనచినిడు
ము[illegible]కుదారిచి గమ్మున ముసర సంబ
రేఁకి పొగనించి యప్పుప్పు బోకకంత.

సీ. [illegible] చె నొకబొట్టి గడియాఱ్చి తివిచిన
ప్రోంబచ్చు పట్టుపో[illegible] నొంగు మసుగు
పత్తించె నొక తేమ యుపరంజి యుల్లాపు
మల్లెకంచెల మేను మలచె నొకతె

బలియించె నొకచాన వలెవాటు వలరాజు
జుట్టె కట్టెట్టికే ల్పట్టనంగ
దిద్దె నొక్క యొయ్యారి ముద్దు చేతుల మించి
గందంపు గాజురే కుల బెడంగు.

గీ. కూర్చె నొకయింతి మొగలి రేకుల వెడంద
వేలుజడగట్టి నెఱికురు ల్వాలుగంటి
యిట్లుగై సేయఁ దొడగిరి యెల్ల చెలులు
నల్లనయగారి వేసంపు నాతియనఁగ. 192

క. ఎచ్చోట నిలుపు రవణము
వచ్చె టుచ్చోట నిలిపి రచ్చపడంగా
నెచ్చెలు లొడ్డాణము బిడు
వచ్చోటొక్కండె కనక యలమట పడుచున్. 193

క. అమ్మాయి నెచ్చెలులిడు రవ
ణమ్ములు మునుపెట్టినోము నన్ ఫలసెనో యీ
సొమ్ములకు సొమ్ము దొరికెన్
కొమ్మ యొడ్జేసి యంత గుడుచుట యరుదే 194

క. అత్తోడవు లేని బోటికి
నత్తొయ్యలులిడగ దెచ్చి యదిపుత్తడిత్రో
నిత్తడి మారొక్కను తెఱగిడ
నత్తఱి పొల్లనుచు నగిరి యందఱు తమలోన్. 195

ఉ. బంగరు పళ్లెరంబులను బట్టుక సొమ్ములుదెచ్చి బోటికిం
జెంగటనిల్వ మేనిజిగి చిల్కుల నయ్యవి గానరామి యిం
టుంగల సొమ్ములెల్ల మగుడన్ మగుడం గొనుటయ్యెఁ గాని య
ప్పింగడ మెంచ వేరకలు వే యిటువంటి యొయారి చొక్కముల్. 196

ఉ. వెన్నున కాలి నైతినని వీగిన యాచలి మేనిసొమ్ములె
న్నెన్ని గడించిన న్నిగుర్లు లేయనగ గ్లెను కమ్మరీకులన్

26806
21.3.73

గన్నమరల్పు నింగివిరి గోదోడగెఁ బడలించుటయ్యో నే
నెన్నిమరు ల్కనుంగొనిన నెప్పటి గుత్తము తప్పదేమియున్. 197

సీ. ఈబన్న సరములా యీగబ్బిగుబ్బల
కని యీసడించి యో ర్తునిచె బోటి
ఈసందిదండలా యీసందిళులకంచు
మూతిత్రిప్పుచు గట్టె నాతియోర్తు
ఈకేలుదోయికా యీకడానీ కడే
లనిమోమువిఱిచి యో ర్తునిచెనెలంత
ఈకాలిప్రేళ్లకా యీమట్టెలని ముక్కు
చిట్లించి యెక్కించెఁ జెలియయోర్తు

గీ. తొడవు తొడవీపడంతికిఁ దొడవులెల్ల
తగవు తగవంట తగవంచు మగువలనిరి
యమ్మచేతికి నందిచ్చు నన్నొకర్తు
ననములికిబట్టు మరురాణి యనియెఁగాని. 198

మ. అలకా ల్జంపు లుకురాలైన ల్సరిఫిణీ లందె ల్మువ ల్పావడా
ల్కలుకుంగజ్జెలు రాగిణీ రతనపుగ్రంబు ల్బులాకీ తురా
నెలవంక ల్మొలనూలు బేసరిణి రా ణీనత్తు లత్తించి తో
య్యాలుటెల్లన్ దివిటీల చెంత దివియల్లా సొమ్ములంచెన్నగన్. 199

క. నవలా యొక్కతె కప్రపు
జవకస్తురి చుక్కదిద్దెఁ జానకులోనన్
దవులుకర నిండుబున్నమ
తొవదొరనా నెసఁగె మోము తోనెలసరియై. 200

ఉ. కూరిమిదీఱపో మెటురుకోలకు బొండిలివారు వచ్చుచు
న్నారని పాఱువారివల నన్విని బోటులు వేగిరించి బం
గారపు బొమ్మకున్నడలు గల్గిన పోలిక నల్లవచ్చి సిం
గారపు లచ్చితిన్నకడ కైదువ మోడ్పుచుఁ బూన్చుచున్నడన్. 201

—* శ్రీమతీవిష్ణుల వివాహము. *—

ఉ. ఆతతి నంబరీషుడు బ యల్లవియుం గడుమోఱియఁ జేరిమో
తాతల యాకసంబులియఁ దప్పక నర్దెలగు ల్దళంబు ముం
పైతలుమంగఁ జుట్టముల తండము తన్నలమంగ నైదువ
ల్చేతుల బాలు క్రొవ్విరుల చిల్కుచు బాటల బాడుచుండగన్. 202

ఉ. మేలిమి పళ్లెరంబులను మెచ్చగు గందము వక్కలాకులుం
ఘూలు ననంటిపండ్లు పస పుక్ మొదలౌ బ లు మేలితోయముల్
చాలినసొమ్ములు దలుచు సన్నఁ పువల్వాలు గందవళ్లునున్
వేలకొలంది మానిసులు వెంబడితే కటివేల్పు డగ్గఱన్. 203

క. పైవేలుపు మూఁకలతో
నా వెన్నుం డెదురనడువ సట్టుల త్రేఁదున్
వేవేల కిందివేల్పుల
తో విడిబడినడువ కడలి దువకెలపయ్యెన్. 204

ఉ. ఒండొరుపుల్ పయిన్నినుచు చుండెడి బూవులగందవాళ్లు ప్రా
ల్మ్రోడగు మింటిపూజకులు మెప్పగ తెప్పలు విప్పనీక నొం
డొండ పెనంగి మూకపయి నొక్కట వ్రాలగ నర్తిబంటియై
యుండెను వారివీరి గెలు పోలపు చూసలనెన్న నానాకో. 205

శా. అంతన్ వెన్నునిఁజేరి త్రేఁదు మదిలో నాపోవరానట్టిబల్
సంతోసమ్మున మ్రొక్కి గందమిడి పై సన్నంపు సేలుఁ సగ
ల్వాంతుద్దిర్చగ రాని వెల్లుగమి ని వ్వాళింపగాఁ జాలుమే
ల్బంతంబూనఁగ నెవ్వఁడోపునని లో బాటల్మదింజూపుచున్. 206

వ. అప్పనంబొనర్చి పెండ్లిపెద్దలకుఁ దెలుఁగంటిమూకలకు గందంబునుగం
దవొడులును బన్నీరుమొదలగు బలుతెఱంగు కానుకలతోఁదమ్ములం
బులిసుచు నెల్లరితోడం బెండ్లికొమరుండగు వెన్నుని నింటికిఁగొనిపో
నిచని నివాసులిడు పడతుల గముల నెడయని పంటపలాతితెఱం
టిదీవనలనుమలతోడం గ్రిక్కిరిసి మిక్కుటంబగునారా చనని పం
డిటనాయతంబగుమానికెంపుముక్కాలిగద్దియుంగూర్చుండఁజేసె. 207

సీ. తెఱగంటి రానంటి తెఱవలీపుడమియ
క్కాలముత్తోయ్యాలు లత్తోఁ గలిసియాడ
మీఁదివేల్పులక్రింది మేటివేల్పులఁగూడి
తొలిబల్కు మేవి బల్కులతో డంగ
నిందందుఁజూపఱుల్సందడింపుచునుజి
త్తరు బొమ్మలనమూత దవులఁజూడ
నింగిమ్రోఁతలు నేల బొంగుమ్రోఁతలుగూడి
యాకసంబాదంద నవలద్రోయ

గీ. యల్లయదిబొజ్జగలవేల్పు టిల్లమలరి
నిండుతమినిల్చు కతననే యేమమెనయు
నెల్లియది యొక్క తెఱగమై యెసకమెసఁగెఁ
గలదె యీపొందు నలువనేఁ దలనుముందు. 208

ఉ. పాఱులుసేయుకర్జముల పట్టులనెద్దికొఱంతలేక యే
పాఱఁగఁ బక్కిచక్కిదొర బారులుగట్టినవేల్పుమూకలున్
గూరిమిగొల్లబెట్టుచు దగుల్మనిబొంగులువాఱ బోటియే
తేరుటగొక్కగాఁ బొడపు ఱేడ్డెర పొద్దున గద్దరింపఁగన్. 209

ఉ. చందురురాఁకలం గడలి చాయలఁబొంగుచు లచ్చిబూన్చ గూ
తుం దరిగట్టుదాఁకిమూదొందర సందడిఁగొల్ప బాదుగు
ల్మొందరరాఁగ రానెలగ ముగ్గొని పాఱుల నెచ్చరింపఁగా
గందపుకొండ నా వలపు గ్రమ్మగ నంతిపురమ్ములోనికిన్. 210

క. చని తనపట్టిని నందలమునదాఁచి లచ్చిఁదెచ్చు మున్నీటితెఱం
గునఁదమ్మికంటియొద్దకుఁగొని తెచ్చెంబుడమివేల్పుకొమ్మలుబాడన్. 211

క. తెఱమఱుగున రాకూతుం
దెఱవఁదగెం జెలువుఁగనఁగ ద్రిమ్మరుమదితో
నెఱిఁదనకుఁ బొద్దునకు నడు
మరవాంచుఁగమంచు తమ్మి మగువయుబోలెన్. 212

ఉ. ఒండొరుమీఁదవ్రాలి కడు నుమ్మలికన్ బెగడొంది విన్ననై
యొండొరునాఁటి దుస్సిచని యోలమువెంచి కరంగి చల్లనై
యొండొరుడాసి నిల్చి జిగి యొత్తడి యొండొరుచూపుగుంపు లొం
డొండఁబెనంగఁజొచ్చెఁ దెలి యోరసిరింపుల నంతదోయికిన్. 213

సీ. అవరంజి పళ్లెరం బమరుదమ్ముల క్రింద
పొద్దులోఁ దనయున్కి పొలుపుదెలుప
గాఁటమై పొరలెత్తు నీటి వెల్లువయుబ్బు
చదలేటి తరఁగల చట్టమెనయ
పుడమివేల్పుల తొలి నుడుల మోతలు మింటి
గేస్తుల పొగడు బిం కెంబుగదుమ
రాకన్నియజగంపు రాచలచ్చికిసాఁటి
దీటుఁగొల్వెడు మేటి నీటుఁజూప

గీ. రానెలనెలంతలపుడు రా కూననిచ్చి
దారవోయుట తొల్లింటి తనదుపట్టి
తనవునాఁటి తలంపెల్ల దలఁపునినుప
వెన్నుఁడలరెను తనదైన యన్నుగొనుచు. 214

క. చల్లిరి ముత్తెదువచెలు
లెల్లను సేసలు చెలంగి యిరుపురి మీఁదన్
బెల్లమును జీలకఱ్ఱయు
నల్లన నొదలనిడుచు నారతిగుమితోన్. 215

మ. తలఁబ్రాల్వోసెనుఁ వెన్నుఁడప్పుడతిప్రేఁ దార్మోరుగా వెన్నునా
దలఁబ్రాల్పించెను బోటియున్ విసువకెత్తన్నించసందీకఁ దా
తలఁబ్రాల్వోసిన నల్వనెంచవలెనా దానట్టులాబొమ్మకుం
దలఁబ్రాల్వోన సివెన్నుఁడెట్లుబొగడున్ దారెంతనా నెల్లరున్. 216

క. కొంగులు ముడియిడి నవలా
కుంగట్టుం దారికిం దగుంగద యనుచున్

పొంగుచు ముత్తైదువగమి
చెంగున నిర్జరికిఁ జెయ్యిఁ జేతికినిచ్చెన్. 217

మ. కలవేల్పుంగము తెల్లనావలన నేకాబొజ్జలన్నింపఁగా
గలవారంచుఁ దలంచు గాలిచెలికిన్ గల్గెంగదా ? బొనముల్
బులుగూడ త్తడిరాతు చే మదికి నా పోవంగ నెప్పుంటికిన్
బులితేపుల్ డెగవంచుఁ బక్కఁగ నగుం బోయిచ్చువారెచ్చరే. 218

క. వలఁబడమ చేఁపయయ్యును
వలఁబడెఁబోటికని యెల్ల వారలుఁబొగడన్
వలఁగొన నగ్గికిఁ దొయ్యలి
వల క్షేద్రాకేలఁ గొనుచు వలమురిదాల్పున్. 219

క. ఏడడుగు లన్నిమీఁదులు
గూడగ నేలించు ననుట కున్ సరిగాఁగా
మూఁడడుగుల వేల్పాచెలి
నేడడుగులుఁ ద్రొక్కఁజేసె నేడ్గడయగుచున్. 220

మ. కడఁబట్టింపఁగఁగల్గు వేల్పునకు తెక్కన్నీరు రొక్కంబుల
న్పుడమి న్గాపురముందు వేల్పులను సాపోఁజేయ నేలంచు నీ
నుడువుల్బల్కఁబనేమి యిచ్చునెడలన్ గొంచెంబు దొడ్డంచునుం
గడమల్గల్గున మెట్టివారికవి చొక్కంబొప్పు వెన్నుండిడెన్. 221

గీ. జన్నిగట్టులు తొలినుడుల్ జదువుచుండ
బడతుకలువట్టి నివ్వాళి పళ్లెరములు
పాసఁగ రేగులగడ్డపై పుట్టుతపసి
తాతయమగాంచె వెన్నుండు తానతివతోన్. 222

సీ. ఎవ్వాని యడుగుమి న్నేటిరాకలపట్టు
నేల కెవ్వఁడు తెచ్చె నింగిచెట్టు
నెవ్వాఁడు వీపుపై నెక్కించె దరిగట్టు
కొనియె నెవ్వఁడు వ్రేల గొమికెగట్టు
క్రొవ్వ మేలిమి సేలు వెవ్వానినడికట్టు
పాఁడావులమీఁద నెవనిమెట్టు

పులుఁగురాయె న్వాని వలయునెన్నడ తట్టు
విఱవిఱెవ్వనితో మ్మ్రు వీడుఁబట్టు
సీ. అట్టిజగజట్టిగట్టిరా పట్టిమెడను
మట్టుమీరిన తమికొల్ల బెట్టుసిరుల
నుట్టువడు మేలిమగరాల చుట్టురవల
దట్టమగు కెంపురాగట్టు తాళిబొట్టు. 223
గీ. కూఁతువెన్నునకిడి నన్ను గొల్లఁబెట్టె
ననుచుఁ గనలుచు వెడలెనా యనఁగ రాను
నతివయునొసంగ సిరియెల్ల నట్టివేడ్కఁ
బుడమివేల్పులపాలయ్యెఁ బోఁదలంప. 224

—* శ్రీమతిని నత్తగారింటికి బంపుట. *—

వ. అంతయుం గొంతయుం గొఱంతవడకుండ మిగులు వేలిమియుం గూడ పెండిలి వేఁడుకఁ జఱపి జన లేటిబొట్టుపువకుఁ బట్టైన యడుగుఁ దమ్ములుం గల వేలుపుం బెద్దయ్య నిండోలగంబుండి నల్లమొయిలు చెంగటమించు సంచునగించు నిల్లాలితోఁడం గూడి మింటిముంటి తాఁవులఁ బ్రోవులగు నెల్లరకుం గొల్లలుగా నెల్లసిరులొసంగి తానొక్క రెండవకొలంపు పసుసుమానిసి యుం బోలె నగవులం దగవులం బెక్కుతెఱంగుల మసలి జగమ్ముల నబ్బురంపు కడలిన్మునుంగఁ జేయుచు నెల్లారునుఁ జేజేలొనరింప జేజేలగుంపులు నింపులునింప పయనంపు సొంపునఁ దొంపరులై బుడిబుడ్లువోవు తఱి కూఁతునకు నల్లునకుఁ మేలైన రవణంబులు సెలంగ వలువలుం గడాని పళ్లెరంబులఁ గైసేసి ముందరనిడి తానును దననెలంతయును మోములవిన్ననంబును వేఁడుకయు నొండొంటఁ గెలుపోటములఁ బెనఁగ గారాపుకూతు రింబంపుటకును వెన్నునకుం బట్టపురాణియగుటకుం జాలియు సంతసంబునుం బొడముటం జారి మున్నీరై పొరలెత్తు కన్నీరుఁ గొనగోరుల నీటుచుఁ జేదోయి నుదురులంగీలుకొల్పి యున్న నంత. 225

ఉడుగరలందుచు నెన్నుం డుడివోని వెడంద వేడ్క లూడలువాఱ
న్గడకంటి చూపు తేనెలు విడివిడి పైఁజల్లి వారు వినవిల్లనియెన్. 226

చ. కలరుజగమ్ములందు మము గట్టిమదింగణించి చేరువా
రలు మిమువంటి నెయ్యురక రమ్మఁ గనుంగొనుటబ్బురమ్ముపై
రలరు మముంగనంగ మది రానపుడిచ్చలమాటుపీటికి
న్వలయుతెఱంగున న్గదలి వచ్చుచుఁ బోవుచు నుండఁగాఁదగున్. 227
ఉ. ఇచ్చితివేల్పుటూదలము నెక్కకవంబదునాల్గుతావులం
దిచ్చమెయిం గనుంగొనుచు నెప్పుడుషట్టితముల్పొసంగునో
పొచ్చెము లేక వచ్చెదము పోయనిపాలకినిచ్చెమచ్చికల్
హెచ్చఁగవుంగలించి వల గేయపగారతిగెంబదంపడిన్. 228
క. రారాణివాసములు తమిగారాబుబట్టినంపి కత్తిచెలి న్నిం
డారినబత్తింగొల్చుచుఁ జేరెన్నికఁగాంచి రెల్లఁ బెద్దరికములన్. 229
చ. అటఁజనికాంచె వెన్నుఁడు బయల్దిరుగుళ్ల నగళ్లమీద చీఁ
కటికగవెల్గులోయల ని గన్నిగ సాంద్రపుటంచు వెంటఁ జొ
క్కటమగు నేటితెమ్మెఱల గమ్మని చిన్కల ముంపుగొంపు పై
క్కటమగుచున్నయట్టి తన కాఁపురపుం బెనుపీడు వేడుకన్. 230
గీ. కాంచి యొనరించు కొత్తసింగారములను
డించిచెలువగువాఁడలే గించియెదుర
వచ్చుసిరిఁగూడి చిఱునవ్వు ముచ్చటింప
నెల్లవేడ్కలసొత్తెంచె నిల్లుఁజెలితోన్. 231

—* శ్రీమతీ శ్రీవిష్ణుల కేలీవిలాసము *—

వ. అంత. 232

సీ. తొలిపల్కుబేరుల తోల్తొ పానుపు మీఁద
సిరి పంటతోయ్యాలు ల్సెసలొలుక
ముక్కంటియును నల్వ మూఁడుగాదమతమ
మగువలఁతోడంద మ్ముబములందే
తపసివాల్గొటులం దరు నివాళులొసంగ
తెఱగంటిచెలు లుంగరలు నెఱప
మహరాణి వేలుపుఁదొరరాణియును కుస్తు
ఱించి కౌగిళ్ల లాలించియనుమ

గీ. అంతిపురిసంతసమ్ము మీఱి యలరువిల్తు
మంతనమ్ముల గొంత నెమ్మదిగుదిర్చి
జిలిబిలికిఁ జొచ్చి గిలిగింత లలవరించి
కొమ్మఁ గలిసెను కలలంటి తమ్మికంటి 233

సీ. ముద్దరాలితనంబు మొనసిపయ్యెదఁ బట్ట
గునిసిలాగిన మొగ్గ గుదురుపఱచి
గుబ్బలంటు జెమర్చి గోటఁ గమ్ముల వేడ్క
నీరుమీటుచు పెనగ జారుసరుల
గప్పి పయ్యెదఁ ద్రిప్పి కలపముల్జల్లి బం
తులవేసి జడఁగొట్టి కళుకురవల
యుఱ్ఱఁగంపు కేలార్చి యొరసిదిగ్గన లేచి
వలపునలఁ బడి యలసికన్ను

గీ. తెఱ్ఱఁ జేసి పదంపడి యొద్దివసము
గాకఁ దమిమించి గలసెయి క్కటయయగుచ
నవలపదియారుప్రాన్పుల నతనిఁ జెందె
ననఁగ వెన్నునికూటమి నతివ దేల్చె. 234

సీ. కొలకుల నంచతొయ్యాలి నెలతోఁటల
చిలుక నెచ్చెలి రేయి నెలపులుంగు
కలికిపవలజక్క వలమిన్న ప్రాఁబోణి
కానల నెమ్మివా లంటితమ్మి
తేఁటిప్రాపుం బోఁడిఁ దేల్చుచక్కటి పచ్చ
విల్తునియయ్య యవ్వెలఁదిఁ గూడి
యొల్లఁ దావులఁ గూర్మి వెల్లువ ల్గట్టఁగఁ
గలసి సందిడరాని వలపుఁదవిలిఁ

గీ. పుడమిచెలి పైన నైనఁ గన్నిడదు సిరికిఁ
నైన డౌదంబుగ ననీదు ప్రానడాంపుఁ
తలఁపువిడ లేని తమకంబు నిలుపుబలుపుఁ
గొనఁగ నన్నెంబు మఱచి యుం పెనయుచుండె. 235

వ. ఇవ్విధమున పసిడిపుట్టంబుదొర నిచ్చలు గోరికలీరికలెత్త నిట్టులున్న
తఱి పెనకువతిండి కొండపేరింటిత పసియు వెంటనంటివచ్చు తమతె
ట్టునంబుట్టుబెట్టిదంపు కీడును దానిం బొడవడంగంజేయ వెనుకొనుచు
ట్టువాలు మంట వేఁడిమియుం జుట్టుకొన నిలువలేక గానలంగోనలం
గొండలఁ గుండులఁ దోటలం బేటలం దెసలన్ మసల నాొక బె
బ్బులులకోహటించి జింకల పొంకంబునను సింగంబుల కుబెఱచుచు
నేనుంగుల తెఱంగునన్ బరచియు నఱచియు వె చి పాఱేనంభాస్నిక
కమ్మికొని యుమ్మలికం బుట్టింపఁ బేర్కొనందగు దొడ్డవేల్పులంగని
మొరలిడుచు వారివలన నీదొసంగుఁ దొలఁగరామి దెలియుచు డాఁ
గిన వేఁగిని మూఁగిపయిఁపయింగవియఁ గడజేరు వెరవుంగానక తగవు
మాటలునింపవచ్చెఁగదా ? యని వాచరచుచు నీయడరుఁబాసినంబ
డి వేలుపులు కొలం బనియేమి ? పొడిలియను తలంపు నిజంబుగా
నొల్లమని దయ్యంబులమీద నొట్టువెట్టుచు బెట్టుఁజెడి పుట్టువురోసి
గుట్టుబెల్లగిలి మట్టునిలువలేక దొట్టగిలంబడుచు నెట్టకేలకు బడుగు
లపాలింటి నెనరుఁజూపి కావంబోవంగలసామి యొక్కపరిమొక్కిన
నీవాడననినయంత నెంతయేని కీడుబారయనీనికడియంబు కేలంగీలుకొ
లిపిన వేలుపుందొర యూతంజేయని సిరిమగని యింటికిం జేరి తలవాకి
టంబడి మొఱలిడుచున్నం గనుంగొని కావలికాండ్రు విన్నవింపం గ
దలి తానయరుదెంచుచున్న నాలచ్చి పెనిమిటింగనుంగొనినయంత త
పసులవిడచి యడగలిగి నిలువంబడు తనయడిదంబును నయ్యాకుడిం
డుల తేట్టుముసురుక సరునుంబుచ్చి చచ్చి పుట్టినయట్లు బెదరి చెదరు
డెందంబులంగుందు తపసిదోయి జేసన్నఁ దగ్గరందీసి యొల్లవెరవులం
గెడపు కేల వెన్నుజరచుచు నిదేమిదేమని జంకుడుపుచు డాయందీసి
నం దెప్పిరి చేదోయి నొడలంజేర్చుచు నత్తపసులిట్లనిరి. 236

...* పర్వత నారదులు విష్ణుమూర్తిని శరణువేడుట. *...

సీ. మాయన్న మాతండ్రి మాయయ్య మాయప్ప
మసుగుధమ్మొలదోయి విడువమయ్య

నెనరుజిక్కెడు నీదు కనుఁగొన లిసుమంత
చల్లఁగా మామీఁద జరుపుమయ్య
అడరుసంద్రములలోఁ బడిమున్గు బడుగుల
నొడ్డుఁజేర్పఁగ నీవె యొడయవయ్య
కడరాని బాములఁ బడి తెప్పిరిలలేని
మొడఁ గేలనెత్తి మమ్మేలవయ్య
గీ. కావుమన వీఁడువాఁడవు గావు నీవు
మోసపోతిమి యొకవెడ యాసఁ దవిలి,
వెరపుఁదీరిచి డొదవిమా వేపసిండి
తగటుమప్పటివలెవాఁటు దాల్పవేల్ప ? 237
గీ. అనుచు నడుగులపైవ్రాలి యలమటించు
తపసిదోయిఁ గనుంగొని దట్టఁబరచు
కట్టకడమూపుఁ గొనవాఁటి వట్టికేల,
నెత్తి యీయెడ శేలని యెత్తియడుగు. 238
సీ. పొద్దువంగడమునఁ బుట్టిన యంబరీ
షుండునా నొకఱేఁడు సుమ్మువాని
కూఁతురు సొబగున కొమరుబ్రాయంబున
సరిలేని దొకపరి దొరతనంపు
టిల్లని బికిరంపు చెరఁజేరియాతని
పట్టుఁజూచితిమి యప్పాటుగాను
నంతవో మరుదేప శవసి వేఁడితిమాపె
సిరుపుర క్షీరాఁక నెరసైనోక్కా
గీ. తెరవుపైఁబోలి మీఁచేయి తెరఁగుజిఱఁగఁ
జెప్పుటకు సిగ్గుదూలించుఁ దప్పకటుల
గద్దెపైనున్న యెడ నాపె గదసిమమ్ము
కోఁతియని కొండముచ్చని కొరతఁబరచె. 239
వ. పరునడి యొమనేనుజనె బట్టిదిటుంజుగఁబట్టి తండ్రియు
ష్నుసుష వేఁడితెచ్చె యిది. శారక నిర్ధారసంది. కెన్నేఁడో

వెరవరి పొంచి నిల్చెనని వింతయగున్ విరిదండవైచె వాఁ
డారపరిగాఁగ నోపునట నూరక మోసమునంది యీసునన్. 240

గీ. నలువవ్రాఁత లేక గలదె యేమేనియుం
చనక జేసి తన్ను గనుట లేక
చెడియదనుచుఁ దిట్టు జెఱితిమింతటఁ దిట్టు
గ్రమింగఁ జుట్టువాలు మెరసి వెడలె. 241

—* విష్ణుచక్రము నుపసంహరించి మునీంద్రుల సన్మానించుట. *—

చ. పదపడి మేమువడ్డ పలుబన్నము లేమని విన్నవింతు మీ
పొదనడఁగించి కావుమని పోలుచుఁ దూలుచుఁ గాళ్లవేళ్లపై
నొదుగుచునున్న వారిఁగని యొక్క తెరంగున దిట్టుమాపి నీ
వెతగుదురంగ జేనికడ కేగివసించుమటన్న కైదువున్. 242

గీ. మామ మామ మామ గీము నోమును నుండ
మనుప నినుప పెనుపఁ దనుపఁ గలిగి
కవియు నూరివారి కాఁరియ లడఁద్రోసి
తెలసి కలసి మెలసి వెలయుచుండె. 243

ఉ. అప్పుడు కానతిఁబ్మ్మనుల నంతిపురమ్మున కెత్తితెచ్చి పొం
గుప్పులువోలె గద్దియలకున్ రవణంబు మెఱుఁగు రంగులన్
గప్పెదులచ్చిరిం బుడమి కల్పిని శ్రీమతిఁజూపి వింటిరే ?
తప్పక మమ్ముఁ గూర్చియ కదా బలునోములనోముకొంటిరీ
రప్పుడయింతలున్ గనఁబ యల్పడినారలు మాటలేటికిన్. 244

క. మీమొండోరువులమచ్చర
మేయింతయొనర్చె మాకు నిరువురువలయుం
గాయలు కోరికెలటుల
చ్చాయమె యదిగాన నింతఁ జరుపఁగవలసెన్. 245

వ. అదియునుంగాక నిచ్చదొమ్మసారులకు మీకిరువురకు డొందంబులసిం
చువిలుకాని చిలిపిగోనంపు కసటుపీఁడమింజేసెని క్కలచదిగఁగోరియుం
దలంచి యింతయొనర్చితిమిగాన సానందేరిన మానికంబులు వోలెగల
కఁదొలంగితిరి యింకమీరెచ్చోటమసలిన మీడొందంబులు మీకుం

బట్టమ్యోః చ్చవలయు నెడలదిరుగుండని బుద్ధిఁదెలిపి పుత్తెంచె బుడమి
వేల్పులపల్కులు వింతగాకుండఁజేయుట తనయిచ్ఛయేకావున నవ్వ
లమురిదాల్పు నాతివాఁగడంబున నేలకునల్లుండై వెలసినయెడల బ
ఱతుపిల్లంజేసె నిష్కృతవెతలంబాపఁగలయది సిరుల బొదలంజేయునది
యనివిన్నవించుటయు సంతసంబునంబొదలుటయు. 246

శా. గట్టుంగోనలఁ జెంచుతెనిబలెగే కల్ వ్రేయుచున్ బాసవా
లెట్టుల్ జట్టునుగోల్వఁ జెంచిత బలెం దెల్లంబు నెల్లారికిన్
బుట్టుండాపగు తల్లిబేరజము నింపుల్నింపఁ బెంజెట్టవై
షట్టుబ్బొలి దొసంగునేనుగుల ద్రుంపన్నివకా ? దేవతా ? 247

క. చల్లని తిలపువ్వును గడునల్లనిగుత్తుకయు సంజ నాఁ గడుఁబెడఁగౌ
పల్లని తల జుంజురుగా తెల్లని దేవరవు కాంచి తిమిముక్కంటీ ? 248

—* లయగ్రాహి. *—

ఇందుఁగల వందుఁగల వందు రొకకొంద రది
యందమని యందునొక డిందిజిగినొందున్
సందికడఁబొంది జిగి నొంది తగియుందువట
కందు మదిఁ జిందములఁ జందములనొందున్
కందులము కందుకను విందుగ మమందగచు
చిందగల వందరల తందరిలకుందున్
డొందమిషముందుసిరిఁ జెందెదము కుందువిడి
చందురుని కందురుము పొందొరవువిందుఞ్. 249

గద్య.

చ. ఇది యపరంజి సొమ్ముపయి నింపుగఁ గెంపులు చెక్కినట్టు లొ
ప్పిదముగ మింటితెర్వరుల బెద్దల నిద్దరఁ జెప్పుకబ్బమై
మొదవుల పాలతెమ్మెలన ముచ్చటలంగల "ముల్గుపాపయా
రదు" లొనరించు సర్వమధురంబున మూఁడవవిన్నపంబగున్. 250

సర్వమధురము. సంపూర్ణము.

పు.	ప.	తప్పు.	ఒప్పు.
౨	౧౫	నిందుకింక	నిందునింక
౩	౨౭	ప్రెస్త్రైరల్	ప్రెస్త్రైటల్
౪	౨౯	గట్టునస	గట్టెస
	౧౨	కునిర	కుడిరి
౫	౨	చెలివి	తెలివి
	౧౭	ప్రజాజనిగన్న	ప్రజాజన్నివిత
	౧౭	తెమ్మరన్	తెమ్మటల్
	౨౧	ఘోరియుం	ఘోరయుం
౬	౨౨	జేవార	లేవార
౮	౩	లుగులిం	లుకలిం
౯	౩	పిటిక్రగ్గ	పిటిక్రైగై
	౧౧	కలుసు	కలుస
	౧౩	పెక్కు-	పెక్కు-
	౨౪	వాసెర	వాకెట
౧౦	౪	రిపొలతు	ఉపొలతు
౧౧	౭	లకిరు	లకిరి
	౮	మూకలు	మూకలు
	౧౧	సెగడుగ	సెగడుక
	౧౫	జుబకి	జుపడి
	౧౭	నింజిలి	నెంజిలి
	౧౮	తానసప్రుత	ననప్రుగ
	౨౬	పలుగు	పలుగు
	౨౮	పోప్రు	పోని
౧౨	౨	లోలిన్య	లోలిన్వ
	౪	డలుగ	పలుగ
	౯	యూరు	యూలు
	౧౯	సూవెయి	షూవెయి
	౨౧	రదలుక	రందలుక
	౨౫	లయ	లయు
౧౩	౬	ఆలనణం	అనణం
	౧౧	కొనిచే	కొనెచ్చే
	౧౩	కొనిచి	కొనెచి
	౧౪	గోటు	గోట
యుమనుపోదా			యుగంపాతా
	౧౯	కట్టుకా	కట్లకా
	౨౦	(ఎవి)జతగా	(నిది)జతలనే
		చిగుర	చిగుడు
	౨౧	రాక	లాక
	౨౨	లేమినాం	లేమిమొం
	౨౩	పదలు	పదను
		వ్రలును	వ్రలను
	౨౮	కొనులు	కొనుల
	౨౫	గలును	గలను
౧౪	౫	మేల్బాది	మేల్బాతి
౧౫	౨	జయ	జలు
	౩	న్నులకొనును	క్స్బైకుకు
	౪	కాలు	కారు
	౨౫	బగరం	బగలం
౧౬	౩	మొక్కడు	మొక్కుడు
	౨౧	తుల్లాపదిలే	గుల్లావరసగ

పు.	ప.	తప్పు.	ఒప్పు.
౧౮	౨౫	లజేసి	లచేసి
౧౭	౨౬	లనాకక్ష్మ_సపులు	సేనాగబలు
	౨౮	నినుంచి	నిముంచి
౧౮	౨	నాకట్టె	సేనాకె
౨౧	౧౨	గదెలం	గడెలం
		బారుల	బాఱుల
	౧౩	గూడిన	గూడని
		మదిలో	మదిత్రో
	౧౪	బాడిన	బాఱిన
	౧౫	వారలం	వారెం
	౧౮	మటుంచు	యటుంచు
	౨౩	తతి	తరి
౨౨	౩	ఱంగి	రంగి
	౬	జక్కసే	జక్కయే
	౧౬	మిద	మిడ
	౨౩	లఙబం	తిలబంతి
	౨౭	జడపు	జడను
౨౩	౬	గ్రమ్మ	గ్రుమ్మ
	౮	దలంచి	దొలంచి
		జేయు	జేయ
	౯	విడ	వెడ
	౨౩	గఱగ	గఱక
	౨౪	నెరా	నెఱా
౨౪	౬	మూలల	మూకల
౨౫	౫	చెట్టుం బెట్టు	స్థిట్టిం బెట్టు
	౬	నాంబా	నాపం
	౮	నెట్టి	నెట్టు
	౧౦	తాండ్రిక	తండ్రి
	౧౨	జదలు నెఱులు	చదలు నెరుల
	౧౫	వంటా	దంటా
	౧౯	తెమ్మలన	తిమ్మనల
౨౭	౧౮	చందరుం	చందురుం
౨౮	౧౩	బిరుచు	పిఱుచు
	౧౫	నల్లరా	నల్లఱా
౨౯	౧౧	తరుము	తఱుము
	౨౦	లిమ్మాయి	ఇమ్మాయి
౩౦	౨	బెళికి	బెళిక
	౩	తురంగ	తుఱంగ
	౧౫	కాంద్రడ	కాంద్రడు
౩౨	౬	వైదన	వైదువు
	౯	జూపు	జూపి
	౨౮	మొనసి	మొనసె
౩౩	౧౭	దమ్మ	దన్మ
౩౪	౪	బునుక	దనుక
౩౫	౨౦	జొక్కున	జెక్కున
	౨౨	కన్దెఱ	కన్నెగ
	౨౬	క్రొక్రొక్క	క్రొక్క
	౨౭	గట్టు	గట్టి
౩౬	౧౧	చెలుల	చెలల
	౨౮	మెచ్చిన	మెచ్చుట

పు.	ప.	తప్పు.	ఒప్పు.	పు.	ప.	తప్పు.	ఒప్పు.
	౨౯	కేశు	కర్తు		౧౮	బెన్ల	బేర్ల
౩౮	౧౬	ఈశునాం పనిగాయ	నెం వెనకా		౨౮	చువారు	ంగనైరి
	౧౯	గిట్టు	గట్టు	౪౭	౧౬	ఉమట	ఉదుటు
	౨౪	ఉంగ	ఉంగాగ		౧౭	దాడల	దాడల
౪౨	౨౪	విసంగా	విసిచా		౨౧	లెంపుచు	లెంచుచు
	౨౬	మలేదు	దుతేవు		౨౮	ఉసే	ఉంజే
౪౩	౬	టిల్ల	టిల్ల	౪౮	౨౧	పిఅసి	పిజిండి
	౧౮	మనెయ్యి	మెయ్యి		౨౨	జేరుష	జేరుజ్జా
౬౪	౪	బౌగ	బాగ			తారెసిబో	గాఅసిపో
	౬	క్రిందు	క్రిందు	౪౯	౪	వలపిం	వెలయిం
	౮	మున్నుర	ముప్పురు		౫	యమ్మగ	ఉమ్మగ
	౧౪	నింపు	నింపు			ముక	ముల
౪౪	౬	మానంగ	మానన		౮	తెరవు	తెరువు
	౨౦	పోతలం	పోతలుం		౧౯	జోటుల	బోటులు
	౨౧	గానంచే	గాంగంజే		౨౩	కుచో	కుచుం
	౨౨	ఉపాలం	నపారం	౫౦	౨	దిన్న	దించి
	౨౩	తడివి	తడవి		౨౦	టితుల	టింతులు
		తోట	తోటలు		౨౧	నెందజేం	నెన్నంజేని
	౨..	లయ్యాను	లయ్యను		౨౩	తెలివు	తెలువ
	౨౭	పల	[illegible]	౫౧	౨౨	రాకుయొ	రాడనో
		ముబ్బ	సంబ్బ		౨౮	బులే	బుసే
	౨౮	పొం	పొంగు	౫౨	౨౧	కోరకే	కొట్రకి
౪౬	౨	పోరా	ఎలం	౫౩	౧౦	గవసేది	గవసేని
	౧౦	గాస్సైలు	ముబ్బలు			వారిరోత	వెతారి
[illegible]	[illegible]	[illegible]	[illegible]	౫౪	౩	నిస్వార	నిల్వాస్న

పు.	ప.	తప్పు	ఒప్పు
	౯	పెలుంగ	పలుంగ
	౧౬	బొమ్మకి	బొమ్మని
	౧౭	సిమే	సెనే
	౨౬	మ్మునునే	మునునే
౫౫	౨౩	కేగెణ	కేగణ
	౨౭	గాకనిం	గాంగనిం
౫౬	౧౭	జాపు	జేపు
	౨౦	యుచ్చో	యుచ్చో
	౨౮	గంబునణ	గంబుగణ
	౨౬	వైకింసు	కైక్రింసు
౫౭	౨	నెలుంగు	నెలు
౫౮	౬	గావంగ	గానంగ
౫౯	౧౨	నమిడం	నుమడణ
	౨౧	చెల్వు	చెల్వ
	౨౨	నాను	నాను
౬౦	౩	వేటుమి	జూటుం
	౧౧	సంచెల	సంజల
	౧౭	జండ	పండ
	౧౮	లను	లయు
	౨౭	యునది	యునిది
౬౨	౨	గలిన	గలెన
	౧౮	డోలుం	తోలుం
		నేలుం	జాలుం
	౨౭	తెమ్మలన	తిమ్మనల
౬౩	౧౧	కాత్వే	కాత్వే
	౧౮	పనంబ	పసంగి

పు.	ప.	తప్పు	ఒప్పు
౬౪	౭	మ్ముగెజె	మ్ముగెచె
	౧౪	యెుడం	యెడం
౬౫	౬	వమ్మె	నమ్మె
	౮	చెల్లను	చెల్లను
	౧౮	నలవం	వలపం
	౨౦	యుల్లది	యెల్లది
		వాను	వాంను
	౨౨	ఖుల	సఖుల
	౨౩	నప్పొంబలింత దప్పొంబులింతి	
౬౬	౩	చెరప్పు	యురప్పు
	౮	గూలొ్క	నుకూంగొను
	౯	ఇుమ్ము	ఇుమ్ము
	౧౫	వెక్కునా	వక్కంగా
	౧౬	గానంగనుంగొర్ణవల సెంగా - రానను గన్గొనణవలసిరా	
౬౭	౧౭	నప్పులు	నప్పులు
	౨౧	రుబెట్టు	ఉపెట్టి
౬౮	౬	దూతీన	దోంచిన
	౧౫	నర	నటి
౬౯	౪	తుపటం	యుపురం
	౧౧	పట్టునా	పట్టంగా
	౧౨	నొరు	నొరు
	౧౫	గుటు	గుటు
	౨౭	బుట్టు	జట్టు
౭౦	౨	చె రమో	చెలిమో

పు.	పం.	తప్పు.	ఒప్పు.	పు.	పం.	తప్పు.	ఒప్పు.
౨	౧౭	సింహాసిం	సింహాసం		౨౭	బసు	బసి
	౨౧	చక్కగ	చక్కని		౨౮	గిలి	గిల
	౨౫	గూడెపు	గూడుపు			[illegible]	[illegible]
౩	౭	బాబు	బాబు	౭౫	౨	బట్టె	బట్టె
౪	౭	నల	నెల		౩	పేటికి	పీటికి
౫	౭	లకు	లను		౭	క్రోతోక	క్రోతియుట
	౯	సిగూర్చెదే	నిగూర్చవే			[illegible]	[illegible]
౬	౨౮	గోలుపు	గోలుప		౯	దేశెల	దేశెల
౭	౪	కల్కి	కల్కి	౧౦		క్రోతికిగొండ్రముపుకు	క్రోతికగొండముసుప్రనకు
	౧౩	సేతు	గూస్తు		౧౫	వసబత	వసపత
	౧౪	జేమిసేతు	జేమిసేయు		౨౭	జెరం	జోరం
౭	౯	రడిబ	అడిబ		౨౯	గడ్డదో	గడ్డలో
౧	౧౧	తారడి	తాబడి	౭౬	౧	మొండ	మొంత
	౨౧	యుగుపు	యుగపు			ట్రాయి	ట్రాయు
౧	౧౭	తెచ్చెద	తెచ్చెదో		౧౪	గనగా	గనుగో
	౨౦	నిచ్చెద	నిచ్చెదో		౨౫	వలుపపు	వలపపు
	౨౦	ద్రివి	ద్రివ	౭౮	౩	కృటయు	కృటియు
	౨౫	[illegible]	[illegible]		౮	గినుయు	గినుయు
౨	౧౫	బోలపు	బోలుపు		౭	తలంపువెు	తలుపువెు
	౨౯	లనుచు	లయని		౯	జాయు	చాయు
౩	౨	యెవం	యువం		౧౮	యుగ్గింబు	యుగ్రంపు
౪	౯	వోండిన	వోఫ్రద		౨౧	బాలుపే	బులపే
	౧౦	బోట	బోక		౨౩	చక్కగ	చెక్కడ
	౧౩	[illegible]	[illegible]			నుడుక్కు	తొటుక్కు
	౧౯	బుంగడి	[illegible]		౨౪	గలపేండ్లూ	పేలాండ్లూ
	[illegible]	చీతుగా	చీతుకొ				

పు.	పం.	తప్పు.	ఒప్పు.	పు.	పం.	తప్పు.	ఒప్పు.
	౨౫	బహుపాంత	బహుదీంత		౧౦	రందక	అనందల
౮౮	౮	గేయ	గేయు		౧౧	రొంపు	రొదు
	౧౧	నిట్టుపట్టు	పుట్టుపట్టు			చెయ్యు	చెయ్యు
	౧౪	వేపుం	వేళ్ళాక	౯౩	౨౪	ప్రలచ	ప్రలఁజ
౮౯	౧౧	లోకాని	లోకాన		౨౬	జాటించె	చాటించె
		తేఁకులు	తేఁకును	౯౪	౩	తలి	తలి
	౧౨	రిమ్వరకా	రిమ్వరుకా		౧౩	గొంచ	గొంచె
	౧౫	పుంచుట	మంచుట		౧౮	నక్క	లక్క
	౧౮	గల్తెన్మొకో	గలుదుకోకొ		౨౦	సుసు	సుల
	౨౫	వేకురు	వేఁదూటు		౨౨	నెక్కలు	దెక్కలు
౯౦	౬	జాసి	బాపి		౨౪	గ్రుక్కు	గ్రుక్క
	౨౨	గాతయ	గాతపు			క్కురను	క్కులను
యున్నదోకొని			యబ్బకొనినవ్వదో	౯౫	౨	కుండ	కొండ
	౨౩	నల్లె	నల్ల	౯౬	౨౧	టంతఁగ	టంతక
	౨౬	వెరలుగ్రమ్మి	విరులుకొనుచు	౯౭	౪	ప్రిశ్లిషు	ప్రిశ్లిటు
	౨౭	సులునా	సుఁకునా			కొల్వ	కొల్వ
***	౨౯	పున్నెముక్కాప్రఁచౌకాఁ			౮	దండు	దుండ
		బొలియింపఁబర తెంచు			౯	నిల్పి	నిల్చి
		కలిగాఁమునావెసల్గొమ్మ				సంబు	సంజ
		కొనుచు				దీర్ఘి	దీర్చి
౯౧	౪	పసులు	పనుల	౯౮	౧౨	నుంచి	నుంచ
	౯	సిరిసం	లయుం		౧౩	గూంపు	గాంపు
	౧౨	కమటు	సుమమం		౨౪	నేలు	సేలు
	౧౫	మాటలు	పాట్లు	౯౯	౨౫	గ్రెంబ	గ్రొంబ
౯౨	౭	జట్టిప	పట్టుపె	౧౦౦	౫	గుందం	కూందం
	౧౦	[illegible]	[illegible]		౧౬	తేసి	తెస్సి

పు.	పం.	తప్పు.	ఒప్పు.
	౨౨	బట్టుక	బట్టు
	౨౩	యాచలి	యా[illegible]
౧౦౧	౧౩	పంపుత	పంటు[illegible]
	౧౪	రీకులకా	ఓకులకా
	౧౯	దివియ	దివెల
	౨౨	దీజూపో	మీూత్రే[illegible]
		కోలకా	క్కోళ్లొస్
౧౦౨	౧౩	వేవేల	వెవేలు
	౨౫	నెల్లరి	నెల్లర
౧౦౩	౫	మేపిబ	మేలిప
	౭	లస	లని
	౧౦	యల్ల	నెల్ల
	౧౧	యేమ	నేమ
	౧౭	బొడపు	బొ[illegible]
	౧౯	దొండ	తొ[illegible]
	౨౩	దెరవద	దెలి[illegible]
		అరవాంచుగమంమంచ	[illegible]
౧౦౪	౧౬	తనవు	త[illegible]
	౨౧	సొదల	స[illegible]
	౨౪	తల్రబా	[illegible]
	౨౫	బ్రాసని	[illegible]
		వెన్నుడెఁ	[illegible]
		బొగదుకా	[illegible]
౧౦౫	౧౧	కేల్దా	[illegible]
	౧౩	నేలించు	[illegible]
	౧౯	పవి	[illegible]

పు.	పం.	తప్పు.	ఒప్పు.
	[illegible]	నట్టి	నట్టు
	[illegible]	నెదావు	నెల్లదా
[illegible]	[illegible]	[illegible]ట్టి	గెట్టె
	౯	రాసు	రాజు
[illegible]	౪	వచ్చెదము	వచ్చెదరు
	౯	హొచ్చ	[illegible]చ్చ
		రేయుప	రాయయు
౧౦౭	౯	టుచుపెసగ	టిపెసంగ
	౧౫	రయుక్కట	నొక్కటి
		యగు	యగుచు
[illegible]	౪	వెచి	వెఅచి
	౧౧	వెంగివి	వెగని
	౨౧	యడ	యెడగ
[illegible]	౧౫	యదుగు	యదుగ
	౨౨	రుదేప	రెండేప
	౨౩	నొక్కొ	నొక్కొ
	౨౭	రతంబర	అంతపటి
	౨౪	నేను	నేని
	౨౯	యిదిబా	సదివా
		నిర్వ్యో	[illegible]ర్వ్యో
౧౧౧	౬	బెతీయ	జెసియొ
		దిట్టుజె	దిట్టిచె
	౧౫	లడెఁ	లెడెఁ
	[illegible]	కుంపుక	కుండకా
	౨౦	వృవిందుకా	వయొందుకా
	[illegible]	తెమ్ముల	తిమ్మన

ఓమ్.

శివపంచరత్న స్తుతిః

ములుగు, పాపయారాధ్యకృతా.

౧. ఓం తత్సత్త్రిపదీయుపస్వవపుగా నార్థోపయోగిం వ్రజే
ద్వస్మా సస్య విదం జగత్త్రితయమితి ప్రాహుర్విపశ్చిజ్జనః
యస్మాత్ప్రాప్తిరె మర్త్యప్రత్యయమనసాం వాక్ట్సై ర్విషోక్తై ర్పమ
తస్మై చిద్వపుషే మనోఘనసుధే కుర్మ్యాం నరంజ్యోతిషే.

౨. నాస్త్యత్కించిదఖండమద్వయమహం బ్రహ్మాద్వయం సేవ్య ఇతి
ప్రోక్తిర్యః ప్రథమే సుఖం తితిసాతత్సాకల్ప్య నాస్త్రత్రి చ
తస్మిన్జ్ఞానమతే ప్రతార్క్య సుకుమా చ గానుష్ఠితాం సేవ్యాత్మే
మాయావాద ఉదేతి యత్రమహాసే తస్మై నమో బ్రహ్మణే

౩. మోహాంధ్వాంత తమోనుదే భవభయ నిర్వాపణోద్యత్పదే
భక్తాంతర్ధన సంపదే పరిమృతానుగ్రహ్యై సర్వాపదే
మాయాసంగ భిదే విద్యాస్పదే మూర్తిత్రయ భవ ప్సావిదే
నాకౌకఃకరుదే గుహాగృహసదే తస్మై నమశ్శంభవే

౪. సృష్టిం పాలన మత్యయం రచయతాం బ్రహ్మాచ్యుతాంతచ్ఛిదా
మేతాం మారచితుం త్రయీకుశలినో యద్భ్రూ విలాసార్ణవః
తేనాహం జయ మేతి తస్య పదగస్తస్మాదహం చేతసి
తస్మై విశ్వకృతే జగత్త్రయధృతే దేవాయ తుభ్యం నమః

౫. నైంద్రీ మాత్మభువీం తథాంబుజదృశీం రౌద్రీం శ్రియం కామయే
త్వత్పాదాబ్జ మరంద బిందు లహరీ స్వాదే జను ర్లోలుభమ్
వాంఛేయం కృపయా విధేహి భవతా దేవ త్రిపిష్టాయుషా
నైకంనై కతమం తు వా సుమనసాం శ్రేయఃపదే తే నమః

శ్రీమత్సూల పరబ్రహ్మార్పణమస్తు.